ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

5-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 305, పేజీలు : 10+6 వెల : 6.50

65 కోట్లకు చేరువగా కరోనా బాధితులు 5లో

మహిళా మార్చ్‌తో ప్రియాంక ఇక నేరుగా ఎంట్రీ



ఆదివారం విశాఖలో నేవీడే వేడుకలను తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మహాద్భుతం నేవీ విన్యాసం

## జనసంద్రమైన సాగరతీరం

## రాష్ట్రపతి ముర్ము సాక్షిగా నేవీ ఉత్సవాలు

**విశాఖపట్నం (జ్ఞానాపురం), డిసెంబరు 4, ప్రభాతవార్త:** బీచ్ జనసంద్రమైంది. రక్షణదళ అద్భుత దృశ్యాల ఆవిష్కరణకు విశాఖ వేదికైంది. ఆకాశం నుంచి త్రివర్ణపతాక రెపరెపలతో భారతదేశ రాష్ట్రపతికి గౌరవ వందనాన్ని నేవీ అందజేసింది. గగనతలం నుంచి నేవీ సైనికులు నిర్వహించిన ఈ విన్యాసాన్ని ముర్ము ఆసక్తిగా తిలకించి త్రివర్ణపతాకానికి వందన స్వీకారాన్ని చేశారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము సాక్షిగా నేవీతన ప్రతాభా పాటవాలు ప్రద ≫2



నేవీ విన్యాసాలను తిలకిస్తున్న ప్రేక్షకులు



రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# గ్రామ స్వరాజ్యం దిశగా పాలన

## పలు సంస్కరణలు తెచ్చామన్న సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా సాధికారితకు నిర్వచనం రాష్ట్రపతి ద్రౌపది ముర్మా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రశంసించారు. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి రాష్ట్రానికి విచ్చేసిన ద్రౌపది ముర్మాకు సీఎం జగన్ విజయవాడ విమానాశ్రయంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో కలిసి ఘనస్వాగతం పలికారు. అనంతరం విజయవాడ నగర శివారుల్లోని పోరంకిలో జరిగిన పౌరసన్మాన కార్యక్రమంలోను ఆమెను సీఎం వైఎస్ జగన్ ఘనంగా సత్కరించారు. శాలువాతో సత్కరించి. పుష్పగుచ్ఛాన్ని, శ్రీవెంకటేశ్వరుని చిత్రపటాన్ని అందించారు. ఈ సభా వేదికపై సీఎం జగన్ రాష్ట్రపతి జగన్‌కు ఆయా రంగాల్లో రాష్ట్రప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. విద్యా, వైద్యరంగాల్లోను, మహిళాభ్యున్నతి, వ్యవసాయంలో పురోభివృద్ధి, రైతు భరోసా కేంద్రాలు తదితరంశాలపై రాష్ట్రపతికి సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రం ఆయా రంగాల్లో సాధిస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. స్వాతంత్ర్యానికి, ప్రజాస్యామానికి, రాజ్యాంగానికి సమానత్వాన్ని ఆచరణలో అర్ధం చెపుతూ రాష్ట్ర అభివృద్ధిపథంతో ముందడుగు వేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. రాజ్యాంగం పట్ల అపారగౌరవంతో మూడున్నరేళ్ళ తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు. వ్యవసాయరంగానికి 1.27లక్షల ≫2

## తెలుగు జీవన విధానం

# ప్రపంచానికే ఆదర్శం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### రాష్ట్రపతి హోదాలో తొలిసారి రాష్ట్రానికి వచ్చిన ముర్ము

### విజయవాడలో ఘనంగా పౌరసన్మానం

### విభిన్నరంగాల్లో ప్రతిభాపాటవాలు

### ఎపి ఘనత: గవర్నర్ హరిచందన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సాంస్కృతిక జీవన విధానం ప్రపంచానికి ఆదర్శమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. సాహిత్య, కళా సాంస్కృతిక రంగాల్లో తెలుగువారు సాధించిన విజయాలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతీయోద్యమంలోను వారి పాత్ర కీలకమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నో ప్రతిష్టలకు కొలువు అన్నారు. తెలుగు భాషా మాధుర్యం, సాహిత్యంలోని గొప్పతనం దేశ ప్రజలందరికి సుపరిచితం అన్నారు. పెద్దలు వ్యాఖ్యానించినట్లుగా దేశ భాషలందు తెలుగు లెస్స అని రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు. దేశాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ భూమికను మరింత శక్తివంతంగా ఏపీ నిర్వహిస్తుందని భావిస్తున్నానన్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ద్రౌపది ముర్ము తొలిసారిగా ఏపీ పర్యటనకు వచ్చారు. ఆమెకు విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఘనస్వాగతం పలికారు. విమానాశ్రయంలో ఆమెకు పోలీసులు గౌరవవందనం చేసారు. అనంతరం ఆమెకు విజయవాడ నగర శివారుల్లోని పోరంకిలోని ఒక రిసార్ట్సులో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిని గవర్నర్ హరిచందన్, సీఎం వైఎస్ జగన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ఘనంగా సత్కరించారు. సన్మానం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మా స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ తెలుగుభాషకు ఎంతో చారిత్రక నేపథ్యం, ప్రాధాన్యం ఉందన్నారు. ప్రపంచంలోనే తెలుగు అత్యంత మధురమై భాషగా రవీంద్రనాధ్ ఠాగూర్ కీర్తించారన్నారు. కృష్ణా, గోదావరి లాంటి ఎన్నో జీవనదులున్న రాష్ట్రం ఏపీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్నా, తెలుగు అన్నా తనకేంతో గౌరవమన్నారు. రాష్ట్రపతి తెలుగును కొనియాడుతూనే తన ప్రసంగాన్ని హిందీలో కొనసాగించారు. ఆమె ఉపన్యాసం ఆరంభంలో తెలుగులో రాష్ట్రప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీలో తిరుమల బాలాజీ పవిత్ర స్థలానికి రావడం సౌభాగ్యంగా భావిస్తున్నానన్నారు. విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తున్నట్లు రాష్ట్రపతి ముర్ము తెలిపారు. ప్రజంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు రాష్ట్రపతి ఆకాంక్షించారు. భగవంతుడు తన ప్రార్ధనను తప్పక నేరవేరుస్తాడన్నారు. ≫2



ఆదివారం రాష్ట్రపతి ముర్ముకు పౌర సన్మానం సందర్భంగా జ్ఞాపికను అందిస్తున్న గవర్నర్ హరిచందన్

# 'స్కిల్' నిధులు పక్కదారి!

**ఎపిలో రూ.234 కోట్ల భారీ స్కాం**

**26 మందికి ఇడి నోటీసులు**

**నేడు విచారణ మొదలు**

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సిల్క్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కామ్‌పై ఏపీ సీఐడీ అధికారులు నమోదు చేసిన కేసులో నిందితులందరికి ఎన్‌పోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడి) నోటీసులు జారీ చేసింది. నిందితులపై 2014-16 నడుమ అంటే గత ప్రభుత్వ హయంలో రూ.234కోట్లు నిధులు మళ్ళించారనే అభియోగంపై ఏపీ సిఐడి కేసు నమోదు చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న 26 మంది అధికారులకు ఈడి నోటీసులు జారీ చేసింది. పలు డొల్ల(షెల్) కంపెనీల ద్వారా నిధులను మళ్ళించినట్లు అభియోగాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సిల్క్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంటా సుబ్బారావు, మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఓఎస్డీ నిమ్మగడ్డ కృష్ణప్రసాద్‌కు ఈడీ నోటీసలు జారీ చేసింది. వీరంతా ఈ నెల 5న హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి విచారణకు కావాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే 2014లో ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో భారీ కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సిఐడి విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా సీఏ నిపిన్‌కుమార్ శర్మ, అతని భార్య నీలం శర్మలను ఢిల్లీలో అరెస్ట్ చేసారు. ఈ సందర్భంలోనే రూ.234కోట్లు మేరకు నిధులు దారి మళ్లినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ పరిధిలో అక్రమాలు జరిగినట్లు మహారాష్ట్రలోని పుణేకు చెందిన కంపెనీల ప్రతినిధులు అంగీకరించినట్లు సమాచారం. దీంతో సిఐడి ఈ స్కామ్ వ్యవహారంలో డొల్ల సంస్థలు కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. అనంతర పరిణామాల్లో 2017లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్‌టి ఇంటిలిజెన్ యూనిట్ పుణేతో పాటు, డిజైన్‌టెక్ వంటి వివిధ డొల్ల కంపెనీలు ఆంధ్రప్రదేశ్ సిల్క్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి భారీగా నిధులను మళ్ళీంచినట్లు సిఐడి గుర్తించి కేసును నమోదు చేసింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు పెంచడం ద్వారా ఆ మొత్తాన్ని ఇతర అనుబంధ డొల్ల సంస్థలకు నిధులను మళ్ళించారు. సీమెయిన్స్ అంతర్గతంగా నిర్వహించిన అంతర్గత విచారణలో ఈ నిజాన్ని గుర్తించారు. ఏపీఎస్ఎస్‌డీసీ నుంచి నిధులను డిజజైన్‌టెక్ ద్వారా ఒక పీవీఎస్‌పి ఐటి స్కిల్స్‌కు సబ్ కాంట్రాక్ట్‌కు ఇచా ్చరు. అనుసరణగా ఇతర కంపెనీలకు ఎటువంటి సేవలను అందించకుండా, వస్తువులను సరఫరా చేయకుండానే సొమ్ము డ్రాచేసాలా పథకం అమలు చేసారు. ఏపీఎస్‌డీసీ నుంచి నిధులు అక్రమంగా మళ్ళింపబడినట్లు అప్పట్లో కీలకారోపణలు వచ్చాయి. ఈ అంశంలో విభాగపర విచారణలో ఆశ్చర్యకరంశాలు వెలుగు చూసాయి. ఆంధ్రప్రదేశ్ సిల్క్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలో అక్రమాలు జరిగినట్లు ఫోరెన్సిక్ ఆడిట్‌లోను గుర్తించారు. ఈ ఆడిట్‌లో గుర్తించిన అంశాల ఆధారంగా ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ సిల్క్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 26మందిపై సీఐడీ కేసు నమోదు చేసింది. కీలక నిందితులుగా మాజీ ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ, సంస్థ చైర్మన్‌గా ఉన్న గంటా సుబ్బారావు, మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ, ఓఎస్డీడీ నిమ్మగడ్డ వెంకట కృష్ణపైన కేసులను సీఐడీ అధికారులు నమోదు చేసారు. పుణేకు చెందిన డిజైన్‌టెక్ సిస్టం, పాత్రిక్ సర్వీసెస, ఐటి స్మిత్ సొల్యూషన్స్, వెబ్ సర్వీసులుపైనా కేసులు నమోదు చేసారు. ఆయా డొల్ల సంస్థల డైరెక్టర్లపైన కేసులు నమోదు చేసారు. ఆయా వృత్తుల్లో నిపుణతా శిక్షణ పేరిట కోర్సులు నిర్వహించకుండానే, నిర్వహించినట్లు చూపించి నిధులను డొలకంపెనీల పేరిట దారి ≫2



# 7నుంచి శీతాకాల పార్లమెంటు

## ఉభయసభల్లో 16 బిల్లులు ఆమోదం కోసం చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు బుధవారంనుంచి ప్రారంభం అవుతున్నాయి. పార్లమెంటరీ కమిటీలు ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడ ఆసమీక్షలు నిర్వహించాయి. మొత్తం 16 బిల్లులు ఈ సమావేశాల్లోప్రవేశపెటాలని కేంద్రం నిర్ణయించింది. అంతర్జాతీయ ప్రమాణాలతోకూడిన ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ, బహుళ రాష్ట్రాల సహకార సొసైటీల క్రమబద్దీకరణ, కాలంచెల్లిన చట్టాలను రద్దుచేయడం వంటివి ఈ సమావేశాల్లోనే చర్చకు రానున్నాయి. ఇప్పటికే రెండు సభల్లో ఆమోదం పొందిన బిల్లులపై పునఃసమీక్షచేసేందుకు పార్లమెంటరీ కమిటీలు నిర్ణయించాయి. వీటిని కూడా ఈ సమావేశాల్లోనే ఆమోదింప చేసుకోవాలని అధికారపక్షం యోచిస్తోంది. లోక్‌సభ, రాజ్యసభ షెడ్యూలు ప్రకారం ప్రభుత్వం సప్లిమెంటరీ గ్రాండ్స్ టిమాండ్‌ను కూడా తెస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్ణయించిన మొత్తంకంటే అధికంగా వ్యయంచేసేందుకు ఉభయ సభల అనుమతి అవసరం అవుతుంది. అన్నింటికంటే మొత్తం బిల్లుల్లో ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ సవరణ వ్యవస్థకే ప్రాధాన్యం ఉంది. ఎలక్ట్రానిక్ వ్యవస్థలతో సమాచార మార్పిడి, సందేశాల జారీ వంటి వాటి తోపాటు షోకాజ్, విచారణ, ≫2

# నేడు కర్నూలులో 'సీమ గర్జన'

## శ్రీబాగ్ ఒప్పందం, పలు కమిటీల సిఫార్సుల అమలుకై ఐక్య ఉద్యమం

## రాయలసీమ జెఎసి నేతృత్వంలో చారిత్రక పోరాటం

**అనంతపురం, డిసెంబరు 4 ప్రభాతవార్తబ్యూరో :** శ్రీభాగ్ ఒడంబడిక, వివిధ కమిటీల సిఫార్సులను అమలు చేయాలని, వికేంద్రీకరణతోనే న్యాయం జరుగుతుందని రాయలసీమ అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జేఏసి పిలుపు మేరకు సమరానికి సై అంటూ నేడు (డిసెంబర్5న) కర్నూలులో భారీ బహిరంగ సభ ద్వారా నినదించబోతున్నారు. ఉమ్మడి మదరాసు రాష్ట్రం నుంచి విడిపోయిన తెలుగువారికోసం ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా ఉన్న కర్నూలును, సాగునీటి ప్రాజెక్టుల కోసం భూములను ఐక్య ఆంధ్ర ప్రదేశ్ కోసం రాయలసీమ వాసులు త్యాగం చేసి దశాబ్దాలు గడుస్తున్నా సరైన న్యాయం జరగని నేపథ్యంలో ఇక త్యాగాల్లేవ్.. గర్జనే అంటూ సీమ జనం తమ గొంతుక వినిపిస్తున్నారు. రాయలసీమ అభివృద్ధి వికేంద్రీకరణ సమితి ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూలులోని ఎస్టీ, బిసి, కాలేజీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ద్వారా కదం తొక్కనున్నారు. త్యాగాల గాయాలతో కునారిల్లుతున్న రాయలసీమకు అధికార, విపక్ష పార్టీలు ఏం చేస్తాయో చెప్పాలని ఇప్పటికే అనేక ఉద్యమాలు జరిగాయి. ఈ సభ ద్వారా వికేంద్రీకరణ ఫలాలను రాయలసీమకు అందించాలని ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తున్న సీమ జనం, మేధావులు, ప్రజా సంఘాలు, సేవా సంస్థలు విద్యార్థి సంఘాలు లక్షలాదిగా తరలివచ్చి భరోసా కోసం ప్రశ్నించబోతున్నారు. ఈ గర్జన కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి సంపూర్ణమద్దతు ప్రకటించి బహిరంగ సభలో పాల్గొంటోంది. శ్రీభాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, జిఎన్‌రావ్, బోస్టన్ కమిటీలు వికేంద్రీకరణపై చేసిన సూచనలు పరిగణలోకి తీసుకోకుండా, వాటిని నిర్లక్ష్యం చేసి, కేవలం 29 గ్రామాల అమరావతి ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధిచేయాలనే నారాయణ కమిటీ సూచనల ముసుగులో గత ప్రభుత్వం భూములు వ్యాపారం చేసుకుంటూ, వందల ఎకరాల భూములు కారు చౌకగా కొట్టేసి, కోట్లాది రూపాయలు దోచేశారని బలమైన ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈ గర్జన సభ చారిత్రాత్మకం కాబోతోంది. రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీమగర్జనకు ≫6




# 8న మంత్రులు, ఎమ్మెల్యేలతో సిఎం జగన్ కీలకభేటీ 2లో

05-12Pg2exHMNWJQE:Layout 1 12/5/22 12:32 AM Page 1





సీఎం జగన్ దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 7 నుంచి శీతాకాల పార్లమెంటు

≫ వ్యతిరేకత వంటి వాటితోపాటు ట్రేడ్‌మార్క్ దరఖాస్తును సత్వరమే పరిశీలించి ఆమోదించేందుకువీలుగా ఈ చట్టానికి మార్పులను కేంద్రం తెచ్చింది. ఇక బహుళ రాష్ట్రాల సహకార సొసైటీ లసవరణ బిల్లును కూడా తెస్తున్నారు. సుపరిపాలన, పారదర్శకతను పెంచి బాధ్యతను మరింతగా పెంచేందుకు ఈ బిల్లు నిర్ణయించింది. అలాగే వాటి ఎన్నికల ప్రక్రియను కూడా సంస్కరించేందుకునిర్ణయించింది. పర్యవేక్షణ యంత్రాంగాన్ని మరింత ఆధునీకరించి సంస్థల్లో సరళీకృత వ్యాపారశైలిని ప్రనవేశపెట్టాలని కొత్త బిల్లును తెస్తోంది. ఇక రిపీలింగ్ అండ్ అమెండింగ్ "బిల్ 2022బిల్లులో కాలం చెల్లిన, నిష్ప్రయోజన బిల్లులను చట్టాలను రద్దుచేసేందుకు ఈ బిల్లును కూడాప్రవేశపె డతారు. లోక్ సభ సచివాలయం తన షెడ్యూలులో బయో వైవిధ్య సవరణ బిల్లు, మధ్యవర్తిత్వం బిల్లు, యాంటీ మారిటైమ్‌పైరసీ బిల్లును కూడా చర్చ లకు తెస్తారు. మొత్తం 16 బిల్లులను ఆమోదింప చేసుకోవాలని అధికార పక్షం ఇప్పటికే నిర్ణయించింది.

## 8న మంత్రులు, ఎమ్మెల్యేలతో సిఎం జగన్ కీలకభేటీ

## ప్రజలతో మమేకమయ్యేందుకు కార్యాచరణ

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ ఇకపై సంక్షేమ పథకాల అమలు, అర్హులందరికి వాటి వలన ప్రయోజనం కల్పించే దిశలో ప్రజలతో మమైకమయ్యేందుకు సిద్ధమవుతున్నారు.సంక్షేమ పథకాల ప్రయోజనాల పట్ల ప్రజల్లో వ్యక్తమవుతున్న సంతృప్తి, కొన్ని ప్రాంతాల్లో ఇంకా అర్హత ఉన్నవారికి పథకాల అందని స్థితి రెండింటిని బేరీజు వేసుకుని జనం దగ్గరకు వెళ్ళాలని జనం నిర్ణయం తీసుకున్నారు.ఇందులో భాగంగా ఈ నెల 8న మంత్రులు,ఎంఎల్ఏ,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహిస్తున్నారని సమాచారం!సంక్షేమ పథకాలు,ఆయా నియోజకవర్గాల పని తీరుపై స్వయంగా తానే జనం మధ్యకు వెళ్ళాలని సీఎం జగన్ భావిస్తున్నారు.ప్రభుత్వ తీరుపై వ్యతిరేక మీడియా ఎంత దుష్ప్రచారాన్ని చేసిన అంతర్గత నిర్వహిస్తున్న సర్వేల్లో పార్టీకి పూర్తి సానుకూల వాతావరణం లభించే దిశలో నివేదికలు రావడంతో సీఎం జగన్ మరింత పటిష్టంగా ఆయా నియోజకవర్గాలపై పట్టు సాధింపు వ్యూహరచన చేసారంటున్నారు.గడపగడపకు కార్యక్రమాల్లో అక్కడక్కడ ఎదురైన స్థానిక పరిస్థితులను విపక్షాలు సృష్టిగానే సీఎం జగన్ భావిస్తున్నారు.సాధారణంగా స్థానికరంగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులపై కొంత వ్యతిరేకత కన్పిస్తుందని,ఇందుకు ఆయా స్థానిక పరిస్థితుల కారణమని జనం నిలదీత సమాచారంపై ఇప్పటికే సీఎం జగన్ వ్యాఖ్యానించారు.గడప,గడపకు కార్యక్రమంలో వచ్చిన ఫీడ్ బా య్క్ గట్టి కార్యచరణకు ఉపయోగపడుతుందని ఆయన భావిస్తున్నారు.ఈ స్థితిలో వ్యతిరేక మీడియా, విపక్షాలకు గట్టిగా ప్రజల నుంచే ప్రత్యుత్తరం ఇచ్చే విధంగా అధికార పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ నెల 8వ తారీఖు సమావేశంలో సీఎం జగన్ ఇదే అంశాన్ని మంత్రులు ప్రజా ప్రతినిధులతో చర్చించనున్నారు. ఎటువంటి నిధులు లేకుండానే రాష్ట్రంలో 56 బీసీ కులాల కార్పోరేషన్లు గడువు ముగిసిందనే విపక్షాల కువిమర్శలకు ఘాటైన సమాధానం ఇచ్చే దిశలో ఈ సమావైశంలో సీఎం జగన్ మార్గదర్శనం చేసే అవకాశం ఉంది.

# తెలుగు జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం

≫ జాతీయోద్యంలో తెలుగు వీరు వీరోచిత పోరాటాలు జాతికి స్పూర్తిదాయకలన్నారు. అల్లూరి సీతారామరాజు,గురజాడ అప్పారావు, కవయిత్రి మొల్ల,మహిళాభ్యుదయానికి కృషిచేసిన దుర్గా బాయ్ దేశముఖ్ తదితరులు పేర్లను రాష్ట్రపతి ముర్ము ప్రస్తావిస్తూ,వారి ప్రతిభను ప్రశంసించారు.మొల్ల రచించిన రామాయణానికి చరిత్రలో విశిష్ట ప్రాధాన్యత ఉందని చెప్పారు. తెలుగు ఆడపడుచు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, కోడలు సరోజిని నాయుడులను మరులేమన్నారు. మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో జరిగిన చారిత్రాత్మక ఉప్పు సత్యాగ్రహంలో సరోజిని దేవి పాత్ర ప్రశంసనీయమన్నారు.స్వాతంత్ర్యం అనంతరం ఆమె తొలి మహిళా గవర్నర్ విశిష్ట గుర్తింపు పొందారన్నారు.తాను గవర్నర్‌గావ్యవహరించిన జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న సందర్భంలో సరోజిని నాయుడిని గుర్తు తెచ్చుకుని, వారు చూపిన ఆదర్శాలను పాటించాలని, ధైర్యంగా ప్రజాసేవలో పాల్గొనాలని నిశ్చయుంచుకున్నానన్నారు.తనకు భారత తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ మాటలు ఆదర్శనీయమన్నారు,ఆయన తనమాటల్లో "కొన్ని విషయాల్లో అదృష్టవంతులం, మేం సంప్రదాయవాదంగా అంత బలమైన వారిమి కాక పోయినప్పటికి ఔదార్యం విషయమంలో,మా భావాలను వెల్లడించే విషయంలో స్పష్టతతో ఉంటాం,అందుకే మా మహిళలు ఇతరులతో పోల్చుకుంటే స్వేచ్ఛగా ఉంటారు" అన్న ఆయన మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేసాయన్నారు.ఇక్కడ నుంచి రాష్ట్రపతులైన వారంతా తనకు అత్యంత ఆదర్శనీయులన్నారు.ఆనాటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా, ముఖ్యంగా నాటి మహిళలకు జరుగుతున్నా దురాన్యాయాన్కి వ్యతిరేకంగా గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం అభ్యుదయానికి నాంది పలికిందన్నారు.నేటికి ఆయన రచనలు ఆదర్శనీయమన్నారు.జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య,రాష్ట్రపతులుగా బాధ్యతలు నిర్వహించిన తెలుగువారు సర్వేపల్లి రాధాకృష్ణన్.వివిగిరి, నీలం సంజీవరెడ్డిలను మనం మరువలేమన్నారు.వారి మేధో సంపత్తి దేశానికే ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. కూచిపూడి నృత్యరీతులు విశ్వవ్యాప్తంగా తెలు గువారికి ఖ్యాతిని తెచ్చాయన్నారు. గోదావరి. కృష్ణా,పెన్నా, వంశధార, నాగావళి నదులు రాష్ట్రాన్ని పునీతం చేసాయన్నారు.నాగార్జునకొండ, అమరావతి ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లుతు న్నాయన్నారు. ఏపీలో ప్రజ్ఞావంతుడైన గవర్నర్ హరిచందన్ మార్గదర్శనంలో సీఎం జగన్ నేతృత్వంలో మంచి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలకు మరింతగా సంక్షేమాన్ని అందించాలని సూచించారు.అందరి అభిమానానికి రాష్ట్రపతి ధన్యవాదాలు తెలిపారు.బయోకెమిస్ట్రీ రంగంలో అత్యంత ప్రయోగాత్మ ఫలితాలు సాధించిన ఎల్లాప్రగడ సుబ్బారావును ఆమె తన ప్రసంగంలో ప్రస్తావించారు. శ్రీహరికోటలో ఇస్రో అందిస్తున్న సేవలు మరువ లేనివన్నారు.ఆధునీక సాంకేతికతను తెలుగువారు అందిపుచ్చుకుంటున్నారు. అవకాశం ఉన్న చోట తెలుగువారు విశ్వవ్యాప్తంగా తమ సాంకేతిక ప్రజ్ఞను,సత్తాను చాటుకుంటున్నారన్నారు. రాష్ట్రపతి ముర్ము ప్రసంగం ఆద్యంతం అత్యంత సరళంగా, ఉత్తేజపూరితంగా సాగింది.ఆమె దేశ భాషలందు తెలుగులెస్స అనగానే సభికులు ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు.జై భారత్,జై ఆంధ్రప్రదేశ్ అని నినాదం చేస్తూ రాష్ట్రపతి తన ప్రసంగాన్ని ముగించారు.ఈ సభలో రాష్ట్ర గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ తమ రాష్ట్రం చాలా వైవిధ్యమైందన్నారు. సాహిత్యం,నృత్యం, నాటకం,కళలు తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబిస్తాయన్నారు.

రాష్ట్ర అధికార భాషగా ఉన్న తెలుగు ఆరు సాంప్రదాయక భాషల్లో ఒక్కటిగా ఉందన్నారు.రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు.అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కీలకమైన అభివృద్ధి రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు.ఈ సభలో రాష్ట్రపతిని గవర్నర్ హరిచందన్ ఘనంగా సత్కరించారు. సీఎం జగన్ ఆమెను సన్మానించి శ్రీ వెంకటేశ్వరుని చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి ద్రౌపడి ముర్ము రాజభ వన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఇచ్చిన గౌరవ విందులో పాల్గొన్నారు.ఇక్కడ ఆమెకు సీఎం జగన్,భారతీ దంపతులు రాష్ట్రపతిము ర్మును సత్కరించారు.జ్ఞాపికను అందించారు. తెలుగు వారి సంప్రదాయక పద్ధతిలో వస్త్రాలను పెట్టి గౌరవించారు.సీఎం జగన్ దంపతులను రాష్ట్రపతి ద్రౌపది సత్కరించారు. వారికి జ్ఞాపికను అందించారు.



గన్నవరం విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# గ్రామ స్వరాజ్యం దిశగా పాలన

≫ కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు.మహాత్మాగాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యం అమలు చేసే దిశలో పాలనా సంస్కరణలు తెచ్చామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ఇంటి వద్దకు తెచ్చామన్నారు.వైద్య,విద్య,అంతర్జాల వ్యవస్థ,ఏ నూతనంశమైన అడుగులు వ్యవధిలో ఉండే విధంగా పల్లెల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.పౌరసేవల్లో అనేక మార్పులు తెచ్చామన్నారు.గ్రామీణ స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్నామన్నారు.ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు తీసుకుని వచ్చామన్నారు.తమ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు పాలన,ఆర్ధిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు.సీఎం జగన్ చెప్పిన సమాచారం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్మా సంతోషాన్ని వ్యక్తం చేసారు.మరింత ప్రగతి సాధించే దిశలో అడుగులు వేసారు. రాష్ట్రపతి ద్రౌపదిని సన్మానించే సందర్భంలో సీఎం జగన్ మాట్లాడుతూ గిరిజన మహిళ రాష్ట్రపతి పదవిని చేపట్టడం గొప్ప విషయం అన్నారు.సామాజికవేత్తగా,ప్రజాస్వామ్యవాదిగా,గొప్ప మహిళగా రాష్ట్రపతి ఆదర్శనీయులన్నారు.దేశ చరిత్రలో ఆమె ఎప్పటికి నిలిచిపోతారన్నారు.కష్టాలను కుడా చిరునవ్వుతో ఎదుర్కొన్న ముర్మ్మా జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు.తన గ్రామంల డిగ్రీ వరకు చదువుకున్న తొలి మహిళగా ఆమె నిలిచారన్నారు.విద్యుత్తు రెవెన్యూశాఖలో చిన్న ఉద్యోగినిగా జీవితాన్ని ప్రారంభించి,అంచలంచెలుగా వృద్ధి చెందారన్నారు.2000లో రాయ్‌పూర్ నుంచి ఎంఎల్ఏ గెలిచి,ఒడిషా రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేసారన్నారు.2015లో జార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టి, అనంతర పరిణామాల్లో రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారన్నారు.ముర్ము ఎదిగిన తీరు ప్రతి మహిళకు ఆదర్శనీయమన్నారు.మహిళా సాధికారితకు ఆమె ఒక ప్రతిబింబం అన్నారు.రాష్ట్రపతి పదవికి ముర్ము వన్నె తీసుకునిరావడం అపూర్వమన్నారు.మన రాష్ట్రానికి రాష్ట్రపతి హోదాలో తొలిసారి వచ్చిన ద్రౌపదిని సన్మానించుకోవడం గర్వకారణమన్నారు.రాజ్యాంగపరంగా నిర్దేశించిన అర్హతలు ఉన్న ఏ వ్యక్తి అయినా కుడా ఈ దేశంలో ఎంతటి స్థానానికైనా చేరుకోగలరన్నదానికి ద్రౌపది ముర్ము ఒక ఉదాహరణ అన్నారు.ఆమె తమ రాష్ట్రానికి రావడం సంతోషంగా ఉందన్నారు.

## 'స్కిల్' నిధులు పక్కదారి!

≫ మళ్లించినట్లు గుర్తించారు.ఇందుకు సంబంధించి మాజీ ఐఎఎస్ అధికారి లక్ష్మీనారాయణ ఇంట్లో నిర్వహించిన దాడుల్లో పలు ఆధారాలు సీఐడీ సాధించింది.నిందితులు కొందరు ఈ కేసుపై న్యాయ స్థానాలను ఆశ్రయించినా ఊరట లభించలేదు.ఈ నేపథ్యంలో భారీ ఆర్థిక నేరం ఈ కుంభకోణంతో ముడిపడి ఉండటం,నిధులు మళ్లింపు లెటర్‌హెడ్‌కు, వెబ్‌సైట్‌లకు పరిమితమైన కంపెనీల చొరబడి ఉండటంతో ఈడీ రంగంలో దిగింది.

## వారం - వర్జ్యం

**5-12-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
త్రయోదశి ఉ.06-24; అశ్విని ఉ.08-25
వర్జ్యం సా.06-23 ల 08-02
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ రుణాలు మంజూరు. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.

**మిథునం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. శత్రువులు మిత్రులవుతారు.

**కర్కాటకం:** ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి. శుభ వార్తలు వింటారు.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.వ్యాపారులకు పోటీ అధికం.

**కన్య:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.


**ధనుస్సు:** విద్యార్థులకు అధిక శ్రమ. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**మకరం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వృధా ఖర్చులుంటాయి.

**కుంభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ ప్రాప్తి.

**మీనం:** ఉద్యోగులకు స్థాన చలనం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.98 కోట్లు
మరణాలు-66.46 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 226
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 7
మృతులు -0



# తల్లి దీవెనలు అందుకున్న ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన ఓటును రెండోదశ పోలింగ్‌లో వినియోగించుకోనున్నారు. మోడీ ఆదివారం అహ్మదాబాద్‌కు చేరుకుని ముందుగా తన తల్లిని కలిసి ఆమె ఆశీస్సులు పొందారు. మోదీ తల్లి హీరాబెన్ ఇపుడు 99వ ఏట ప్రవేశించారు.

# మహాద్భుతం నేవీ విన్యాసం

≫ ర్శించారు. ఆదివారం ఉప్పొంగిన జనసాగరంలో ముర్ము పాల్గొని నేవీ ప్రదర్శనను తిలకించారు. నౌకాదళ విన్యాసాలను ద్రౌపది ముర్ము తిలకించారు. రాష్ట్రపతికి రక్షణ సహాయ మంత్రి అజయ్‌భట్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపి గవర్నర్ హరిచందన్, నౌకాదళ చీఫ్ హరికుమార్, ఏపి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లు ఘనంగా స్వాగతం పలికారు. తూర్పు నావికాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన నేవీ దినోత్సవం అబ్బురపరిచింది. ఈ సందర్భంగా నేవీ రూపొందించిన ప్రత్యేక బ్రోచర్‌ను రాష్ట్రపతి ముర్ము ఆవిష్కరించారు. సిందువీర్ జలంతార్గామి ద్వారా నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్ రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. నేవీ విన్యాసాల్లో రాష్ట్ర మంత్రి విడుదల రజని, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌లు కూడా ముర్ముతో పాటు నేవీ ఉత్సవాలను తిలకించారు. ఉగ్రవాద నిరోదక విన్యాసాలు తూర్పు తీరంలో అత్యంత పటిష్టంగా నిర్వహించారు. క్లిష్టపరిస్థితిలో ఉగ్రవాదులపై భారత సైన్యం ఎలా స్పందిస్తుందన్న ప్రదర్శన ఉక్కిరిబిక్కిరి చేసింది. మూడు చేతక్ హెలికాప్టర్లు ఒకదానితో మరొకటి పోటీ పడేలా గగనతలంలో విహారిస్తూ దేశ త్రివర్ణపతాకంతో రాష్ట్రపతి ముందు నుంచి ప్రయాణించే సన్నివేశం ఎంతో ఆసక్తి రేకెత్తించింది. హెలికాప్టర్లు రింగుమని తిరుగుతూ ప్రదర్శికులు గుండెలదిరేలా చేయడం ఎంతో సుందరంగా ఉంది. బీచ్‌లో ఒక్కసారిగా బాంబుల మోత ... ఎందుకో అనుకున్న క్షణకాలంలోనే రెప్పపాటు వేగంతో జెమిని బోట్లతో అత్యంత వేగంగా సముద్రతీరంలోకి చేసిన మెరైన్ కమోండోలు. ఉగ్రవాదులను మట్టుబెట్టే సన్నివేశాలు ఆహుతులు గగుర్పాటుకు గురయ్యేలా మారింది. సముద్రం మధ్యలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ సహాయంతో ఎలా రక్షించాలో అనే ప్రదర్శన ఆకట్టుకుంది. సముద్రం మధ్యలో విగ్రమూకలు ఏర్పాటు చేసుకున్న ఆయిల్‌రిగ్స్‌ను ఎలా తుదముట్టించాలనేది కూడా గొప్పగా ఉంది. యుద్ధ ట్యాంకులతో సైనికులు సముద్రంలో నుంచి దూసుకురావడం గుండెలు అరచేతిలో పెట్టుకోవాల్సి వచ్చింది. నాలుగు శక్తివంతమైన యుద్ధ నౌకలు ఒక వరుసలో ఏర్పాటు చేసి వాటిని సముద్రం మధ్యలో నడిపించే సన్నివేశాన్ని ముర్ము ఎంతో ఆశక్తిగా తిలకించారు. బీచ్‌లో బీకరదాడులు జరుగుతున్నాయా అనే మాదిరిగా బాంబుల మోత వినబడటంతో బీచ్ దద్దరిల్లింది. సాగరతీరం జనసాంద్రమైంది. నేవీకి ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలు ఇలా అనేక ప్రదర్శనలు ఆహుతుల చప్పట్లతో మారుమ్రోగాయి. ముష్కరులు తీరాన్ని చేరితే ఎలా తుదముట్టించాలనే దానిని మన రక్షణదళం చేసి చూపించింది. ఏటా 1971 సంవత్సరంలో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన విజయంతో ఏటా నేవీ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో తూర్పు నావికాదళ అడ్డిరల్, వైస్ అడ్మిరల్స్, రియర్ అడ్మిరల్స్ ఇలా భారత నేవీకి చెందిన వేలాది మంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరికి స్టేజి ఎడమవైపు సీట్లను ఏర్పాటు చేశారు. నేవీ విన్యాసాలు తిలకించేందుకు రాష్ట్రపతితో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రక్షణశాఖ సహాయ మంత్రి, ఏపి గవర్నర్ హరిచందన్, నౌకాదళ చీఫ్ హరికుమార్ తదిరులు ఆశీనులయ్యారు. చీకటిపడే సరికి నడిసముద్రంలో ఏర్పాటు చేసిన యుద్ధ నౌకలు ఆకర్షితంగా కనిపించేందుకు విద్యుత్ దీపాలతో అలంకరించేలా చేసి కనువిందు చేశారు. ఆదివారం జరిగిన నేవీ దినోత్సవంలో చివరగా బ్యాండ్ ఆద్యాంతం అలరించింది. బ్యాండ్ అనంతరం నేవీ ఫ్లాగ్‌ను దించేసి నేవీ ఉత్సవాలను ముగించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి వుడాపార్కు వరకు బీచ్ జనసంద్రమైంది. ఇసుకవేస్తే రాలనంత జనంతో బీచ్ కిక్కిరిసింది. ఆదివారం సెలవు కూడా కలిసిరావడంతో జనాలు కిక్కిరిసి వచ్చేశారు. అందుకు తగ్గట్టుగానే నేవీ జిల్లా అధికారులైన కలెక్టర్ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఇతర ఉన్నతాధికారులు పటిష్టమైన భద్రతా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చేయడంలో సక్సస్ అయ్యారు. నేవీ ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చేసిన కృషితో పాటు తూర్పు నౌకాదళం కూడా తనవంతుగా సహాయ, సహాకారాలు అందజేయడంతో నేవీ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/12/22

| DAY - SINGAM SERIES Dr No:163 | DAY - KUIL SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.100000/- 756548 | 1st Prize Rs.100000/- 866683 |
| 2nd Prize Rs.7000/- 20671 | 2nd Prize Rs.7000/- 62475 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23628 36873 39611 49158 50015 | 03878 17854 24796 49144 49611 |
| 76981 83651 85740 91810 95952 | 79443 93386 93599 96038 96412 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0605 2202 3205 4207 6215 7515 8441 | 1097 3723 4176 4605 5394 6116 7543 |
| 8765 8808 9644 | 9729 9758 9795 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0008 0281 0718 1388 2367 3758 4196 | 1748 2402 3870 4360 5326 5753 6168 |
| 4229 5632 7176 | 7723 8751 9355 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1166 2678 4037 6798 7752 8839 | 0006 1508 2850 4366 5593 7346 9041 |
| 0165 1277 2794 4279 7012 7950 9084 | 0092 1796 2880 4519 5618 7503 9049 |
| 0212 1280 2801 4388 7101 7999 9230 | 0193 1855 2920 4523 5635 7694 9162 |
| 0313 1416 2873 4440 7229 8009 9318 | 0510 1902 3120 4536 5679 7785 9321 |
| 0417 1512 2979 4576 7234 8072 9446 | 0550 1906 3277 4588 6079 7860 9470 |
| 0426 1671 2989 4929 7253 8108 9531 | 0601 2045 3414 4700 6093 7930 9519 |
| 0452 1788 2998 5144 7257 8136 9616 | 0605 2156 3426 4811 6118 8091 9570 |
| 0509 1794 3090 5210 7370 8201 9711 | 0691 2262 3446 4886 6121 8126 9606 |
| 0521 1932 3146 5465 7379 8240 9744 | 0738 2333 3473 5189 6297 8273 9816 |
| 0523 1981 3336 5626 7391 8275 9760 | 0836 2383 3611 5347 6410 8284 9905 |
| 0707 2141 3428 5833 7395 8426 | 0847 2426 3885 5373 6574 8330 |
| 0908 2196 3672 6332 7416 8562 | 0982 2441 4029 5374 6698 8554 |
| 0965 2261 3736 6531 7456 8619 | 1081 2528 4132 5400 6969 8740 |
| 1045 2297 3771 6617 7680 8647 | 1371 2604 4221 5441 7114 8762 |
| 1082 2349 4017 6688 7681 8649 | 1409 2695 4260 5454 7187 8785 |

### ROSA DEER SILVER SUNDAY
DrawDate on:04/12/22

| DAY - ROSA SERIES Dr No:163 | DAY - DEER SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.100000/- 547674 | 1st Prize Rs.100000/- 936526 |
| 2nd Prize Rs.7000/- 36407 | 2nd Prize Rs.7000/- 07959 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15636 17612 31471 41879 53604 | 10807 14766 24250 36117 37915 |
| 56169 61417 78339 89640 98346 | 50126 60097 68525 68544 89036 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2341 2399 2829 2897 2898 4547 4664 | 1075 2152 4443 4529 6283 6749 6931 |
| 6142 8389 9766 | 8016 8904 9354 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0634 0677 2069 3062 6664 7628 7744 | 0784 1082 1489 3708 3946 3984 5348 |
| 8270 8809 8857 | 6518 6696 6790 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 2139 3780 5031 6718 7670 9013 | 0038 1253 3072 4944 6232 7380 9088 |
| 0088 2147 3821 5087 6741 7801 9037 | 0093 1255 3202 5119 6241 7556 9160 |
| 0345 2195 3848 5123 6838 7824 9059 | 0133 1308 3419 5179 6277 7637 9334 |
| 0652 2254 3865 5387 6990 7894 9175 | 0190 1660 3420 5263 6288 7687 9369 |
| 0684 2272 3873 5757 7196 8041 9338 | 0227 1791 3522 5268 6300 7927 9543 |
| 0730 2402 4001 5767 7233 8084 9523 | 0290 1800 3537 5270 6336 8059 9687 |
| 0888 2410 4069 5883 7290 8091 9560 | 0347 1935 3565 5328 6505 8298 9730 |
| 0949 2442 4082 5899 7358 8326 9562 | 0415 2119 4003 5369 6508 8378 9791 |
| 0963 2688 4202 5906 7377 8401 9739 | 0502 2243 4032 5573 6615 8405 9865 |
| 1022 2832 4236 5912 7402 8524 9895 | 0593 2564 4170 5575 6816 8462 9985 |
| 1158 3086 4392 6010 7410 8560 | 0659 2566 4374 5628 6945 8587 |
| 1506 3180 4443 6074 7503 8580 | 0710 2634 4496 5817 7035 8745 |
| 1603 3250 4487 6096 7536 8596 | 0789 2815 4629 5888 7180 8747 |
| 1746 3287 4537 6179 7562 8699 | 0967 2885 4746 5892 7198 8779 |
| 1872 3590 4582 6416 7609 8972 | 0979 3009 4846 6124 7216 8846 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/12/22

| DAY - THANGAM SERIES Dr No:163 | DAY - VAIRAM SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.100000/- 487938 | 1st Prize Rs.50000/- 673289 |
| 2nd Prize Rs.7000/- 13432 | 2nd Prize Rs.7000/- 40909 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01714 06732 15447 45755 59724 | 17511 27753 30953 43355 50417 |
| 61985 63245 76162 96185 97538 | 58393 87771 89599 93227 96995 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0374 0498 2791 3086 4429 4679 7232 | 0001 0295 0530 2900 3359 5344 7114 |
| 7746 9186 9615 | 8575 8675 9551 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1836 2750 3122 3293 3917 4604 5875 | 1802 1972 2125 3100 5511 6182 7036 |
| 6347 7721 9360 | 8214 8906 9423 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1441 3240 4912 6817 7836 8972 | 0192 1139 3380 5097 6077 7179 9087 |
| 0077 1449 3479 4913 6818 7849 8975 | 0220 1343 3554 5098 6115 7499 9164 |
| 0096 1470 3619 5013 6911 7963 9173 | 0233 1454 3558 5156 6184 7949 9203 |
| 0152 1490 3912 5189 6968 7969 9259 | 0251 1614 3654 5168 6198 8071 9312 |
| 0201 1678 4004 5352 6977 8140 9425 | 0318 1645 3835 5227 6257 8098 9424 |
| 0203 1790 4251 5411 7219 8176 9475 | 0355 2239 4009 5232 6444 8133 9465 |
| 0306 2042 4351 5712 7263 8377 9483 | 0569 2458 4285 5242 6562 8168 9630 |
| 0427 2053 4412 5759 7282 8412 9517 | 0572 2472 4354 5324 6653 8274 9788 |
| 0460 2369 4459 5859 7332 8503 9610 | 0687 2740 4565 5483 6667 8315 9893 |
| 0520 2419 4525 5929 7346 8520 9982 | 0790 2776 4791 5575 6765 8397 9930 |
| 0673 2718 4575 5930 7484 8539 | 0801 2803 4807 5647 6769 8407 |
| 0895 2729 4606 5933 7541 8560 | 0955 2996 4838 5785 6877 8538 |
| 0947 2845 4653 6427 7619 8653 | 1101 3102 4930 5800 6909 8565 |
| 1161 3171 4666 6667 7663 8683 | 1123 3243 4984 5843 7043 8603 |
| 1249 3220 4852 6739 7671 8729 | 1138 3345 5083 5876 7159 8636 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:163 | DAY - MANI SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.50000/- 732274 | 1st Prize Rs.50000/- 578513 |
| 2nd Prize Rs.7000/- 21562 | 2nd Prize Rs.7000/- 56980 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06641 19790 36977 71190 71931 | 11613 12222 12423 27133 39970 |
| 76821 79724 88876 94765 97256 | 49493 70868 77846 80411 89980 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1927 3823 5113 5676 5822 7117 7283 | 1358 1391 1504 3693 5223 5941 7415 |
| 8914 9153 9330 | 7713 8055 9833 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0419 0864 2376 2707 3424 5418 7718 | 0760 2292 2876 3120 4038 5765 5821 |
| 8541 8654 9300 | 6108 6937 9611 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0022 1471 3247 4543 6138 7174 8931 | 0129 1399 3193 4523 6100 7798 8617 |
| 0075 1522 3295 4693 6154 7176 9077 | 0134 1506 3508 4551 6109 7802 8674 |
| 0183 1565 3305 4708 6265 7196 9256 | 0143 1563 3509 4587 6137 7821 8698 |
| 0236 1612 3317 4744 6307 7498 9542 | 0211 1742 3520 4666 6168 7874 9154 |
| 0405 2420 3504 4770 6317 7752 9615 | 0286 1776 3573 4775 6290 7967 9179 |
| 0410 2553 3782 4801 6551 7767 9621 | 0374 1914 3623 5057 6421 7999 9577 |
| 0660 2673 3848 4852 6653 7834 9690 | 0381 2070 3854 5205 6591 8059 9676 |
| 0752 2716 3953 5032 6722 7840 9791 | 0412 2123 3937 5212 6861 8134 9688 |
| 0777 2845 4004 5093 6792 8107 9819 | 0425 2136 3965 5393 7303 8243 9830 |
| 0790 2870 4265 5250 6978 8186 9849 | 0692 2266 4087 5708 7374 8390 9875 |
| 0944 3117 4272 5266 7013 8330 | 0732 2542 4134 5796 7493 8401 |
| 0997 3135 4428 5450 7033 8695 | 0832 2685 4270 5930 7695 8468 |
| 1006 3175 4444 5479 7034 8745 | 1024 3050 4361 5949 7732 8480 |
| 1215 3228 4474 5603 7040 8827 | 1052 3145 4364 6004 7775 8484 |
| 1262 3232 4536 5872 7058 8901 | 1384 3171 4465 6031 7796 8519 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/12/22


| DAY - KUMARAN SERIES Dr No:163 | DAY - VISHNU SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.50000/- 764336 | 1st Prize Rs.50000/- 132601 |
| 2nd Prize Rs.7000/- 22984 | 2nd Prize Rs.7000/- 43641 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05685 10557 27231 37565 44430 | 00930 20000 23987 24860 30321 |
| 50832 78169 80303 89851 94136 | 67176 68763 69260 78589 83113 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0885 2406 4187 5384 6428 6607 7943 | 1318 1637 2187 2227 4353 5399 7928 |
| 8224 8794 9402 | 8435 9157 9768 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1182 2137 4190 5000 5298 5912 6088 | 0863 1781 1988 2120 2364 5890 6215 |
| 7876 8072 8571 | 6246 7508 8933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1154 3475 5411 6021 7881 9219 | 0014 1433 2633 4426 6253 7620 9332 |
| 0101 1787 3825 5567 6113 7893 9366 | 0054 1445 2655 4503 6289 7848 9402 |
| 0108 1803 3868 5620 6159 7965 9420 | 0065 1491 2743 4547 6352 8279 9679 |
| 0161 1845 3937 5640 6201 8048 9633 | 0261 1631 3002 4652 6585 8364 9699 |
| 0233 1884 4129 5670 6206 8086 9690 | 0438 1973 3538 4838 6687 8673 9716 |
| 0304 1940 4245 5765 6249 8263 9746 | 0703 2000 3584 4928 6768 8702 9724 |
| 0360 1962 4328 5769 6327 8315 9766 | 0763 2009 3602 4939 6830 8709 9732 |
| 0379 2141 4458 5781 6385 8490 9774 | 0811 2029 3619 4981 6831 8783 9738 |
| 0519 2210 4462 5851 6489 8558 9801 | 0821 2105 3743 4999 7216 8938 9772 |
| 0617 2265 4759 5858 6588 8666 9901 | 0832 2224 3857 5038 7279 8950 9825 |
| 0654 2609 4765 5865 7091 8682 | 0925 2424 4014 5555 7400 9004 |
| 0727 2636 4946 5888 7128 8795 | 1105 2458 4135 5755 7433 9066 |
| 0899 2966 5259 5967 7424 8849 | 1143 2470 4282 6103 7499 9090 |
| 0951 2973 5383 5968 7515 9081 | 1157 2477 4321 6201 7519 9173 |
| 1052 3002 5399 5977 7824 9195 | 1269 2602 4378 6216 7605 9286 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/12/22

| SWARNALAXMI SERIES Dr No:163 | DAY - LION SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.50000/- 386421 | 1st Prize Rs.50000/- 685518 |
| 2nd Prize Rs.7000/- 75319 | 2nd Prize Rs.7000/- 41650 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18525 18934 29236 31163 42321 | 17501 28569 39351 39755 41169 |
| 53726 64747 75810 86959 97284 | 52737 63789 74543 85948 96274 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0062 0500 1012 1167 4520 5349 7953 | 0114 1801 2104 2952 3330 5177 6196 |
| 8454 8676 9351 | 6521 6681 9060 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2906 3077 4976 5348 5667 7749 7945 | 0828 2608 2944 3364 3837 4058 6539 |
| 8019 8807 9809 | 6713 6981 7067 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1009 2892 4844 6268 7132 9171 | 0069 0967 2635 4002 5490 6891 8513 |
| 0100 1271 3002 4974 6468 7266 9311 | 0096 0989 2788 4197 5507 6929 8641 |
| 0140 1290 3253 5016 6469 7397 9345 | 0139 1076 2791 4277 5557 6953 8697 |
| 0209 1349 3288 5072 6514 7455 9465 | 0202 1249 2815 4326 5583 6957 9167 |
| 0260 1571 3364 5159 6590 7459 9508 | 0266 1253 2907 4387 5893 7022 9226 |
| 0275 1634 3673 5419 6644 7783 9730 | 0285 1436 2932 4478 5896 7059 9385 |
| 0285 1674 3842 5432 6669 7831 9818 | 0478 1446 3011 4582 6040 7204 9756 |
| 0444 1870 4003 5512 6679 7862 9972 | 0510 1713 3136 4647 6238 7526 9892 |
| 0643 1930 4062 5618 6711 7871 9976 | 0664 1729 3180 4722 6392 7610 9936 |
| 0654 2019 4247 5657 6767 7970 9991 | 0738 1793 3389 4790 6577 7655 9943 |
| 0688 2447 4338 5669 6841 8449 | 0780 1804 3623 5050 6578 7929 |
| 0735 2453 4413 5757 6880 8608 | 0915 1869 3683 5054 6621 7959 |
| 0801 2457 4479 5812 6897 8610 | 0921 2166 3923 5205 6766 7995 |
| 0835 2622 4598 5959 6998 8804 | 0943 2397 3941 5303 6814 8071 |
| 0969 2730 4631 5997 7064 9115 | 0955 2545 3959 5350 6877 8183 |

05-12Pg3exHMNWJQE:Layout 1 12/5/22 12:33 AM Page 1





ఓషన్ శాట్ ఉపగ్రహం పంపించిన ఛాయాచిత్రాలు. హిమాలయాలు, గుజరాత్‌లోని కచ్, అరేబియా సముద్రం ఫొటోలు

# అంతరిక్షం నుంచి ఓషన్ శాట్ ఉపగ్రహం తీసిన అద్భుతాలు

## హిమాలయం, కచ్, అరేబియా సముద్రాల ఫొటోలు స్పష్టంగా తీసిన ఓషన్ శాట్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** అం తరిక్షం నుంచి ఓషన్ శాట్ ఉపగ్రహం అద్భుతమైన ఛాయాచిత్రాలు తీసి ఇస్రోకు పంపించింది. నవం బర్ 26న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి-54 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవే శపెట్టారు. ఇఓఎస్-6 పేరుతో రూపొందించిన ఈ ఉపగ్రహాన్ని ఓషన్‌శాట్-3ఎగాకూడా ఇస్రో పేర్కొం ది. ఇది స్పష్టమైన పనితనాన్ని చూపించింది. ఉప గ్రహంలోని శక్తివంతమైన కెమెరాలు హిమాలయంతోపాటు గుజరాత్‌లోని కచ్‌ప్రాంతం, అరేబియా సముద్రంల చిత్రాలను ఇస్రో ప్రధాన కేంద్రా లయానికి పంపించింది. ఇస్రో శాస్త్రవేత్తలు వీటిని తమ అధికారిక ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. ఓషన్ శాట్ 3ఎ ఉపగ్రహం సముద్ర పరిశీలన కోసం ప్రయోగించారు. సముద్రంతో పాటు మరి కొన్ని ప్రాంతాలను కూడా ఈ ఉపగ్రహం కెమెరాలో బంధించింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, యుఆర్ రావు స్పేస్‌సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్, ఎన్ఆర్ ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్‌లు వర్చువల్ మోడ్‌లో వీటిని విడుదల చేశారు. సముద్ర ఉపరితల గాలులు మరియు సముద్ర ఉపరితల పొరలను అధ్యయ నం చేయడం, సముద్రంలోని అవశేషాలను గుర్తించడం, ఒకేచోట ఉన్న మత్స్యసంపద సమాచారం అందించడం వంటి పరిశోధనల కోసం ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించి ప్రయో గించింది. ఓషన్‌శాట్ సిరీస్‌లో మూడవత రం ఉపగ్ర హంగా అత్యంతఆధునిక పరికరాలతో రూపొందిం చిన ఓషన్‌శాట్ ఇంత స్పష్టంగా తన పనితీరు కన బరిచి ఇస్రోశాస్త్రవేత్తల అంచనాలను అందుకోవడం తో ఈప్రయోగానికి వేదికఅయిన శ్రీహరికోట లోనూ శాస్త్రవేత్తలు సంబరపడుతున్నారు.

# "వైరం మరచి...అనురాగం పంచి.." పందికి పాలిస్తున్న కుక్క నెల్లిమర్లలో అరుదైన దృశ్యం



ఆ రెండు శత్రుజాతి జంతువులు..వైరం మరిచాయి.అనురాగం పంచుకున్నాయి. కలిసే జీవిస్తున్నాయి. కుక్కను చూసి భయంతో పరుగులు తీయాల్సిన పంది కుక్క వద్దే పాలు తాగుతున్నది. పంది...పాలు తాగుతున్నంత సేపూ కుక్క అక్కడే నిల్చుని తన అనురాగ మాధుర్యాన్ని చూపించింది.ఈ దృశ్యం విజయనగరం జిల్లా నెల్లిమర్ల నగర పంచాయితీలో నెల్లిమర్ల-చీపురుపల్లి రోడ్డులో చంపావతి నది వంతెన సమీపంలో ఆదివారం సాయంత్రం విలేకర్ల కంటపడింది.వందల యేళ్ల క్రితం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రచించిన కాలజ్ఞానంలో ఒక్కోఅంశం నిరూపితమవుతున్నదనడానికి ఇదో చక్కని ఉదాహరణ.

ఆరిపాక రాము, ప్రభాతవార్త ,నెల్లిమర్ల

# ఎత్తిపోతల పథకంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవు

## నీరు తగ్గగానే చెరువును నింపుతాం: మంత్రి ఆంబటి రాంబాబు

**ఒంటిమిట్ట, డిసెంబరు4ప్రభాతవార్త:** ఒంటిమిట్ట లోని కోదండరామ ఎత్తిపోతల పథకంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి ఆంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కుడుమలూరు లో వున్న కోదండరామ ఎత్తి పోతల పథకం ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డు తూ బ్యాక్ వాటర్ ద్వారా ఒంటిమిట్ట చెరువుకు సాగునీరు ఈ పథకం ద్వారా ఆందిస్తున్నారు. ఈ చెరువు కెపాసిటి.3టిఎంసిలు.గత రెండు సంవత్స రాలుగా ఈ పథకాన్ని ఉపయెగించడంలేదు. కారణంగత రెండు సంవత్సరాలుగా వర్షంతోనే చెరువు నిండుతుంది.దీంతో ఈ పథకాన్ని ఉపయో గించలేదు.ఆంతేగాని మరో కారణం లేదు.ఇప్పుడు కూడా పథకాన్ని రన్ చేశారు.పథకం గురించి రైతు లుకు ఎలాంటి ఆపోహలు ఆవసరం లేదన్నారు.. 3టిఎంసికంటే నీరు తగ్గితే ఈస్కీమ్‌ద్వారా చెరు వును నింపడానికి సిద్దంగా వున్నాము. ప్రస్తుతం చెరువులో నీరు తగ్గుతుంది, ఇంకా తగ్గితే ఈ స్కీమ్‌ద్వారా నింపుతామన్నారు. పవన్‌కల్యాణ్ పదే పదే మీ వైఫల్యాలే మా విజయానికి కారణం అవు తాయన్ని అంటున్నారు, దీని పై మీరేమంటారు అని మంత్రిని విలేకరులు అడుగగా ఆయనే



ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

అన్నారుగా తాను ఫెయిలూర్ పొలిటీషయన్ అని.. గెలిస్తేనే సక్సెస్ పొలిటీషియన్ ఆనుకోకుడదు. రాజకీయాల్లో తన పాత్ర పోషించిచినప్పుడే పొలిటీషియన్ అవుతాడు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో తన పాత్ర తాను పోషించ లేకపోతున్నాడు. ఆయ నను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్లే అవుతుంది. ఆయన నిన్న, నేడు, రేపు ఫెయిలూర్ పోలిటీషియనే అందులో సందేహం లేదు.ఆంతకు ముందుగా ఆయన స్థానిక కోదం డరామలయాన్ని సందర్శించారు. ఈసందర్బంగా ఆలయ ఆర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్ కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. అనంతరం ఆయన స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తరువాత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చరిత్ర గురించి ఆర్చకులు వీణరాఘవా చార్యులు మంత్రికి తెలియజేశారు. కోదండరాయాల యం ఎంతో ఆద్భుతంగా వుందని మంత్రి కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం జనార్ధ న్‌రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, జలవనరుల శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రీనివా సులరెడ్డి, సిఐ పురుషోత్తం రాజు,టిటిడి అధి కారులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరంగనాధునికి టిటిడి వెంకన్న పట్టువస్త్రాలు

**తిరుమల, డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తమిళ నాడులోని ప్రముఖ వైష్ణవక్షేత్రం శ్రీరంగంలోని రంగనాధస్వామికి ఆదివారం టిటిడి అధికారులు పట్టువస్త్రాలను సమర్పించారు. తమిళ కార్తీక ఏకాదశిని పురస్కరించుకుని 2006వసంవత్సరం నుంచి శ్రీరంగం ఆలయానికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పిస్తోంది. ప్రాచీన వైష్ణవ ఆలయాలతో సత్సం బంధాలు కొనసాగించేందుకు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఆణివార ఆస్థానం సందర్భంగా ప్రతి ఏడాది శ్రీరంగం నుండి తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సాంప్రదాయాన్ని టిటిడి పాటిస్తూ తమిళ కార్తీక ఏకాదశిన శ్రీరంగనాధునికి పట్టువస్త్రాలు తీసుకెళ్ళి సమర్పిస్తుంది. ఆదివారం ఉదయంఆలయం వద్దకు చేరుకున్న టిటిడి పాలక మండలిఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి,ఆలయ పార్‌పత్తేదార్ పి.ఉమామహేశ్వర్‌రెడ్డి, టిటిడి విజిలెన్స్ వింగ్ విజిఓ గిరిధర్‌కి శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ మారిముత్తు, ప్రధాన అర్చకుడు సుంద రభట్టర్ సంప్రదాయంగా స్వాగతం పలికారు. ఊరే గింపుగా వెళ్ళి స్వామివారికి పట్టు వస్త్రాలు సమ ర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న సుబ్బారెడ్డి దంపతులకు ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునర్నిర్మాణం!

## టిటిడి వాటాగా రూ.3.75కోట్లు మంజూరు,ఆరునెలల్లో పనులు పూర్తి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగర గ్రామదేవతగా సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు చెల్లెలుగా ప్రసిద్ధి చెందిన తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునర్నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం వందలసంవత్సరాల క్రిందట నిర్మించిన పాత ఆలయాన్ని పడగొట్టి ఆ స్థానంలో సుమారు 13కోట్ల రూపాయల అంచనాతో ఆలయ పునఃనిర్మాణం చేయాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ కట్టా గోపీయాదవ్, ఆలయ ఇఓ ఎం.మునికృష్ణయ్య నిర్ణయించారు. ఈ మేరకు గంగమ్మ ఆలయంలో బాలాలయం ఏర్పాటుచేసి అమ్మవారి ప్రతిరూపాన్ని ప్రతిష్టించారు. కాగా ఆలయ పునర్నిర్మాణ పనులు జరగనుండటంతో భక్తులకు గంగమ్మ దర్శనం 2023 ఏప్రిల్ వరకు మూలమూర్తి దర్శనం నిలిపివేశారు. ఏప్రిల్ 10వతేదీ ఆలయ కుంభాభిషేకంతో గంగమ్మ పునర్దర్శనం కల్పించనున్నారు. ఆలయ నిర్మాణ పనులకు టిటిడి వాటాగా 3.75కోట్లు రూపాయలు నిధులు మంజూరుచేసింది. ఇటీవల తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ,ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రకటించారు. ఇప్పటికే ఆలయ పాలకవర్గం దాతలు, భక్తుల నుంచి 9.25కోట్ల రూపాయలను సేకరించింది. కాగా తాతాయ్యగుంట గంగమ్మ దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరిగింది. ప్రస్తుతం గంగమ్మ ఆలయానికి మహాప్రాకారం నిర్మాణం పూర్తిగా దాతల సహకారంతో కృష్ణశిల గ్రానైట్‌తో పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్త య్యేలోపు గంగమ్మ ఆలయ పునర్నిర్మాణం కూడా పూర్తిచేయాలనే ఆశయంతో పాలకవర్గం ఉంది. సాధారణంగా తిరుపతి నగర గ్రామదేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో ప్రతి ఏటా మేనెలలో ఎనిమిదిరోజులు గంగజాతర పర్వదినం అత్యంత వేడుకగా జరుపుకుంటారు.

ఆ రోజుల్లో రాయలసీమ జిల్లాల వాసులేగాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి, తిరుపతి పరిసరాల్లోని జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతాయి. ఇప్పుడు గంగమ్మ ఆలయాన్ని పునఃనిర్మించనుండటంతో ఆలయం మరింత భక్తిభావంతో ఉట్టిపడనుంది.



# భక్తిభావంతో సప్తగిరుల్లో భగవద్గీత అఖండపారాయణం

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచమానవాళి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తిరుమలకొండపై నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన భగవద్గీత అఖండపారాయణం భక్తిభావంతో సాగింది. ఉదయం 7గంటల నుంచి 11గంటలవరకు జరిగింది. వేదపండితులు కుప్పా విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో పండితులు భగవద్గీతలోని 18 అధ్యయాలలో మొత్తం 700 శ్లోకాలను నాలుగుగంటలు నిరంతరాయంగా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఎస్‌వి వేదవిశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ధర్మగిరి వేదపాఠశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, వేదపండితులు నరసింహాచార్యులు, మారుతి,రామానుజం, రాఘవేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమలలో దేశ ప్రథమ పౌరురాలు ముర్ము

## నేటి ఉదయం శ్రీవారి దర్శనం

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ఆదివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. అత్యంత భద్రత నడుమ రాష్ట్రపతి పద్మావతి అతిథి గృహంలో విడిది చేశారు. తొలిసారిగా రాష్ట్రపతి హోదాలో ముర్ము సోమవారం ఉదయం తిరుమల ఆలయ క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ భూవరాహస్వామిని దర్శిం చుకుంటారు. అనంతరం శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సు లందుకుంటారు.వెంకన్న దర్శనానంతరం నేటి ఉదయం 10గంటలకు బయలుదేరి తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం చేరుకుంటారు. అక్కడ మహిళ సాధికారతపై స్టాల్స్‌ను సందర్శించి ఆడిటోరియంలో విద్యార్థినులు, ఆచార్యులు, అధ్యాపకురాళ్ళతో ముఖాముఖి నిర్వహిస్తారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతి నుంచి ఢిల్లీకి పయనమవుతారు. రాష్ట్రపతి పర్యటనలో మీడియా ప్రతినిధులకు ఎక్కడా అనుమతిలేదు. భద్రత పరంగా తీసుకోవాల్సిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, శ్రీవారి ఆలయం, పరిసరాలు,పద్మావతి అతిథి గృహం ప్రాంతాలు వద్ద గట్టి బందోబస్తు చేశారు. రాష్ట్రపతికి తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఆమె వెంట ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, జిల్లా అధికారులు ఉన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

## పాతికవేల మంది భక్తులు: నాలుగువేల పూజలు

**శ్రీకాళహస్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం అందించిన సమాచారం మేరకు పాతికవేల మంది భక్తులు, నాలుగువేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు సమాచారం అందించారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్ బాబు, వారి సిబ్బంది ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కడలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఆదివారం భక్త జనులు తండోపతండాలుగా శ్రీకాళహస్తికి తరలివచ్చారు. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,మల్లికార్జున్ ప్రసాద్, హరియాద్, శ్రీనివాసులు రాజు, విజయసారధి, లోకేష్‌రెడ్డి, వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.



**భక్తుల ఇక్కట్లు:** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులు స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది.

బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడు తున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసుపాలయ్యే ప్రమాదం ఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారు.దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్ళాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవే క్షణేమో సూపర్.. కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.



# ఎర్రచందనం స్మగ్లింగ్ మూలాలపై నిఘా పెట్టండి: రవిశంకర్

**తిరుపతి, డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవుల్లో విస్తారంగా వ్యాపించి ఉన్న అంతర్జాతీయ సంపద ఎర్రచందనం స్మగ్లింగ్ జరగకుండా మూలాలపై నిఘా ఉంచాలని, ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకోవాలని రాష్ట్ర ఎస్‌ఐబి డైరెక్టర్(టాస్క్‌ఫోర్స్), అదనపు డిజి (శాంతిభద్రతలు)ఏ.రవిశంకర్ సూచించారు. పోర్టులో ఏ విధంగా ఎర్రచం దనం రవాణా జరుగుతుందో తెలుసుకోవడానికి పోర్టులను సందర్శించాలన్నారు. ఎర్రచందనం డిమాండ్ ఉన్న చోట నుంచి పరిశోధించాలని తెలిపారు. దీంతోస్మగ్లర్ల రాకను నిరోధించడానికి చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం తిరుపతికి విచ్చేసిన ఎస్‌ఐబి డైరెక్టర్(టాస్క్‌ఫోర్స్)రవిశంకర్ కపిలతీర్థంలోని ఎర్రచందనం గోదాములను, టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌ను తనిఖీచేశారు. శేషాచలం అడవులనుంచి ఎర్రచందనం దుంగలను తరలిస్తూ పట్టుబడిన వాటిని ఆయన పరిశీలించారు.

కపిలతీర్థం కార్యాలయం ఆవ రణను నిశితంగా సందర్శించారు. బేస్‌క్యాంపులు, కూంబింగ్ ద్వారా స్మగ్లర్లను అడ్డుకుని ఎర్రచందనం పరిరక్షణపై మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తిరుపతికి విచ్చేసిన రవిశంకర్‌కు తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి, ఆర్ఐ సురేష్ కుమార్‌రెడ్డి, సిఐలుచంద్రశేఖర్, రామకృష్ణ, బాల కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎఫ్ఆర్ఓలు స్వాగతం పలికి పలు అంశాలపై ఎస్‌ఐబి డైరెక్టర్(టాస్క్‌ఫోర్స్) రవిశంకర్‌తో చర్చించారు.

# భరద్వాజ తీర్థం అభివృద్ధికి ప్రణాళికలు: బోరు ఏర్పాటు

## మాస్టర్‌ప్లాన్‌లో లోబావి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదివారం తెలిపారు.ఇక్కడకు వస్తున్న భక్తుల వత్తిడిని పరిగణలోకి తీసుకొని బస సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.ఈ నేపధ్యంలో ఇక్కడ టిటిడి డార్మెంటరీలు, శ్రీకాళహస్తీశ్వరాలయం 125గదుల సత్రాలను నిర్మించామన్నారు. అంతేకాక ఇక్కడ భక్తుల సౌకర్యార్థం చక్కటి రోడ్లు నిర్మించామన్నారు. ఇక ఇక్కడ భరద్వాజ మహాముని తపస్సు చేసారు కాబట్టి ఇక్కడ భరద్వాజేశ్వరుడు వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నాడని ఇక్కడకు విశేష సంఖ్యలో తమిళనాడు నుంచి భక్తులు వచ్చి అభిషేకాలు, సేవలందిస్తున్నారని శ్రీనివాసులు వివరించారు. అందుకే ఇక్కడ పర్యాటక,ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**భరద్వాజేశ్వరుని అభిషేకానికి బోరు:** భరద్వాజేశ్వరుని అభిషేకాలకు ప్రస్తుతం లోబావిలో ఓ బోరు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అధికారులు సహకారంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన కోనేరు కల్గి ఉన్న ప్రాంతాన్ని మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరచి అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నామని వివరించారు. బోరులో మంచినీరు



పడిందన్నారు. ప్రస్తుతం స్వామికి ఉపయోగిస్తున్న అభిషేకం నీరు కలుషితంగా వస్తుందని తెలిపారు. స్వామి సన్నిధికి సమీపంలోని వేణుగోపాలస్వామి వారి సమాధి వద్ద బోరు వేసినట్లు తెలిపారు.ఈ బోరు నీటిని ఓ వైపు స్వామి అభిషేకాలకు అలాగే ఇక్కడకు వచ్చే భక్తులకు తాగునీటిని ఉపయోగించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో అంజూరు తారక శ్రీనివా సులులతో పాటు మహానంది ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొమ్మ మహేశ్వరరెడ్డి, ఆలయాధికారి ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఇ రాజేశ్వరి,బాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

-సెసిల్

# జిన్‌పింగ్‌కు 'జీరోకొవిడ్‌పాలసీ' చిక్కులు!

ప్రపంచంలోనే శక్తివంతమైన రాజ్యంగా అవతరించే లక్ష్యంతో అనుక్షణం పావులు కదిపే చైనాలో ఇపుడు అంతర్గత సంక్షోభం ముదిరింది. గడచిన రెండేళ్లుగా అనుసరిస్తున్న జీరో కొవిడ్ పాలసీపై ప్రజలు ఉవ్వెత్తున నిరసన ప్రకటిస్తున్నారు. మరోపక్క శ్వేతకాగిత ప్రదర్శన పేరుతో నిరసనలు కూడా మిన్నంటాయి. వీటన్నింటినీ అణిచివేసేందుకు జిన్‌పింగ్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నా ప్రజల్లో క్షేత్రస్థాయి నుంచి పెల్లుబుకుతున్న నిరసనను అంత తేలిగ్గా తీసుకోడానికి వీలులేదు. ముచ్చటగా మూడోసారి చైనా అధ్యక్షుడుగా ఎన్నికయిన తొలినాళ్లలోనే జిన్‌పింగ్‌కు ఈ గడ్డుసమస్య ఎదురయిందని చెప్పాలి. 1989లో తియనాన్‌మెన్‌స్క్వేర్‌లో జరిగిన భారీ నిరసనలు ఇప్పటి ఆందోళనతో పోలుస్తున్నారు. ఆనాడు ఉద్యమం అణిచివేతకు రెండురాత్రులపాటు ప్రభుత్వం కాల్పులకు తెగబడింది. ఫిరంగులు మోతమోగాయి. అధికారిక మృతుల వివరాలను నాటిచైనా ప్రభుత్వం వెల్లడించలేదు. ఇప్పటికీ మృతులసంఖ్యపై అధికారిక గణాంకాలు ప్రభుత్వం వెల్లడించదు. అయితే అంతర్జాతీయ సర్వేలప్రకారం సుమారు పదివేలమందికిపైగా చనిపోయి ఉంటారన్నది అంచనా. అదేతీరులో ఈనాడు కూడాఉద్యమం చైనాలో క్షేత్రస్థాయి నుంచి పెరుగుతోంది. వాయవ్య చైనాలోని జింజియాంగ్ ప్రాంతం రాజధాని ఉరుంక్విలో భారీఎత్తున నిరసన వ్యక్తమైంది. ప్రజలను ఎవ్వరినీ ఇళ్లనుంచి బయటికి రానీయకుండా కట్టడిచేయడం, ఆర్మీ విధుల్లోభాగంగా వీధులు నిర్మానుష్యం కావడంవల్ల ప్రజలకు నిత్యావసరాలు కూడా లభించడం కష్టంగా మారింది. ఉపాధి గండంతో అనేక మంది ఆకలితో అలమటిస్తున్నట్లు కూడా సర్వేలు చెపుతున్నాయి. ఇదంతా కేవలం జీరో కొవిడ్‌పాలసీ వల్లనే ఈ దుర్గతి తమకు పట్టిందన్న భావన ప్రజల్లో బలంగా నెలకొంది. లాక్‌డౌన్లు, సామూహిక పరీక్షలు, సుదీర్ఘ కాలం పాటు క్వారంటైన్‌లలో ఉంచడం వంటివి ప్రజలకు సుతరాము ఇష్టంలేదు. గతనెలలోనే జరిగిన అధికార కమ్యూనిస్టు కాంగ్రెస్ తర్వాత మొట్టమొదటిసారిగా చైనాలో ఆంక్షలను సడలించేందుకు అధికారంలోని జిన్‌పింగ్ ప్రభుత్వం దిగివచ్చింది.కొంతమేర ఆంక్షలుసడలింపు కాదని పూర్తిగా కొవిడ్ జీరోపాలసీ వ్యవస్థను ఎత్తివేయాలన్న డిమాండ్ ఊపందుకుంది. పత్రికల్లో సెన్సార్‌షిప్ కొనసాగించడం, భావప్రకటనాస్వేచ్ఛపై ఆంక్షలు ప్రకటించడం, అధికారం మొత్తం తన గుప్పిట్లోనే ఉంచుకొని ఎలాంటి ఉద్యమాన్ని అయినా కఠినంగా అణిచివేయడం వంటి చర్యలపై ఇపుడిపుడే చైనాలోనిరసనలు మిన్నంటుతున్నాయి. అయినా కూడా చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంలో ఎప్పుడూ ఇలాంటి నిరసనలను ఉపేక్షించలేదు. అత్యంత కఠినంగా అణిచివేసి నిరసనకారులను అదుపులోకి తీసుకోవడం రివాజే. సాధారణ దుస్తుల్లో పోలీసులు వీధుల్లో తిరిగి నిరసనకారులను అదుపులోనికి తీసుకుని రహస్యస్థావరాలకు తరలిస్తున్నారు. ఇపుడు చైనాలో నిరసనకారులకు ఉయ్‌ఘర్ ముస్లింలపై అనుసరించిన విధానాలనే అమలుచేసేందుకు జిన్‌పింగ్ సర్కారు వెనుకాడటంలేదు.ఇందుకోసం ఇప్పటికే అంతర్జాలంపై ఆంక్షలు ప్రకటించింది. ఎవరు అంతర్జాలంలో ఈ నిరసనలపై శోధనకు యత్నించినా వారికి అశ్లీల విడియోలున్న లింకులు వస్తున్నాయి. ఇదంతా చైనా సర్కారు పన్నాగమేనని ఆందోళనకారులు మరింతగా ఆక్రోశిస్తున్నారు. ముఖ్యంగా యువతనుంచే ఈ నిరసనలు ఎక్కువ పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. సహజంగానే చైనాలో నిరసనలు అత్యంత అరుదుగా కనిపిస్తాయి. ఎక్కడ నిరసన ఎదురైనా నిరంకుశంగా అణిచివేయడం చైనాపాలకులకు వెన్నతోపెట్టిన విద్య. ఇటీవలికాలంలో హాంకాంగ్‌లో వెల్లువెత్తిన నిరసనలను అణిచివేసిన విధానమే ఇందుకు నిదర్శనం. అయితే ఆనాడు 1989లో ప్రజాస్వామ్య సానుకూల ఆందోళనకారులు చేపట్టిన నిరసనవల్ల చైనా పాలకుల వైఖరిలో కొంత మార్పు కనిపించింది. లక్షలాదిమంది యువత తియనాన్‌మెన్‌వద్దకు చేరి ప్రభుత్వానికి బహిరంగంగానే సవాల్ విసిరారు. విద్యార్థులు, యువతలోనే ఆనాడు వెల్లువెత్తిన నిరసనలు ప్రభుత్వంలోని పునాదుల నుంచి కదలికకు బీజంవేసింది. ఆనాడు దేశంలో పెచ్చుమీరిపోయిన ద్రవ్యోల్బణం, అవినీతి, నిరంకుశపాలనపైనే నిరసన చెలరేగింది. సంస్కరణ వాదులను జైళ్లకు తరలించి భావప్రకటనాస్వేచ్ఛకుసైతం సంకెళ్లు వేసారు. చైనాలోని అతిపెద్ద కూడలి అయిన తియనాన్‌మెన్‌స్క్వేర్‌వద్ద చేరిన లక్షలాదిమందిపై ఎలా అణిచివేతను అమలు చేసిందో ఇపుడు జిన్‌పింగ్‌ప్రభుత్వం కూడా అదేవిధంగా ఈ నిరసనలను అణిచివేసేందుకు నడుం బిగించింది. అందువల్లనే ముందు ప్రభుత్వంపై మచ్చలేకుండా ఉండేందుకు కొవిడ్ ఆంక్షల్లో సడలింపులు ఇస్తున్నట్లు ప్రకటించింది. చైనాలోని బీజింగ్‌తోపాటు ఇతర వూహాన్, చెంగ్డు నగరాల్లోని విశ్వవిద్యాలయాల నుంచి కూడా నిరసనలు గణనీయంగా పెరుగుతుండటంతో జిన్‌పింగ్ ఇపుడు అణిచివేతపై దృష్టిసారించినట్లు ఆయన చర్యలు చెప్పకనే చెపుతున్నాయి. వాస్తవానికి చైనాలో నిరసనలు స్థానికంగా ఉన్న అధికారులు, వారి వ్యవహారశైలిపైనే ఉంటాయి. కానీ ఈసారి ఏకంగా కేంద్రపాలనపైనే నిరసనలు ఎక్కుపెట్టాయి. ఎక్కువగా పట్టణ యువత నిరసనలవైపే మొగ్గుచూపిస్తున్నారు. నిరుద్యోగ యువత అయితే తమ ఉపాధికి కొవిడ్‌జీరో పాలసీ గండంగా మారిందని ఉపాధిలేక ఇంటిపట్టునే ఉన్నందున ప్రభుత్వం ఉపాధికి సైతం చర్యలు చేపట్టడంలేదన్న ఉద్వేగం వారిలో పెరిగిపోయింది. అందువల్లనే ఇపుడు చైనావ్యాప్తంగా విశ్వవిద్యాలయాల నుంచి పుట్టుకువచ్చిన ఈ నిరసనను మరోసారి తియనాన్‌మెన్‌స్క్వేర్ తరహా నిరసనగా మారకముందే జిన్‌పింగ్ ప్రభుత్వపెద్దలు జోక్యంచేసుకోవాలి. లేనిపక్షంలో మరింతగా నిరసనలుపెరిగి ప్రభుత్వ సాయుధ అణిచివేతకు దారితీసి మరోసారి అంతర్గత సంక్షోభానికి దారితీస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకే ఒక సూత్రం ఉంది. ప్రపంచంలోని పనికి మాలిన వాళ్లంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి.



జొనథన్ స్విఫ్ట్

## ప్రజావాక్కు



### జరిమానాలు విధించాలి!

ఇప్పటం రైతులు న్యాయస్థానానికి షోకాజ్ నోటీసు అందలేదని తప్పుడు సమాచారం ఇవ్వడంపై న్యాయమూర్తులు ఆగ్రహించి వారికి జరిమానా విధించారు. అలాగే కొంత మంది పిల్స్ వ్యాజ్యాలతో కోర్టు సమయం వృధా చేసినందుకు కూడా జరిమానా విధించారు. ఇక్కడ కోర్టు తీర్పులను తప్పుపట్టలేం. కానీచట్టాలు, నిబంధనలు తెలిసిన ప్రభుత్వ అధికారులు కోర్టు తీర్పులను అమలుపరచకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నారు.అలాఅమలు చేయకపోవడంతో బాధితులు మరల కోర్టు గుమ్మం ఎక్కుతున్నారు. ఆయాసందర్భాల్లో న్యాయమూర్తులు కోర్టు సమయం, బాధితులకు కలుగుతున్న నష్టాలపైనా ధిక్కారానికి పాల్పడిన అధికారులకు జరిమానా విధించాలి కదా? చట్టాలు, పర్యవసానాలు తెలియని పేద రైతులకు భారీ జరిమానా విధించిన న్యాయమూర్తులు భారీ వేతనాలు, సకల సౌకర్యాలు పొందుతున్న అధికారులను మందలించి వదిలేస్తున్నారు. న్యాయస్థానం చట్టం ముందు అందరూ సమానమే అన్న ధర్మాన్ని ఆచరణలో చూపాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు

### కరవు భత్యం ప్రకటించాలి

రాష్ట్రంలో పెరుగుతూ ఉన్న ధరల కనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవుభత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో ఏది కొనాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే డి.ఏలు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసింది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డి.యేలు రావాలి. తక్షణమే పెడింగ్‌లో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు. ప్రభుత్వం డి.ఏ పెంపు మీద తక్షణం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అంతరార్థం ఏమిటి?

జనసేన అధినేత తాజాగా నా యుద్ధం నేనే చేస్తాను అంటున్నారు. అలాగే ప్రధానితో ఏమిమాట్లాడింది కూడా బహిర్గతం చేయడం లేదు.రోడ్ మ్యాప్ విషయం కూడా అటకెక్కించారు. మరోవైపు వైకాపా విషయంలో కేంద్రం వైఖరి కూడా జనసేన పార్టీకి మింగుడుపడని వ్యవహారంగా మారింది.నిజానికి బిజెపి వ్యవహారశైలి కూడా నమ్మదగినదిగా లేదు. ఈరాజకీయ క్రీడకు నీతినియమాలు లేకుండాపోయాయి.జనసేన బిజెపితో జతకట్టే పరిస్థితి లేదు.రాష్ట్రంలో బహుముఖ పోటీ తప్పవు.

-జి. భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొరవడుతున్న భద్రతా ప్రమాణాలు

రాష్ట్రంలో గత కొన్నిసంవత్సరాలుగా జరుగుతున్న ప్రమాదాలు పారిశ్రామిక భద్రతపై అనేక అనుమనాలు కలిగిస్తున్నాయి. పెద్ద ఎత్తున సంభవిస్తున్న ఆస్తి, ప్రాణ నష్టాలు ఈ అంశంలో మెరుగైన ప్రమాణాలను పాటించాలని సూచిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం ప్రకటించడం, హడావిడిగా దర్యాప్తు కమిటీలు నియమించడం, ఈ కమిటీలు తూతూ మంత్రం చందాన దర్యాప్తు ముగించడం జరుగుతోంది. ఇప్పటివరకు భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా కనీసం ఒక్క పరిశ్రమపై చర్యలు తీసుకున్న దాఖలాలులేవు. ప్రమాదం తర్వాత మొక్కుబడి రీతిన భద్రతా ఆడిట్ సమ్మతి నివేదికను అధికారులకు సమర్పించి తిరిగి తమ కార్యకలాపాలను కొనసాగించేందుకు అనుమతులు తెచ్చుకుంటున్న వైనం చూస్తుంటే తమ పరిశ్రమలలో భద్రతా ప్రమాణాల మెరుగుదల పట్ల సింహాభాగం యాజమాన్యాలకు చిత్తశుద్ధి కరవైందని స్పష్టమవుతోంది.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

### రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేస్తున్నారు!

మూడు రాజధానులు నిర్మించి తీరుతాం,అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం అంటూ రాష్ట్రమంత్రులు రోజూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. మరి 42 నెలలుగా వీళ్ల చేసిన అభివృద్ధి ఏమైనాఉందా? విభజనలో అని విధాలా నష్టపోయాం, ఆపైన కేంద్ర పాలకుల దుర్నీతితో విభజన హామీలకు గ్రహణం పట్టింది. మోసపూరిత ప్రకటనలతో ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుయుక్తి తప్పితే మూడు రాజధానులు లేవు, అభివృద్ధి లేదు.అభివృద్ధి వికేంద్రీకరణ అంతకంటే లేదు. నెలనెలా ఉద్యోగుల జీతాలకే దిక్కు లేదు. వీరి మాటలు విశ్వసించని ప్రజానీకం బతుకుతెరువు కోసం ఊళ్లకు ఊళ్లే వలసబాటపట్టారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### జంప్ జలానీలు

కొన్ని దశాబ్దాలపాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు కాని ఏంటి ఉపయోగం?పార్టీపై విశ్వసనీయత కలిగించలేకపోయారు. పార్టీని ఎన్నికలలో గెలిపించలేకపోయారు. అధికారంలోకి తీసుకురాలేకపోయారు.పదవులను అనుభవించారే కానీపార్టీకిఏ విధంగాను ఉపయోగపడలేకపోయారు.ఇలాంటినాయకులు ఇప్పుడు మరో పార్టీలోకిపోయి ఏంచేయగలరు? ఏమీ చేయలేరు. వీరిది ఐరన్‌లెగ్. వీరుఏపార్టీలోఉంటే ఆపార్టీకినష్టంజరగడం గ్యారంటీ.

-మిథునం, హైదరాబాద్

# కలుషితాహారం నుంచి కాపాడలేమా?

**గత ఏడెనిమిది నెలలుగా ప్రభుత్వ ఫుడ్ ప్రొవిజన్స్ బిల్లులను క్యాటరింగ్ కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడం, ఫలితంగా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సదరు కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన ఫుడ్ మెటీరియల్ సప్లయ్ చేయలేకపోతున్నారు. అవసరమైన వంటగ్యాస్ అరువుపై లభించే అవకాశం లేనందున నెలనెలా తమ జీతం మొత్తం వంటగ్యాస్ కొనుగోలు కోసం వెచ్చించాల్సి వస్తుంది. దీనికితోడు అంతర్గత తనిఖీ, నియంత్రణ లోపాలు, ఆకస్మిక పర్యవేక్షణ అసలే లేకపోవడం, హాస్టళ్ల నిర్వహణ కోసం ప్రత్యేకంగా కేర్ టేకర్ల సర్వీసులు అందుబాటులో లేకపోవడమే.**



నీలం సంపత్

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు యాభై శాతం విద్యార్థుల విద్యావసరాలను తీరుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో రెసిడెన్షియల్ సౌకర్యాలతో కూడిన కె.జి.బి.విలూ,మోడల్ స్కూళ్లు, గురుకులాలలో మొన్నటికి మొన్న మహబూబ్‌బాద్‌లో, భూపాలపల్లిలో, ఆదిలాబాద్‌లో, కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో నిన్న మహబూబ్‌నగర్‌లో రాష్ట్రంలో రోజూ ఏదో ఒక చోట విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారినపడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా విద్యార్థులే కాదు వారి తల్లిదండ్రులు ఆయా విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పించడానికే జంకుతున్నారు. మధ్యతరగతి, నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు హాస్టల్ వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే ప్రభుత్వాల లక్ష్యం గొప్పదే. కాని ఆచరణే అధ్వాన్నంగా ఉందని చెప్పక తప్పదు. పెరుగుతున్న ధరల కనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, సదరు బడ్జెట్ కేటాయింపులతో కనీస పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు సమకూర్చలేని స్థితితోపాటు, అరకొర జీతాలతో వంట చేసే సిబ్బంది వెతలు, అద్దె భవనాలలో అరకొర వసతులతో సరైన వంటశాలలూ లేక గురుకుల విద్యాసంస్థలు,హాస్టళ్లూ కొనసాగుతున్న వైనం అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. వేల సంఖ్యలో హాస్టల్ విద్యార్థుల భోజన అవసరాలను తీరుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టళ్లలో కంటికి కనపడని ఈ ఫుడ్‌పాయిజనింగ్ సమస్య ప్రభుత్వ విద్యాసంస్థల హాస్టళ్లలోనూ, ఈ మధ్యకాలంలో ప్రారంభమైన ఐఐటిల్లోనే ఎందుకు స్వైర విహారం చేస్తుందో లోతుగా అధ్యయనం చేయాల్సిందే. విశ్వ విద్యాలయాలలోనూ వేలమంది విద్యార్థులు హాస్టళ్లలో జీవితాలను గడుపుతున్నవారికి సైతం ఈ ఫుడ్ పాయిజనింగ్ సమస్య ఎదురుకావడం లేదు. వంటశాలలో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తయారు చేయబడి పరిశుభ్రమైన వాతావరణంలో సదరు ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించేవరకూ చీఫ్‌కుక్‌తోపాటు చికెన్, గుడ్లు, కూరగాయల ధరలకు సంబంధించి టెండర్ల ద్వారా నిర్ణయించే ధరలు వారికి గిట్టుబాటుగా లేకపోవడం. ఫలితంగా నాణ్యమైన ఆహార పదార్థాలను కాంట్రాక్టర్లు విద్యాసంస్థలకు పంపిణీ చేయలేకపోతున్నారు. మరోపక్క పొరుగు సేవల ప్రాతిపదికనే క్యాటరింగ్, వైద్యసదుపాయాల కల్పన, అరకొర జీతాలతో కుకింగ్ సిబ్బంది సేవల వినియోగం, శానిటేషన్ సదుపాయాల కల్పన మృగ్యంగా మారుతోంది. నెలల తరబడి సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదు. గత ఏడెనిమిది నెలలుగా ప్రభుత్వ ఫుడ్ ప్రొవిజన్స్ బిల్లులను క్యాటరింగ్ కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడం, ఫలితంగా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సదరు కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన ఫుడ్ మెటీరియల్ సప్లయ్ చేయలేకపోతున్నారు.అవసరమైన వంట గ్యాస్ అరువుపై లభించే అవకాశం లేనందున నెలనెలా తమ జీతం మొత్తం వంటగ్యాస్‌కొనుగోలు కోసం వెచ్చించాల్సి వస్తుంది. దీనికితోడు అంతర్గత తనిఖీ, నియంత్రణ లోపాలు, ఆకస్మిక పర్యవేక్షణ అసలే లేకపోవడం, హాస్టళ్ల నిర్వహణ కోసం ప్రత్యేకంగా కేర్ టేకర్ల సర్వీసులు అందుబాటులో లేకపోవడంతోపాటు, ప్రతి విద్యాసంస్థలో వైద్యసదుపాయాలను అందించడం కోసం సింగిల్ ఏ.యన్.యమ్.ని కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమాకం చేసినప్పటికీ సదరు ఏ.యన్.యమ్ 24గంటలు వైద్య సేవలను అందించడం కష్టంగా మారడం. సర్కార్ దవాఖానల్లో రెసిడెన్షియల్ విద్యాసంస్థల, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన వైద్యసేవలతోపాటు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం.



వెరసి కర్ణుడిచావుకు వెయ్యి కారణాలన్నట్లు ఇటీవల రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో విద్యార్థుల అనారోగ్యాలకు, ఆకస్మిక మరణాలకు ఇవన్నీ కారణాలుగా అంగీకరించక తప్పదు. ఇటీవల రాష్ట్రంలో వివిధ సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో విద్యార్థులు అనారోగ్యానికి, అకాల మృత్యువాతపడుతుండడానికి కారణం ఆయా విద్యాసంస్థలలో హౌస్ మాస్టర్లు, ఎ.యన్ఎమ్‌లూ, ప్రిన్సిపాల్‌లూ, ప్రత్యేకాధికారులను బాధ్యులను చేస్తూ సదరు నేరాలకు శిక్షగా శాశ్వత ఉద్యోగులైతే గరిష్ఠంగా ఆరు నెలలపాటు విధుల నుండి సస్పెండ్ చేయడం, అదే కాంట్రాక్ట్ అధికారులైతే వారిని శాశ్వతంగా విధుల నుండి తొలగించడాన్ని ఒకే నేరానికి రెండు రకాల శిక్షలు విధిస్తున్న ప్రభుత్వ ద్వంద్వ వైఖరివల్ల అసలే ఉద్యోగ భద్రత కొరవడి, ప్రతియేటా తమతమ ఉద్యోగ సర్వీసుల రెన్యూవ్ అనివార్యమైన పరిస్థితులలో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా బతుకుతున్న సదరు ప్రత్యేక అధికారులూ, ఉద్యోగుల పాలిట వంద శాతం వివక్షగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. దీనికితోడు బాధిత కుటుంబాలకు జీవనాధారంగా ఆ కుటుంబాలలోని సభ్యులకొకరికి ప్రభుత్వ ఉద్యోగాల్ని కల్పించడంతోపాటు అవసరమైన తక్షణ ఆర్థిక సహాయాన్ని నష్టపరిహారం రూపంలో చెల్లించకపోవడం శోచనీయమే. వివిధ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తమ కుటుంబాల బాగోగులను చూసుకోవాల్సిన విద్యార్థుల్లో కొంతమంది విద్యార్థులు అనారోగ్యంతో అకాలమరణాల పాలవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ సందర్భంగా తమ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ఆయా కుల సంఘాల నాయకులూ, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులూ సైతంఆయా సంఘటనల్లో మరణిస్తున్న విద్యార్థుల మరణాలకు కారణంగా క్షేత్రస్థాయి అధికారులను బాధ్యులను చేస్తూ వారిని శిక్షించాల్సిందేనని గొంతెత్తుతుండడం అభినందనీయమే. ఈ నేపథ్యంలో ఒత్తిడికి లోనైన జిల్లాస్థాయి అధికారులు తక్షణ స్పందనగా సదరు వ్యవస్థ పనితీరుని లోతుగా విశ్లేషించి పైస్థాయిలో పనిచేస్తున్న అధికారుల లోపాలను పరిశీలించకుండా ఆ వ్యవస్థలో చివరిఅంచెలో ఉద్యోగులుగా కొనసాగుతున్న వారినే శిక్షించడం బాధాకరం. నిజానికి సదరు విద్యార్థుల దురదృష్టకర మరణాలకు కారణమవుతున్న ప్రభుత్వ విధానాల లోపాలను శాస్త్రీయంగా పరిశీలించాలి. అరకొర బడ్జెట్ కేటాయింపులూ అద్దెభవనాలలో అరకొర వసతులతో జీవనం విద్యాభ్యాసం, శాశ్వత ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, తాత్కాలిక ఉద్యోగులపై తీవ్రమైన ఒత్తిళ్లూ, హాస్టళ్లూ, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో శాశ్వత వైద్యవ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం లాంటి అనేక విషయాలపై పూర్తిచిత్తశుద్ధితో ముందుకు సాగని ప్రభుత్వాల వైఖరి వల్లే ఇలాంటి దురదృష్టకర మరణాలు జరుగుతున్నాయనే ప్రజాస్వామ్య వాదుల ఆవేదన ప్రశ్నించే గొంతుకలకు అర్థమైతే బాగుంటుందేమోననిపిస్తోంది. ప్రాణం విలువ వెలకట్టలేనిది. నేరస్తులకు శిక్ష పడాల్సిందే. వందమంది దోషులు తప్పించుకొన్నా పర్వాలేదు కాని ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడడానికి వీల్లేదనే భారత శిక్షాస్మృతి స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందే. కాని దశాబ్దాల తరబడి ఉద్యోగపరమైన అభద్రతా భావంతో కాంట్రాక్ట్ ఉద్యోగ విషవలయంలో విలవిల్లాడుతూసైతం ఎన్ని వ్యతిరేక పరిస్థితులు ఎదురైనా నెలల తరబడి జీతాలు లేకున్నా ఆరు నెలలుగా ఆఖరుకు పిల్లలకు ఫుడ్‌ప్రొక్యూర్‌మెంట్ లోపాల్ని సరిదిద్దడానికి అత్యవసర సరుకైన వంటగ్యాస్‌ని సమకూర్చడానికి నెలనెలా తమ జీతాలను ఖర్చుపెట్టాల్సివచ్చినా వెనుకంజ వేయకుండా వారి ఆకలిని తీరుస్తున్న ప్రత్యేక అధికారులు, ప్రిన్స్‌పాల్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి మరణాలకు ఎందుకు కారణమవుతారో అర్థంకావడం లేదు. నిజానికి సమగ్ర విచారణతో సమస్య మూలాలను శోధించకుండా అసలు వారునేరం చేసినారనే నిర్ధారణ జరగకుండానే ఏకపక్షంగా నిర్ణయంతో వారిని ఉద్యోగాలనుండి తొలగించడం ద్వారా దశాబ్దాల వారి త్యాగాలను విస్మరించినట్లవుతుంది. ఒక మరణానికి పరిష్కారంగా ఉద్యోగం నుండి తొలగించబడిన వారికుటుంబాలను వీధులపాలు చేసి మరిన్ని మరణాలకు దారితీసే విపత్కర పరిస్థితులను సృష్టించినట్లవుతుంది. ●

# భాషాపండితులకు ఏవీ పదోన్నతులు!

యాడవరం చంద్రకాంత్ గౌడ్

సుప్రీం కోర్టు తీర్పుప్రకారం పనికి తగిన వేతనం ఇవ్వాలి. కాని భాషా పండితులకు, పి.ఇ.టిలకు వర్తించలేదు. భాషా పండితులు, పిఇటిలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారు. మిగతా ఉద్యోగుల ముందు చులకనగా చూడబడుతున్నారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భాషా పండితులకు, పి.ఇ.టిలకు మూడు దశాబ్దాలుగా పదోన్నతులు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇది ముమ్మాటికీ పండితుల పట్ల సవతి ప్రేమ. భాషా పండితులకు గౌరవంగా పదోన్నతులు ఇస్తామని ప్రపంచ తెలుగు మహాసభల్లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ప్రపంచ తెలుగు ప్రతినిధుల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అయినప్పటికీ పదోన్నతులు రాలేదు. గ్రాడ్యుయేట్, టీచర్ల శాసనమండలి ఎన్నికల ముందు భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వనున్నట్లు హడావుడిగా రాష్ట్ర ప్రభుత్వం జి.వోలు విడుదల చేసింది. అన్ని ప్రముఖ పత్రికలలో భాషాపండితుల పదోన్నతులు అనే శీర్షికతో పతాక శీర్షికలతో వార్తలు ప్రచురింబపడ్డాయి. కాని అసలు విషయానికి వస్తే ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ శ్రమదోపిడీకి గురవుతున్నారు. భాషా పండితులుగా ఉద్యోగంలో చేరి భాషా పండితులుగా పదవీ విరమణ చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి తగిన వేతనం ఇవ్వాలి. కాని భాషాపండితులకు, పి.ఇ.టిలకు



ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారు. భాషా పండితుల దగ్గర చదువుకున్న వారు స్కూల్ అసిస్టెంట్లుగా, ప్రధానోపాధ్యాయులుగా, విద్యాశాఖ పర్యవేక్షణ అధికారులుగా వస్తున్న, భాషా పండితులకు మాత్రం పదోన్నతులు లేనేలేవు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం ఒక ఉద్యోగంలో చేరిన వారికి కనీసం మూడు పదోన్నతులు ఇవ్వాలి అని ఉంది. ఆచరణలో భాషా పండితుల విషయంలో ఒక్క పదోన్నతి రావడం లేదు. తెలంగాణ ప్రభుత్వం పదోన్నతులకు మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు తగ్గించి జీ.వో 10.11 విడుదల చేసింది. భాషా పండితులకు మూడు సంవత్సరాలు కాదు ముప్పై సంవత్సరాలు గడిచినా పదోన్నతులు రావడం లేదు. భాషా పండితుల జీతాలు స్కూల్ అసిస్టెంట్ జీతాలు దగ్గరలోనే ఉన్నాయి. ఆర్థికంగా కాకుండా ఆత్మగౌరవం కోసం పదోన్నతులు అడుగుతున్నారు. ఎస్జీటీలకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశాల్లో ఎస్జీటీలకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇస్తామని ప్రకటించారు. వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ మొదలు పెట్టాలి. ఉపాధ్యాయులకు పదోన్నతులు బదలీలు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా పదోన్నతులు, బదలీల కోసం ఎదురు చూస్తున్నారు. బదలీలు, పదోన్నతులకు మార్గదర్శకాలు విడుదల చేయాలి. భాషా పండితుల కల సాకారం చేయాలి.

# హింస-ప్రతిహింసల చట్రం దాటలేమా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గడ్‌లోని బీజాపూర్ జిల్లాలో రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. కొందరు గాయపడ్డారు. భద్రతా బలగాల గాలింపు సందర్భంగా హల్లూరు అడవుల్లో తారసపడిన సాయుధ మావోలకు జవాన్లకు మధ్య కాల్పు లు జరగ్గా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మరణించారు.ఇద్దరి శవాలను వారుతీసుకెళ్లారని, మిగిలిన నాలుగు మృతదేహాలను సంఘటనాస్థం నుంచి స్వాధీనం చేసుకున్నామని బస్తర్‌రేంజి ఐజి సుందర్ రాజన్ ఆ జిల్లా ఎస్పీ ఆంజనేయ వైష్ణవ్ తెలిపారు.ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం వారోత్సవాల పేర మవోలు అడవుల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకుని గాలింపు జరపగా ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నదని వారు వివరించారు. మృతుల్లో డివిజన్ కమిటీ సభ్యుడు మోహన్‌కడ్తి, తుట్వారా, ఎల్‌ఓసి సభ్యుడు రమేశ్, మహిళా మావోయిస్టు సుమిత్ర మృతదేహాలు లభ్యంకాగా మరోరెండు మృతదేహాలను సాయుధ మావోలు మోసుకువెళ్లారని చెప్పారు. మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. ఇదిఇలా ఉంటే గత నెల నవంబరు 21న సుకుమా జిల్లాలోని దబ్బకొంట పోలీసు బేస్ క్యాంప్‌పై మావోలు రాకెట్ లాంఛర్లతో భీకర దాడిచేశారు. తాము బేస్ క్యాంపుల ఏర్పాటుకు వ్యతిరేకమని పలు సందర్భాలలో వారు ప్రకటించారు. ఇటీవల జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కమాండర్లు వివిధ కమిటీల కీలక నాయకులు దర్శన్‌పెద్దా, జగేష్‌లు మరణించడంతో ఆగ్రహంతో మావోలు నవంబర్ 22న నారాయణపూర్, కాంకేర్, కొండగావ్ జిల్లాల బంద్‌కు పిలుపునిచ్చి మెరుపుదాడులకు దిగారు. రాకపోకలకు ఆటంకం కలిగిస్తూ పెద్ద చెట్లను నరికి రహదారులకు అడ్డంగా వేశారు.అంతేగాక ఓ ప్రైవేట్ బస్సు, ట్రాక్టర్, టిప్పర్, జెసిబీ ఇతర వాహనాలను దగ్ధం చేశారు. దీని కొనసాగింపుగా బేస్ క్యాంప్‌పై రాకెట్ లాంఛర్లతో దాడిచేసి బీభత్సంసృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లో వారం, పదిరోజుల వ్యవధిలోనే భారీ హింస- ప్రతిహింస స్పష్టంగా కనిపిస్తోంది.దశాబ్దాలుగా మావోయిస్టులు భద్రతా బలగాల మధ్య కొనసాగుతున్న ఈ హింసలో ఎందరో అసువులు బాశారు. మరెంతో ఆస్తినష్టం జరిగింది. ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. ఉద్రిక్త వాతావరణం,అలజడి-ఆందోళనల కారణంగా అభివృద్ధి స్తంభించిపోతోంది. దశాబ్దాలుగా ఇదే దృశ్యం పునరావృతమవుతూ ఉంది. దీనివల్ల ప్రతికూల పరిస్థితులే తప్ప సానుకూల స్థితిగతులు కానరావు. మరి ఏమిటి ప్రయోజనం? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. ఛత్తీస్‌గఢ్ నుంచి భద్రాది కొత్తగూడెం జిల్లాకు వలస వచ్చిన గుత్తికోయలు, మావోయిస్టుల భావజాలంతో ఎంతోకొంత ప్రభావితమైనవారు ఇటీవల చంద్రుగొండ అటవీ అధికారి శ్రీనివాసరావును దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణలోనూ హింస- ప్రతిహింస



పరంపర దశాబ్దాలుగా కొనసాగుతున్న విషయం విదితమే.ఎవరైనా దీన్ని ఎలా ఆహ్వానిస్తారు? ఓవైపు నింగిలోకి ప్రైవేట్ ఉపగ్రహాలను పంపుతూ ఉంటే, ఇలా హత్యలు, అత్యాధునిక ఆయుధాలతో దాడులు,రాకెట్ లాంఛర్లతో విరుచుకుపడడం, విధ్వంసాలకు తెగపడటం విడ్డూరంగా కనిపిస్తుంది. తమ రాజకీయ దృష్టికోణం, సిద్ధాంతం ఆధారంగానే పేదలకున్యాయం జరగాలని,వారికి రాజ్యాధికారం దక్కాలని ఈ పంథా ఎంచుకున్నామని మావోయిస్టులు హింసను ఎంత సమర్థించుకున్నా విశాలప్రజానీకం దాన్ని అంగీకరించే పరిస్థితి లేదు. ఆ విషయం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. మరి వారివాదన ఎలా ఆమోదనీయం. వర్తమానంలో హక్కులు, బాధ్యతలు, రాజ్యాంగం కల్పిస్తున్న రక్షణలు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్న సాధికారత చైతన్యం చుట్టూనే ప్రజలు పరిభ్రమిస్తున్నారు తప్ప అరణ్యాల వెంట ఆయుధాలు పట్టుకుని తిరగాలని భావించడం లేదు.ఆ మార్గానికి కాలం చెల్లిందని ప్రపంచ పరిణామాలు చాటి చెబుతున్నాయి. మావో ఆలోచన, ఆయన పంథా చైనాలోనే వీగిపోయింది. అక్కడ దశాబ్దాల క్రితమే వారి ప్రధాన నాయకులే ప్రపంచంతో కలిసి నడవడం ముఖ్యమని ప్రకటించి అంతవరకు తీవ్రంగా వ్యతిరేకించిన విధానాలను అక్కున చేర్చుకుని, శరవేగంగా అభివృద్ధి బాటపట్టారు, సాధించారు. ఆ దూకుడుకు ప్రపంచమే నిర్ఘాంతపోయింది. మరి భారత మావోయిస్టులు మాత్రం ఆ కీలక పరిణామాన్ని, మార్పును, సాంకేతిక సామాజిక రంగాల్లో చోటు చేసుకున్న విప్లవాత్మక, గుణాత్మక పద్ధతుల్ని పట్టించుకోకుండా ఇలా హింసావృత్తంలో చట్రంలో తిరుగుతూ, విధ్వంసాలకు పాల్పడుతూ పేదప్రజల సంక్షేమం, రాజ్యాధికారం గూర్చి మాట్లాడటం పరస్పర విరుద్ధఅంశం.వర్తమానంలో ప్రపంచమంతటా ప్రజాస్వామిక పవనాలు బలంగా వీస్తున్న విషయాన్ని వాస్తవాల్ని విస్మరించి వందేళ్ల క్రితపు మావో ప్రతిపాదనలను తలకెత్తుకోవడమంటే చదివేస్తే ఉన్న మతిపోయిందన్న చందంగాఉంది. భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఎన్నిక అనంతరం, ఆదివాసీల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి పెద్దపీటవేసిన,వేస్తున్న విషయం తెలిసిందే. ఆదివాసీల్లోనూ ఉత్సాహం, తెలివిడి,చైతన్యం పెరిగింది. ఈ విషయాన్ని అనేక సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచానికి తెలుస్తోంది.రాజ్యాధికారం వారిచేతికి వస్తేనే నిజమైన అభివృద్ధి జరుగుతుందనేది కేవలం నినాద ప్రాయమైనమాట. ఆధునిక యుగంలో వ్యక్తులు, సమూహాలు సంపూర్ణంగా వికాసం చెందాలంటే వారు సమకాలీన జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే అది సాధ్యమవుతుందని అనుభవం చెబుతోంది. ఆ రుజువులు అంతటా కనిపిస్తున్నాయి. దీన్ని విభేదించే నిపుణులు మేధావులు ఎవరూ లేరు. స్వప్రయోజనాలు ఆశించే వారు తప్ప!మరి ఈ మార్గాన్ని విద్య,విజ్ఞాన, చైతన్య అవగాహన మార్గాన్ని విస్మరించి తమ సౌకర్యార్థం ఆ పద్ధతిని తులనాడుతూ, అది పాలకులకు పనికొచ్చేదే తప్ప పాలితులకు కాదని కుతర్కంతో వాదనలతో ఇతరుల నోళ్లు మూయించే విధానం ఎంత కాలం మనగలుగుతుంది? భేషజాలకు పోకుండా కొంతమంది నాయకులకు విధేయతను ప్రకటించాలని, కొనసాగించాలని,నమ్మిన సిద్ధాంతం సతతం హరితమన్న సంకుచిత విశ్వాసం వల్ల ఒరిగేది శూన్యం. ఎప్పుడైనా ఎక్కడైనా ప్రజల సంక్షేమం, సాధికారత ముఖ్యం. ఆ జీవనాడి మావోయిజంలో లేదని దశాబ్దాలుగా పదే పదే రుజువవుతున్నా హింస- ప్రతిహింస చట్రంలోనే కూరుకుపోవడం, ఇరుక్కుపోవడం ఎవరికీ ఆమోదయోగ్యంకాదు. దాన్నుంచి బయటపడడమే శ్రేయస్కరం. ●

# రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ ఐక్యంగానే ఉంది

## భారత్ జోడోయాత్ర రాష్ట్రంలో విజయం సాధిస్తుంది



### కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్‌పైలట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఐక్యంగా ఉందని, భారత్ జోడో యాత్రను మిగతా రాష్ట్రాల్లో కన్నా ఎక్కువగా రాజస్థాన్‌లో విజయవంతం చేసేదిశగా దృష్టి పెడుతున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సచిన్‌పైలట్ ఆదివారం అన్నారు. పార్టీలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటల ప్రభావం భారత్ జోడో యాత్రపై పడుతుందన్న భయాందోళనలను ఆయన తోసిపుచ్చారు. పార్టీ అధిష్ఠానంతో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌కు విభేదాలున్నాయంటూ బిజెపి చిలువలు పలువలు చేస్తున్నదని పైలట్ దుయ్యబట్టారు. తమ పార్టీలో కుమ్ములాటల సంగతేమిటో కానీ, బిజెపిలో ముఖ్యమంత్రి పదవి కోసం కనీసం ఓ డజను మంది కాచుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపిలో అనైక్యత చాలా ఎక్కువని, అందువల్లనే గత నాలుగేళ్ల నుంచి ఆ పార్టీ వారు రాజస్థాన్‌లో సరైన ప్రతిపక్షంగా ఉండలేకపోయారని రాజస్థాన్‌లో భారత్ జోడో యాత్ర ప్రవేశించిన రోజు ఓ ఇంటర్వ్యూలో సచిన్‌పైలట్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. భారత్ జోడోయాత్ర స్థితి రాజస్థాన్‌లో ఎలా ఉండబోతున్నదని, అశోక్‌గెహ్లాట్ ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్టీపై చేసిన విమర్శల గురించి పైలట్ స్పందిస్తూ.. అటువంటి భయాందోళనలు అవసరమే లేదని మీడియాలో వచ్చిన కథనాలను తోసిపుచ్చారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విషయంలో పార్టీలో పూర్తిస్థాయిలో ఏకాభిప్రాయం ఉందని ఆయన అన్నారు. అలాగే యాత్ర విజయవంతం కావడానికి తామంతా శ్రమిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీలో వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యత లేదని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికే తామంతా కృషి చేస్తున్నామన్నారు. ఆ దిశగా రాహుల్‌గాంధీ యాత్ర పార్టీకి మరింత ప్రోత్సాహాన్ని, ఊతాన్ని ఇస్తుందని, రాష్ట్రంలో వచ్చే 12 నెలల కాలంలో ఎన్నికలు రాబోతున్నాయని రాజస్థాన్ మాజీ డిప్యూటీసిఎం సచిన్‌పైలట్ అన్నారు. గత వారం రోజులుగా జైపూర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి కెసి వేణుగోపాల్‌తో భారత్ జోడోయాత్రతోపాటు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించామని పైలట్ అన్నారు.
అలాగే అవసరమైన జనసమీకరణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఆ దృష్ట్యా.. రాష్ట్రంలో యాత్ర విజయవంతం విషయంలో ఎటువంటి భయానికి తావు లేదన్నారు.
ప్రజల్లో కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని, అలాగే మీడియాలో కథనాలు వండివారుస్తున్నారని, అంతే కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఐక్యంగా ఉందని, మిగతా రాష్ట్రాల్లో కన్నా రాజస్థాన్‌లో యాత్ర మరింత ఎక్కువగా సక్సెస్ అవుతుందని సచిన్‌పైలట్ స్పష్టం చేశారు. రాజస్థాన్‌లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చరిత్ర సృష్టిస్తుందని, అఖండ విజయం సాధిస్తుందని సచిన్‌పైలట్ ధీమా వ్యక్తం చేశారు.

# భారత్‌లో జి 20 సదస్సు నిర్వహణపై నేడు అఖిలపక్ష సమావేశం




### పార్టీల అధ్యక్షులను ఆహ్వానించిన కేంద్రం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 4 :** వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌లో జరిగే జి 20 సదస్సు నిర్వహణపై సోమవారం కేంద్ర ప్రభుత్వం అఃలపక్ష సమావేశం నిర్వహించనున్నది. ప్రధాని మోడీ హాజరయ్యే ఈ సమావేశానికి దాదాపు 40 పార్టీల అధ్యక్షులను పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ సమావేశానికి విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ కూడా హాజరు కానున్నారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన వ్యూహం, చర్చల విషయంలో అఃలపక్ష నేతల నుంచి కేంద్రం సూచనలు, సలహాలు స్వీకరించనున్నది. భారత్‌కు అధికారికంగా జి 20 అధ్యక్ష బాధ్యతలను ఈ ఏడాది డిసెంబర్ 1న అప్పగించారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జి 20 సదస్సు జరగనుంది. ఈలోగా దేశవ్యాప్తంగా ఈ సదస్సు విషయంలో 200 సమావేశాలను నిర్వహించనున్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తారు. ఢిల్లీలో జరిగే సదస్సుకు జి 20 సభ్య దేశాల అధినేతలు, ప్రతినిధులు రానున్నారు. అఃలపక్ష సదస్సుకు హాజరయ్యేందుకు తాను ఆదివారమే ఢిల్లీ చేరుకుంటున్నానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. తాను బెంగాల్ ముఖ్యమంత్రిగా కాకుండా, తృణమూల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా ఈ సమావేశంలో పాల్గొంటానని మమత తెలిపారు. జి 20 అనేది ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల ఉమ్మడి వేదిక. ఇందులో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, చైనా, ఫ్రాన్స్, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్,రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యుకె, అమెరికా, యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలుగా ఉన్నాయి.

# 65 కోట్లకు చేరువగా కరోనా బాధితులు

## 66.46 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, డిసెంబరు 4:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. రోజురోజుకూ కొత్తకేసులు నమోదవుతుండటమే ఇందుకు కారణం. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 64.98 కోట్లమందికిపైగా కరోనా బారినపడితే వారిలో 66.46 లక్షలమందిచనిపోయారు. మరో 37,081 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.61 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.92 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.64 లక్షలమంది చనిపోయారు. మరో 7689 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.65 లక్షలమందిచనిపోయారు. మరో 8724 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 14.99 లక్షలమందిచనిపోయారు. మరో 9516 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 76.30 లక్షలమందితో వైరస్ చెలగాటం ఆడుతోంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.53 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,90,728 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,121 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,35,292 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.31కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 22,359 మంది చనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,10,793 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి.

# రెండో దశలో విపక్షాలను తొక్కేస్తూ బిజెపి ప్రచారం

### ఓటర్ల జాబితాలో ఒక్కోపేజీకి ఒక్కో ఇన్‌ఛార్జి

### నియోజకవర్గానికి 300 వాట్సాప్‌గ్రూపులు



**అహ్మదాబాద్, డిసెంబరు 4:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల రెండోదశకుగాను బిజెపి అన్ని పార్టీలకంటే ప్రచారంలో అగ్రగామిగా నిలిచింది. బూత్‌స్థాయి నేతలను సమన్వయం చేయడంతోపాటు రెండో విడతకోసం సుమారు బూత్‌స్థాయినుంచి 300కుపైగా వాట్సాప్‌గ్రూపులు ఓటర్లను ప్రభావితంచేస్తూ ప్రచారంచేసాయి. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలకంటే బిజెపి ప్రచారంలో కొత్తకొత్త విధానాలతో ముందుకుదూసుకుపోయింది. బూత్‌మేనేజర్లస్థాయినుంచే ప్రచారాన్ని కట్టుదిట్టంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ, ఆప్ లీడర్ ఢిల్లీసిఎం అరవింద్‌కేజ్రీవాల్‌లు తుదివిడతప్రచారంలో అత్యంత బిజీగా గడిపారు. కాంగ్రెస్ మాత్రం తన తక్కువస్థాయి ప్రచారంతోనే ముగించిందని చెప్పాలి. బిజెపికి చెందిన 300 బూత్ వర్కర్లలో ఒకరైన రమేష్‌భాయ్ ఓటర్లకు పార్టీ రిస్ట్‌బ్యాండ్లను పంపిణీచేసారు. ఎన్నికల జాబితాలపై గదద్ద నిఘాను ఉంచుతూ ఎక్కడికక్కడ వ్యూహం అమలుచేసారు. దనిలిందా వాస్తవానికిముస్లింలు అత్యధికంగా నివసించే ప్రాంతం. కాంగ్రెస్‌కు మంచి పట్టున్న ప్రాంతం. అయితే క్షేత్రస్థాయిలో బిజెపిని ఎక్కడా కాంగ్రెస్ కట్టడిచేయలేకపోయింది. ఎన్నికల ఓటర్ల జాబితాలో ఒక్కోపేజీకి ఒక ఇన్‌ఛార్జిని ప్రకటించారు. పన్నాప్రముఖ్‌గా అక్కడ రమేష్‌భాయ్‌ని పిలుస్తారు. బిజెపి పన్నాకమిటీ ఒక్కొక్క కమిటీలోను 30 మంది ఓటర్లు వారి పరిధిలో కేటాయించారు. నావరకూ నాకు ఆరుగురు ఓటర్లు ఉన్నారని, ప్రతి బూత్‌కు పన్నాప్రముఖ్ ఉంటారని, ఆరు బూత్ వర్కర్లు ప్రతి ఎన్నికల పేజీ కమిటీలో ఉంటారని చెప్పారు. దనిలిందలో 14వేల మంది కార్యకర్తలు ఇదేవిధంగా పనిచేస్తున్నట్లుతెలిపారు. ఇంటింటికివెళ్లి ప్రచారంచేసి ఓటర్లను పోలింగ్‌రోజు కేంద్రాలకు తరలించడం వీరి బాధ్యత. బిజెపి కేంద్ర కార్యాలయంవద్ద జనసమూహాలతో అత్యంత రద్దీగా కనిపిస్తుంటే కాంగ్రెస్ కార్యాలయం వద్ద అసలు ఎలాంటి రద్దీకూడా కనిపించలేదు. కాంగ్రెస్ బూత్ అధ్యక్షుడు తమ పార్టీ ప్రచార సరళిని సమర్థించారు. మేం కూడా ్రచారంచేస్తున్నామని, అయితే మాసొంత విధానంలో వెళ్లామన్నారు. అందుకే ప్రధాని కాంగ్రెస్ నిశ్శబ్దప్రచారంచేస్తోందని చెప్పారని అదేచేస్తున్నట్లు బూత్ అధ్యక్షుడు తెలిపారు. సుమారు రెండువేలమంది కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్లను కలుసుకుంటున్నారని, అంతే కాకుండా లక్షలాది వర్కర్లను సైన్యం తరహాలో నియమించిందన్న వార్తలను కూడా ఆయన ఖండించారు. ఇక ఆప్ కార్యాలయంలో డజన్లకొద్దీ బూత్ వర్కర్లు కనిపించారు. వీరంతా బిజెపి లేదా కాంగ్రెస్‌లనుంచి వచ్చినవారే. ప్రజలకు ప్రత్యామ్నాయం అవసరమని తాము ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఉచితాలపై వివరణ ఇచ్చామని విద్యుత్ బిల్లులు, వాటర్ బిల్లు, మహిళలఖాతాల్లో నగదుజమ వంటివి చూపించినట్లు తెలిపారు. సోషల్‌మీడియాలోకూడా బిజెపి ప్రత్యర్థులకంటే ముందంజలో ఉంది. 300కిపైగా వాట్సాప్‌గ్రూపులను సృష్టించింది. ప్రతినియోజకవర్గంలోను భారీ సంఖ్యలో వాట్సాప్‌గ్రూప్‌లు ఏర్పాటుచేసి విస్తృత ప్రచారంచేసింది. అదే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలు నియోజకవర్గానికి 20చొప్పున ఏర్పాటుచేసాయి. వాట్సాప్‌గ్రూపుల్లో వందలాదిగా బిజెపి బూత్ వర్కర్లు ఓటర్లకు అనునిత్యం తమతమ పార్టీ ప్రణాళికలపై చెపుతూ వచ్చారు. పాకిస్థాన్‌నుంచి యాంటిసిక్కు దాడులు, కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ప్రచారంకొనసాగించారు.

# మహిళామార్చ్‌తో ప్రియాంక ఇక నేరుగా ఎంట్రీ!

### జోడోయాత్ర ముగింపుతోనే మహిళా మార్చ్ షురూ



**న్యూఢిల్లీ,డిసెంబరు 4:** ఇక కాంగ్రెస్ ప్రత్యక్షరాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్రతో మంచి బిజీగా పార్టీ కార్యక్రమాల్లోకొనసాగుతున్న తరుణంలో రాహుల్‌సోదరి ప్రియాంక కూడా పార్టీకోసం ఇక ప్రజల్లోకిరావాలనినిర్ణయించుకున్నారు. వాస్తవానికి ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలసమయంనుంచీ పార్టీకోసం క్రియాశీలకంగా మారిన ప్రియాంక ఇపుడు 2024 ఎన్నికలే లక్ష్యంగా కొత్తనిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం అన్ని రాష్ట్రాల్లోను పాదయాత్రకు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ముహూర్తం నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కన్యాకుమారిలోప్రారంబించి కాశ్మీర్‌వరకూ వెళుతున్న యాత్ర ఏడు రాష్ట్రాల్లో పూర్తిచేసారు. మద్యప్రదేశ్‌లో ప్రస్తుతం కొనసాగుతోంది. రాహుల్ యాత్రకు అన్ని రాష్ట్రాలనుంచి మంచి స్పందన ఉంది. రాహుల్ యాత్రలో పార్టీ కీలకనేతలు కూడా పాల్గొంటున్నారు. ఇప్పటికే సోనియా గాంధీతోపాటు ప్రియాంకసైతం తన సోదరుడి యాత్రలోపాల్గొని సంఘీభావంప్రకటించారు. ఇక ఇప్పుడు తన సోదరుడి పాదయాత్రముగుస్తూనే తాను కూడా యాత్రచేయాలనినిర్ణయించారు. వచ్చే ఏడాది రెండునెలలపాటు పార్టీపరంగాప్రియాంక మహిళామార్చ్‌ను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. జనవరి 26 నుంచి మార్చి 26వరకూ పాదయాత్ర కొనసాగుతుందని అన్ని రాష్ట్రాలరాజధానుల్లోను ఇదిజరుగుతుందని ఆయన వివరించారు. కాగా రాహుల్ భారత్‌జోడో యాత్ర ముగింపురోజునే ప్రియాంక మహిళామార్చ్ ప్రారంభం కానుంది. ఈనెల 7వ తేదీనుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలకు రాహుల్ గైర్హాజరుకానున్నారు. పార్టీ అధ్యక్షపదవిసైతం కాదనుకున్న రాహుల్‌ప్రస్తుతం ఈ జోడోయాత్రపైనే ఫోకస్‌పెట్టారు. ప్రియాంక ఈ యాత్ర తర్వాత తెలంగాణప్రాంత పార్టీ వ్యవహారాలపై ఫోకస్‌పెడతారని సమాచారం.

# ఒకే వ్యక్తిని పెళ్లాడిన కవలలు!

### మహారాష్ట్రలో విచిత్ర వివాహంపై ఆశ్చర్యం

**సోలాపూర్(మహారాష్ట్ర), డిసెంబరు 4:** మహారాష్ట్రకు చెందిన ఇద్దరు ఐటి నిపుణులు అందులోనూ కవలలుగా పుట్టిన ఇద్దరు యువతులు ఒకే వ్యక్తిని వివాహం చేసుకోవడం ఆప్రాంతంలో ఆశ్చర్యానికి గురిచేసింది. శుక్రవారం మల్షిరాస్ తహసీల్‌లోజరిగిన ఈ వివాహానికి సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఐపిసి సెక్షన్ 494 కింద పోలీసులు కూడా వారిపై కేసులునమోదుచేసారు. అక్లుజ్‌పోలీస్‌స్టేషన్‌కు అందిన ఫిర్యాదుమేరకు వీరిపై కేసులునమోదయ్యాయి. జీవితకాలంలో భర్త లేదా భార్య బతికుండగానే మళ్లీపెళ్లి సెక్షన్‌ను వీరికి వర్తింపచేసారు. ఫిర్యాదుప్రకారం 36 ఏళ్ల వ్యక్తి కవలసోదరీలను పెళ్లిచేసుకున్నట్లు ఉంది. వీరిద్దరూ కూడా ఐటి రంగంలో పనిచేస్తున్నవారు కావడం విశేషం. పెళ్లికుమార్తెలకుటుంబాలు, పెళ్లికుమారుడి కుటుంబం కూడా ఈ విచిత్ర వివాహానికి అంగీకరించారు. ఈ బాలికలు వారి తల్లితోకలిసి ఉంటున్నారు. వారి తండ్రి కొన్నిరోజులక్రితమే కన్నుమూసినట్లు కూడా తేలింది. తన తల్లికి భారం కాకూడదని భావించారో ఏమోకానీ ఇద్దరూ కూడా ఒక్కరినే పెళ్లిచేసుకోవాలనినిర్ణయించుకని 36 యేళ్లున్న వారు ఒకేవ్యక్తిని పెళ్లాడారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,392

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,392 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,235 మంది కోలుకోగా 4529 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,628కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,937కి చేరగా,79,87,202 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,571కి చేరింది.అందులో 67,53,453 మంది కోలుకున్నారు.71,500మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,362కి చేరింది.అందులో 40,29,425మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,186కి చేరింది.అందులో 35,55,994 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# గ్యాంగ్‌స్టర్ హత్యకేసులో ఐదుగురు నిందితులు పట్టివేత

**సికార్,(రాజస్థాన్),డిసెంబరు 4:** గ్యాంగ్‌స్టర్ రాజుథేట్ హత్యకు సంబంధించిన కేసులో పోలీసులు 24 గంటల్లోనే ఐదుగురుసభ్యులను అరెస్టుచేసారు. రాజుతోపాటు మరో వ్యక్తి ఈ ప్రత్యర్థి గ్యాంగ్‌జరిపిన కాల్పుల్లో చనిపోయిన సంగతి తెలిసిందే. నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో వారు కాల్పులుజరిపారు. ఎదురుకాల్పులు జరపగడంతో వారిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. థెట్ అప్పటికే ఒక వాంటెడ్ గ్యాంగ్‌స్టర్. చనిపోయినవారిలో తన కుమార్తెను కలిసేందుకు వెళుతున్న తారాచంద్ కద్వాసారాకూడా కాల్పులకు చనిపోయాడు. కాల్పుల్లోబుల్లెట్లు ఆతనికి కూడా తగలడంతో ఆయన కూడా చనిపోయాడు. నిందితులు రాజుథేట్‌వైపు కాల్పులుజరుఇపారు. ఆతడితోపాటు రాజు సన్నిహితుడేమోనని భావించి అమాయక పౌరునిపైనా కాల్పులకు తెగబడ్డారు. కద్వాసారా కారు తాళాలు లాక్కుని అక్కడినుంచి పారిపోయారు. థేట్ గ్యాంగ్‌స్టర్‌గా ఇపుడు 30 క్రిమినల్‌కేసులు ఎదుర్కొంటున్నాడు. మరోక్రిమినల్ ఆనంద్‌పాల్‌సింగ్‌తో ఎప్పుడూ శతృత్వం నడుస్తోంది. సింగ్‌పోలీస్ కాల్పుల్లో2017 జూన్‌లో చనిపోయాడు. ప్రస్తుతం రాజు బెయిల్‌పై విడుదలయి విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. రాజకీయాల్లోకి రావాలని చూస్తున్న తరుణంలోనే ఆతన్ని మాటువేసి కాల్పులుజరిపి హతమార్చారు. డిజిపి ఉమేష్‌మిశ్రా మాట్లాడుతూ పోలీసులు సికార్ నివాసితులు మనిష్‌జాట్, విక్రమ్ గుర్జార్, హర్యానాకుచెందిన సతీష్‌కుమార్; జతిన్ మేఘ్‌వాల్,నివీన్ మేఘ్‌వాల్‌లను అరెస్టుచేసినట్లు తెలిపారు.ఆయుధాలతోపాటే ఐదుగురు నిందితులను ఈకేసుకు సంబంధించి అరెస్టుచేసినట్లు సిఎం గెహ్లోత్‌కూడా తెలిపారు. నిందితులకు సత్వరమే కఠినశిక్షలుపడేవిధంగా విచారణ వేగవంతంచేయాలనికోరారు. తేట్ చనిపోయిన వెంటనే మరో వ్యక్తి రోహిత్ గోదారా అనేవ్యక్తి తనకుతాను లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌సభ్యుడిగా పేర్కొంటూ ఈ హత్యకు తామే బాధ్యులమని చెప్పాడు. ఆనంద్‌పాల్‌సింగ్, బల్బీర్ బనుడా హత్యలకు ప్రతీకారంగానే ఈ హత్యలుచేసినట్లు తెలిపారు. ఆనంద్‌పాల్‌సింగ్ గ్యాంగ్ సభ్యుడయిన బానుడాను బికనీరుజైలులోనే 2014 జులైలో హతమార్చారు. ఈ హత్యవెనుక రాజు హస్తం ఉందని అందరూ భావించారు. ఆ తర్వాత గోదారా మరో ఫేస్‌బుక్‌పోస్టును వదుదలచేసారు. తమకు రాజుథేట్‌తోనే ప్రతీకారమని, అమాయక పౌరుడు కద్వాసారా చనిపోవడం దురదృష్టకరమని, ఆయన కుటుంబానికి క్షమాపణలు చెప్పాడు.నాగౌర్‌ప్రాంతానికి చెందిన రైతు కావడంతో ఆయన కులస్తులు, రైతు కులానికి మొత్తం క్షమాపణలుచెప్పాడు. కద్వాసారా కుటుంబాన్ని ప్రతి అంశంలోను అండగా ఉంటానని ప్రకటించారు. సిసిటివి ఫుటేజిలో కనిపిస్తున్న దానిప్రనకారంచూస్తే ఐదుగురు మనుషులు రాజుతో కలిసి ఆయన ఇంటివద్దగేటుబయట నిలుచున్నారు. ఒక ట్రాక్టర్ ట్రాలీతోసహా ఇంటిముందుకు వచ్చిన ఆగగానే హంతకులు రాజుకు గురిపెట్టి కాల్పులుజరిపారు. ట్రాక్టర్‌డ్రైవర్‌కూడా ఈ హత్యలోపాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరో విడియోక్లిప్‌లో నిందితులు హత్యానంతరం వెళ్లిపోతున్నట్లు కనిపించింది.

# పివోకెపై భారత్ కలలు కంటోంది.. పాక్ ఆర్మీ చీఫ్

**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న భారత్ కల ఎప్పటికీ కలగానే మిగిలిపోతుందని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ సయ్యద్ అసీం మునీర్ పేర్కొన్నారు. ఇటీవలే ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన మునీర్ పివోకెలో పర్యటించారు. ఈ సందర్భంగా లైన్ ఆఫ్ కంట్రోల్ దగ్గర పరిస్థితులను పర్యవేక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పాక్ భూబాగంలో ఒక్క ఇంచు జాగాను కూడా వదులుకోబోమని స్పష్టం చేశారు. మాతృభూమిని కాపాడుకోవడానికి పాక్ సైనికులు ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటారని వివ రించారు. శత్రువుకు ధీటుగా జవాబు చెబుతారని మునీర్ పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ వ్యవహారంపై భారత ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల మీడియాతో మాట్లాడారు. పివోకెను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలిస్తే వెంటనే అమలు చేయడానికి భారత సైన్యం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ స్పందించారు. తమ దేశ భూభాగాన్ని కాపాడుకోవడం పాక్ సైనికులకు తెలుసని చెప్పారు.






# నిరసనలతో దిగివచ్చిన ఇరాన్ పెద్దలు

### నైతిక పోలీస్ విభాగాన్ని రద్దు చేసిన ఇరాన్

### వెల్లడించిన అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ మోంతజేరి

**టెహ్రాన్, డిసెంబరు 4:** రెండు నెలలకు పైగా కొనసాగుతున్న హిజాబ్ ఆందోళనల క్రమంలో ఇరాన్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. అమీని మృతికి కారణమైందని ఆరోపణలు ఉన్న నైతిక పోలీసు విభాగాన్ని రద్దు చేసింది. నైతిక పోలీసు విభాగానికి న్యాయవ్యవస్థతో సంబంధం లేదు. దాన్ని రద్దు చేశాం అని దేశ అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ మోంతజేరి ప్రకటించినట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. హిజాబ్ చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఉందా? అనే అంశంపై పార్లమెంటు, న్యాయవ్యవస్థలు కలిసి సమాలోచనలు జరుపుతున్నాయంటూ అటార్నీ జనరల్ వెల్లడించిన మరుసటి రోజే ఈ ప్రకటన వచ్చింది. ఈ యేడాది సెప్టెంబరులో అమీని అనే యువతి హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంపై అక్కడి నైతిక విభాగం పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి ఆమె మరణించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో అమీని మృతిపై సెప్టెంబరు 17న నిరసనలు మొదలయ్యాయి. క్రమంగా ఉధృతంగా మారి రాజధాని టెహ్రాన్‌తో సహా దేశవ్యాప్తంగా అనేక చోట్లకు వ్యాపించాయి. రెండు నెలలకు పైగా ఇప్పటికీ ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. మరోవైపు స్థానిక భద్రతా బలగాలు ఈ నిరసనలను కర్కశంగా అణచివేస్తోన్నయన్న విమర్శలు వస్తున్నాయి. ఇరాన్‌లో షరియా చట్టం ప్రకారం ఏడేళ్లు దాటిన బాలికలు, మహిళలు తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలి. తమ జుట్టును పూర్తిగా కప్పి ఉంచేలా హిజాబ్ ధరించాలి. హిజాబ్ చట్టాన్ని ఉల్లంఘించే మహిళలను అరెస్టు చేసేందుకు కూడా వీలు కల్పించారు. ఆ చట్టం అమలును పర్యవేక్షించేందుకు 2005లో నైతిక పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఇరాన్‌లో ఒక ప్రత్యేక పోలీసు విభాగం.



# ఉత్తరాఖండ్: అంకిత హత్యకేసులో నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్షలు

**డెహ్రాడూన్, డిసెంబరు 4:** ఉత్తరాఖండ్‌లో రిసార్టు రిసెప్షనిస్టు అంకితా భండారి హత్యకేసు ఆరాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రధాన నిందితుడు రిసార్టు యజమాని పులకిత్‌ఆర్య భారతీయ జనతాపార్టీ నాయకుడు వినోద్ ఆర్యకుమారుడు కావడంతో రాజకీయ దుమారం కూడా రేగింది. ఈకేసులో పులకిత్‌సహా ముగ్గురునిందితులకు నార్కోపరీక్షలను చేస్తున్నారు. ఈ కేసులో పులకిత్ ఆర్యతోపాటు ఆతని స్నేహితులు సౌరభ్ భాస్కర్, అంకిత్ గుప్తాను పోలీసులు అరెస్టుచేసారు. ప్రధాన అభియోగాలు ఎదుర్కొంటున్న ఈముగ్గురికీ నార్కో అనాలిసిస్ పరీక్షలునిర్వహించాలని దర్యాప్తు బృందం కోర్టులో దరఖాస్తుచేసింది. కోర్టునుంచి అనుమతి వచ్చిన వెంటనే వీరికి పరీక్షలునిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. నార్కో పరీక్షల అనంతరమే దర్యాప్తు బృందం కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేయనుంది. సాక్ష్యాధారాలను పటిష్ఠంచేసేందుకు నిందితులను కఠినంగా శిక్షించేందుకు నార్కోపరీక్షలుచేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిషికేష్ సమీపంలోని పులకిత్ ఆర్య నడుపుతున్న రిసార్టులో రిసెప్షనిస్టుగాపనిచేస్తున్న 19 ఏళ్ల అంకిత భండారి సెప్టెంబరు 18న అదృశ్యం అయింది. వ్యభిచారం చేయడానికి నిరాకరించడంతో అంకితాను హత్యచేసి తొలుత ఆమె తప్పిపోయిందంటూ పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేసారు. సెప్టెంబరు 24న అంకిత మృతదేహం లభించింది. ఈకేసులో పులకిత్‌పేరు రావడంతో ఆతని తండ్రి వినోద్ ఆర్యను బిజెపినుంచి బహిష్కరించారు. ఆ రిసార్టునుకూడా అధికారులు అక్రమకట్టంగా ప్రకటించి కూల్చివేసారు.

# దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నా విదేశీ టీకాల అనుమతికి జిన్‌పింగ్ నో



**బీజింగ్, డిసెంబరు4:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మొండిపట్టుదల ఆ దేశ ప్రజల ప్రాణాలమీదకి తెస్తోంది. దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. లాక్‌డౌన్‌లు, ఆంక్షలు ఎత్తివేయాలంటూ దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తు తున్నాయి. అధ్యక్ష పదవి నుంచి జిన్‌పింగ్ తప్పుకోవాలంటూ ప్రజలు గొంతెత్తుతున్నారు. ప్రజలు ఇలా రోడ్డెక్కడం కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వానికే కాక, జిన్‌పింగ్‌కు వ్యక్తిగతంగానూ ప్రభావం చూపే అవకాశం ఉంది. దేశంలో పరిస్థితి ఇలా ఉంటే కరోనాపై సమర్థంగా పనిచేసే పాశ్చాత్య టీకాలను అంగీకరించే విషయంలో జిన్‌పింగ్ మొండిగా వ్యవహరిస్తున్నారని నేషనల్ ఇంటెలిజెన్స్ అమెరికా డైరెక్టర్ అవ్రిల్ హైన్స్ అన్నారు. దేశంలో కరోనా కేసులు ఆల్‌టైం హైకి చేరుకుంటున్నాయి. జీరో కొవిడ్ విధానాన్ని అనుసరిస్తున్న చైనాలో ఇది ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమైంది. లాక్‌డౌన్‌లు, ఆంక్షలు ప్రజల్లో అశాంతిని రేకెత్తించాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో లాక్‌డౌన్, పరీక్షల నిబంధనలను సడలించారు.

5-12Pg7exHMNWJQE:Layout 1 12/5/22 12:34 AM Page 1



# ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాల మేళవింపు శివానందరాజయోగం



శివానందరాజయోగం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** సద్గురు శ్రీకందుకూరి శివానందమూర్తి భగవానుల జీవితమే ఒక రాజయోగ సందేశంగా పేర్కొంటూ శ్రీగురుధామ్‌లో జరిగిన ప్రవచనాల సారంగా వెలువడిన శ్రీశివానందరాజయోగ గ్రంథాన్ని ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు ఆవిష్కరించారు.

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలో శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో ఆదివారం ఈకార్యక్రమం జరిగింది. శుక్రవారం నుండి ఆదివారం వరకు నిర్వహించిన సద్గురు జన్మతిథి, జన్మనక్షత్ర కార్యక్రమాల్లో భాగంగా తన ప్రవచనాల సారంగా గురుతత్వ విశిష్టతలను, శివానంద సద్గురువుల మహోన్నత మార్గనిర్దేశం, దేశభక్తి, దైవభక్తి మేళవిస్తూ సద్గురుమూర్తి చేసిన బోధనలు భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈసందర్భంగా వెంకటరమణ వివరించారు. ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాల మేళవిస్తూ ప్రపంచానికి వినూత్నమైన సందేశాన్ని అందించిన భగవాన్ శ్రీశివానందమూర్తి జీవితాన్ని ఒక రాజయోగ సందేశంగా విశ్లేషిస్తూ శ్రీశివానందరాజయోగం పేరుతో ఈగ్రంథాన్ని వెలువరించినట్లు వెంకటరమణ పేర్కొన్నారు.

కాగా మూడు రోజుల క్రతువుల్లో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు, పుష్పార్చనలు, శాంతిహోమం, పూర్ణాహుతి, పల్లకీసేవ, భక్తులకు ప్రసాద వినియోగ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.



దుర్గామల్లేశ్వరాలయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ

# ఇంద్రకీలాద్రిలో 7న కలశజ్యోతి ఉత్సవము

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 2022 భవానీ దీక్షలను పురస్కరించుకొని మార్గశిర పౌర్ణమి బుదవారము అనగా ఈ నెల 7వ తేదీన కలశజ్యోతి ఉత్సవములో శ్రీ అమ్మవారి రథము అధికారికంగా సత్యనారాయణపురంలోని శ్రీ శృంగేరి శారదా పీఠ మహా సంస్థాన పరిపాలితమైన శ్రీ శివరామకృష్ణ క్షేత్రములో పూజా కైంకర్యముల నిర్వాహణ అనంతరము సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి ఊర్వశి సెంటర్, శైలజా థియేటర్, అలంకార్ థియేటర్, ఏలూరు రోడ్డు, స్వర్ణాప్యాలెస్, మమతా హోటల్, పోలీస్ కంట్రోల్ రూమ్, ప్లై ఓవర్, వినాయక గుడి, రథం సెంటర్, కనకదుర్గా నగర్, శ్రీ మల్లిఖార్జున మహా మండపం ప్రక్కన గల పాత మెట్ల మార్గము మీదుగా కొండపైకి చేరును. తదుపరి భవానీభక్తులు తీసుకు వచ్చిన జ్యోతులను కనకదుర్గానగర్ నందు దేవస్థానం సిబ్బందిచే స్వీకరించబడును. కలశజ్యోతి కార్యక్రమములో భవానీ భక్తులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ఆలయ ఇవో దర్బముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఆదివారంఆలయ వేదార్చకులు రాహు కాలములో రాహుకేతు పూజలు, సూర్యారాధన నిర్వహించారు.

- శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ రాగా, వారికి ఆలయ మర్యాదలతో స్వాగతించి,

దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# సీమ మీదుగా షోలాపూర్, తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లురైల్వే, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, షోలాపూర్-తిరుపతి-షోలాపూర్‌ల మధ్య పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 01437 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15, 16 తేదీల్లో గురువారం రాత్రి 9:40 గంటలకు షోలాపూర్ నుంచి బయల్దేరి శుక్రవారం రాత్రి 7:45 గంటలకు తిరుతపి చేరుకుంటుంది. తిరుపతి ప్రయాణంలో తిరుపతి నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్01438 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈనెల 16, 17 తేదీల్లో శుక్రవారం రాత్రి 9:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి శనివారం రాత్రి 7:10 గంటలకు షోలాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు, ఖుర్దువాడి, బర్సి, ఉస్మానాబాద్, లాతూరు, లాతూరురోడ్డు, ఉద్గీర్, బీదర్, హుమ్నాబాద్, గుల్బర్గా, వాడి, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుతకల్లు, గుత్తా, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల ఆఖరు వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జాల్నా నుంచి తిరుపతికు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్07414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 11, 18, 25, జనవరి 01 తేది వరకు పొడిగించారు. అలాగే తిరుపతి నుంచి జాల్నాకు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07314 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 06, 13, 20, 27 వరకు పొడిగించారు. అలాగే జాల్నా నుంచి చాప్రాకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07651 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07, 14, 21, 28 తేదీల్లోను, తిరుగుప్రయాణంలో ఛాప్రా నుంచి జాల్నాకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07652 త్ర్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 09, 16, 23, 30 తేదీల వరకు పొడిగించారు.

# మళ్లీ రానుంది వైఎస్సార్సీ ప్రభుత్వమే

## - డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు



విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జయహో బిసి' మహాసభ ఏర్పాట్లను పరిశీలించి మంత్రులతో చర్చిస్తున్న డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వమే ఏర్పడబోతోందని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలరావు జోస్యం చెప్పారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈనెల 7న వైకాపా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నే జయహో బిసి వెనుకబడిన కులాలే వెన్నెముక' మహా సభ ఏర్పాట్లను ఆదివారం డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు, తన సహచర మంత్రులతోకలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశం కోసం రాష్ట్రంలోని బిసిలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. జయహో బిసి సభకు సంబంధించి 26 జిల్లాల్లోని ప్రతి బిసి సోదరుడికి ఆహ్వానం పంపినట్టు తెలిపారు. బిసిల సంక్షేమంపై ప్రతిప్రక్షనేతగా ఉన్నపుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరులో డిక్లరేషన్ ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సింహభాగం బిసిలకే దక్కుతోందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ బిసిలకు రాజకీయంగా ఇలాంటి స్థానాన్ని కల్పించలేదన్నారు. రాష్ట్రంలో బిసిలకు సిఎం జగన్ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. కాగా జయహో బిసి సభలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

# వ్యవసాయరంగంలో పలు సంస్కరణలు

## ఉచిత విద్యుత్తు విధానం నిరాటంకంగా అమలు: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగానికి రాష్ట్రంలో బలమైన ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శకి ్తవంతం కావాలన్నారు.రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్,యాంత్రీకరణంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపటి ్టన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ ౦ైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా .10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడ దన్నారు.ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్లు బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు..గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామని ప్రకటించి అందుకు విరుద్దంగా వ్యవహరించిందన్నారు.రైతు అవసరాలకు ఏనాడు స క్రమంగా విదు ్యత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో ్ల విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్ళి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు.గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స ్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత ్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంత రాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు ఉచిత సరఫరా,మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగ దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మోగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక,ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు..క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ్ల ఉచిత విద్యుత్తు.మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు.మీటర్లు ్ల ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల ్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చు నన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుం దన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.

# నేడు కర్నూలులో 'సీమ గర్జన'

≫ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి జన సమీకరణ చేసి సభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు. ఈ సభ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రతిపక్షాల నుంచి సరైన సమాధానం నిర్ణయాలురాకుంటే, మరో ఏర్పాటు వాదానికి మూలకారకులవుతారు అంటూ మేధావులు రైతు ప్రజా సంఘాలు హెచ్చరించాయి. కేవలం న్యాయ రాజధానిని రాయలసీమకు ఇవ్వడానికి కూడా మనసొప్పని వారు, రేపు గొంతు తడుపుకోవడానికి కాసిన్ని నీళ్లు పోస్తారా.. ? అనే ఆందోళనలో సీమ వాసులు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల సుప్రీం కోర్టు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకోవడంతోపాటు సీమవాసుల్లో అభివృద్ధిపై ఆశలు చిగురింప చేసిందని చెప్పాలి. అత్యున్నత న్యాస్థానం కూడా శ్రీభాగ్, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ కమిటీల స్ఫూర్తినే చెప్పిన తరుణంలో, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను, సుప్రీం కోర్టు తీర్పును పరిగణలోకి తీసుకుని సాధ్యమైనంత తొందరగా సాంకేతిక, న్యాయ సంబంధ సమస్యలు రాకుండా మరింత సమగ్రంగా అన్ని ప్రాంతాల ప్రయోజనాలు నెరవేరే విధంగా కొత్తగా అభివృద్ధి వికేంద్రీకరణ బిల్లును అసెంబ్లీలో వెంటనే ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా బిల్లులో న్యాయ రాజధానిని కర్నూలులో ఏర్పాటు చేసి, హైకోర్టును భవిష్యత్తులో బెంచులుగా విభజించాలని భావిస్తున్నట్లే, రాయలసీమలోనూ మినీ సెక్రెటేరియట్, ఒక సెషన్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిచాలని డిమాండ్ చేస్తున్నారు.

.ఇవి మరికొన్ని డిమాండ్లు.. :

పరిపాలన రాజధానిగా విశాఖపట్నం ఏర్పాటు చేయాలి, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు బందేల్‌ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి, విభజన చట్టంలో పేర్కొన్న హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ, వెలుగొండ తదితర కరువు పీడిత ప్రాజెక్టులు పూర్తి చేసి నికర జలాలు కేటాయించాలి, తుంగభద్ర సమాంతర కాలువ, గుండ్రేవుల, వేదవతి, సిద్దేశ్వరం-ఆలుగు, సాంప్రదాయ నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి, కృష్ణా యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలి, గుంతకల్లులో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలి, ఎయిమ్స్, అగ్రికల్చర్ యూనివర్సిటీలను రాయలసీమలో నెలకొల్పాలి, రాయలసీమ ప్రాంత సమస్యలు, సాంస్కృతిక అధ్యయనానికి ప్రత్యేక సంస్థలను నెలకొల్పాలి, కడప ఉక్కుకర్మాగారం నిర్మాణం పూర్తి చేయాలి, విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసే చర్యలను ఉపయోగించుకోవాలి, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ సంవృద్ధిగా నిధులు కేటాయించి, వెంటనే అభివృద్ధి చర్యలు తీసుకోవాలి, నిధులు,నియామకాలు మూడు ప్రాంతాలకు ఏక కాలంలో సమానంగా పంచాలి, ఉత్తరాంధ్ర, ప్రకారం , నెల్లూరు,పల్నాడు తదతర వెనుకబడిన ప్రాంతాల సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, ఈ డిమాండ్లతో నేడు జరుగుతున్న సీమ గర్జన భారీ బహిరంగ సభకు లక్షలాది మంది తరలిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# దూరవిద్య వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ రాంరెడ్డికి నివాళులు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** దేశంలోనే మొట్టమొదట దూర విద్యను ప్రవేశపెట్టిన ఘనత ప్రొఫెసర్ రాంరెడ్డికి దక్కిందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎవిఎన్ రెడ్డి కొనియాడారు. దూరవిద్య పితామహుడిగా పేరొందిన ప్రొఫెసర్ జి రాంరెడ్డి 93వ జయంతిని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ 93వ జయంతి సందర్భంగా యూనివర్సిటీ క్యాంపస్‌లో రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. 1980లో దూర విద్యను ప్రారంభించాలని ఆలోచన చేయడమే కాకుండా.. దానిని అమలు చేయించేలా ప్రభుత్వాలను ఒప్పించి దూరవిద్యను సామాన్యులకు అందు బాటులోకి తీసుకొచ్చిన ఘనత ఆయనదేనని జయంతి సందర్భంగా ప్రొఫె సర్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇఎంఆర్ఆర్‌సి డైరెక్టర్ ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాస్, విద్యార్థి సేవల విభాగం డీన్ డాక్టర్ బానోత్ లాల్, పరీ క్షల నియంత్రణ అధికారి డాక్టర్ పరాంకుశం వెంకటరమణ పలు విభాగాల అధిపతులతోపాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. యూని వర్సిటీలో ఉన్న అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరై ప్రొఫెసర్ జి రాంరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

# ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ బాల స్విమ్మర్లు ఎంపిక



పోటీల్లో ప్రతిభ ప్రదర్శించి ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు తనుష్క, చరణ్‌తేజ.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ఆదివారం జరిగిన స్విమ్మి ంగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈతల పోటీల్లో ప్రతిభ ప్రదర్శించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ ్స అసోసియేషన్ బాల స్విమ్మర్లు తనుష్క, చరణ్‌తేజ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు అసోసియేషన్ మేనేజర్ అన్నంనేని కళ్యాణ్, కోచ్ పొట్టాబత్తిన సందీప్ తెలిపారు. విజయవాడలోని సర్ విజ్జ స్విమ్మింగ్‌పూల్‌లో 1, 2, 3 గ్రూపుల్లో 10 నుండి 17 సంవత్సరాల వయసుగల బాల, బాలికలకు నిర్వహించిన ఈ ఈతల పోటీల్లో టిఎం చరణ్‌తేజ, డి రమోమన సఫీరా, ఏ తనిష్క, బి భవ్య సాయిశ్రీ పాల్గొన్నారు. వీరిలో చరణ్‌తేజ, తనుష్క ఈనెల 10, 11 తేదీల్లో ఏలూరులో జరిగే 7వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రతినిధులు వివరించారు. ఈపోటీల్లో విజయం సాధించిన వారు త్రివేంద్రంలో జరిగే ఆల్ ఇండియా పోటీలకు అర్హత పొందు తారని పేర్కొన్నారు. ప్రతిభ ప్రదర్శించి ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన బాలలను డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురం గారావు-లక్ష్మి ్మ, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, పలువురు సీనియర్ స్విమ్మర్లు అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో అధికార మార్పిడి ఖాయం

## కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే



కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరలిమికొట్టి ఇక్కడ బిజెపి పార్టీ అధికారంలో రావడం ఖాయమని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళాభవన్‌లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'బహుజన రాజ్యాధికార చైతన్య సభ' రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రజా యుద్దనౌక గద్దర్, ఆర్‌పిఐ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్, రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు ఎ.శివరాజ్, రవికుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలు స్నేహలత, రోజారాణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికార టిఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా మహిళలకు భద్రత కరువైందని, అత్యాచారాలు పెరిగిపోయాయని, అర్హులైన పేదలకు, ప్రధానంగా దళితులకు సహాయ సహకారాలను అందడం లేదని అన్నారు. 2023 నాటికి రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీని రాష్ట్రంలోని గ్రామగ్రామాన విస్తరించడానికి కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పనిచేయాలని ఆయనపిలుపునిచ్చారు. రేపు రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా అధికారమార్పిడి జరిగేంతవరకు విశ్రమించకూడదన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కల్పించిన హక్కులు, అధికారాలను అర్హులైన వారికి అందించే విధంగా తన శాఖ పక్షాన కృషి చేస్తున్నామని అన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలో అన్నివర్గాలవారు సంతోషంగా ఉన్నారని అన్నారు.

# పాలమూరు జిల్లాలో పచ్చి అబద్ధాలు మాట్లాడిన కెసిఆర్

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** వాల్మీకి బోయాలకు ఎస్టీలో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన అని చెప్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్, కేంద్రానికి పంపిన తీర్మానం పత్రాన్ని విడుదల చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ డిమాండ్ చేశారు. ఆదివారం పాలమూరు జిల్లాకు వచ్చిన ప్రసంగించిన ముఖ్యమంత్రి అన్ని పచ్చి అబద్ధాలు మాట్లాడారని డికె అరుణ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటనపై ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎనిమిదిన్నర ఏళ్లు గడుస్తున్నా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న విషయం మరిచిన కెసిఆర్, ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కమీషన్లకు అలవాటు పడి లక్షల కోట్లు పందికొక్కులా మెక్కారన్నారు. కృష్ణా జలాల విషయంలో ఏపి ముఖ్యమంత్రితో లాలూచి పడి తెలంగాణ వాటాను అమ్ముకున్నారని డికె అరుణ ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేని కెసిఆర్, కేంద్రం అడ్డంకులు పెడుతుందని చెప్పి, బిజెపి జాతీయ నాయకత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రికి కేవలం తన కుటుంబ సభ్యులను అవినీతి కేసుల నుంచి ఎలా తప్పించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదని, అవినీతికి ప్పాలడితే సొంత బిడ్డను కూడా విడిచి పెట్టానని స్వయంగా అసెంబ్లీ సాక్షిగా చెప్పిన కెసిఆర్ తన కూతురి విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు.

పాలమూరు జిల్లాలో వలసలు లేవని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మంత్రి మల్లారెడ్డి గురించి కెసిఆర్ ఎంతో గర్వంగా పాలమూరు సభలో మాట్లాడటం పట్టి చూస్తే, ముఖ్యమంత్రి టిఆర్ఎస్ నాయకులను అవినీతికి ప్రోత్సాహిస్తున్నారని స్పష్టంగా అర్ధమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్‌బిఐ నికర లాభం రూ.13,265 కోట్లు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** దేశంలో తొలిసారిగా ఏ బ్యాంకు నమోదు చేయనటువంటి అత్యధిక లాభాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నమోదు చేసింది. ఎస్‌బిఐ ఇటీవల త్రైమాసిక ఫలితాల్లో ఎన్నడూ లేనంత లాభాలను సంపాదించింది. మొత్తం నికర లాభం 13,265 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత ఏడాదితో దీన్ని పోల్చి చూస్తే 74 శాతం ఎక్కువ కావడం విశేషం.

ఈ మేరకు దీనికి సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ దినేష్‌ఖరా మీడియాతో మాట్లాడుతూ భారత్ ఇప్పటికే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినందున 2027 నాటికి, పరిమాణం పరంగా దేవం మూడవ అతి పెద్దదిగా ఉంటుందన్నారు. ఇదే సమయంలో స్టేట్ బ్యాంక్ భారత ఆర్థిక వ్యవస్థక ఉప్రాక్సీ అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌లో 47 కోట్ల మంది ఖాతాదారుల ప్రోత్సహం తమకు ఉందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఖాతాదారుల ఎంపికలను పరిగణలోకి తీసుకుని ప్రతీ ఇంటికి బ్యాంక్ సేవలు వెళ్లాల్సి న అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. ఖాతాదారులకు అందించే సేవలను మరింత మెరుగుపర్చాలని, ఈ నేపధ్యంలోనే ఎస్‌బిఐ నిరంతర సేవలు అందించేందుకు డిజిటల్ మోడ్‌కు వెళుతోందని చెప్పారు. ఇందులో భాగంగానే యానో వంటి యాప్ సులభమైన సేవలను అందించడంలో సహాయపడిందని తెలిపారు. తమ బ్యాంకు ఆర్థిక పనితీరు పట్ల పలువురు విశ్లేషకులు, ఆర్థిక వేత్తలు, బ్రోకింగ్ హౌస్‌లు ప్రశంసిస్తున్నట్లు చెప్పారు.



## మంత్రి విడదల రజినిని మర్యాదపూర్వకంగా కలిసిన కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ, విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజినిని ఆదివారం సర్క్యూట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కలిసి శాలువాతో పూలబొకేతోను ఘనంగా సత్కరించారు.



## చంద్రబాబు బీసీలను మోసం చేశాడు

### ఎంపి విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం

తెలుగుదేశం హయాంలో చంద్రబాబు బీసీలను మోసం చేశాడని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు బీసీల తోకలు కత్తిరిస్తానంటూ అపహాస్యం చేసి, ఇప్పుడు బీసీల ఓట్ల కోసం రోడ్ల మీద తిరుగుతున్నాడని అన్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీని నమ్మే పరిస్థితి లేదని, చంద్రబాబు కోసం బలహీనవర్గాల వారు మరోసారి బలిపశువులు కాలేరని అన్నారు. చంద్రబాబు 40 ఏళ్ళ రాజకీయ చరిత్రలో కేవలం ఇద్దరు బీసీలనే రాజ్యసభకు పంపారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ళలో ఐదుగురు బీసీలను రాజ్యసభ సభ్యులుగా చేశారని మిగతా11లో

# గగుర్పాటు...మహా అద్భుతం...




















### ఆకట్టుకున్న నేవీ డే విన్యాసం జనసంద్రమైన సాగరతీరం - రాష్ట్రపతి ముర్ము సాక్షిగా నేవీ ఉత్సవాలు- దేశ ప్రథమపౌరురాలికి ఘన స్వాగతం పలికిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపి గవర్నర్ హరిచందన్, మంత్రి గుడివాడ అమర్‌నాథ్

9లో









## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన మంత్రి అమర్నాథ్

అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ సముద్ర తీరంలో ఆదివారం జరిగిన నేవీ డేలో పాల్గొనేందుకు వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదాలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఘన స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం మిగతా11లో

## విశాఖలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన నగర మేయర్

ప్రభాతవార్త, విశాఖపట్నం

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విశాఖలో నేవీ డే పర్యటనలో భాగంగా ఆమె ఆదివారం నేవీ ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి విశాఖ చేరుకున్న సందర్భంగా మహా విశాఖపట్నం నగం పాలక సంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారి విశాఖ విమానాశ్రయంలోని ఐఎన్ఎస్ డేగ వద్ద ఘన స్వాగతం పలికారు. విశాఖ విమానాశ్రయంలో నగర మిగతా11లో



### ఆశీలుమెట్ట ఫ్లైఓవర్ వద్ద...

## కారు ఆపి అభివాదం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### ఆనందం వ్యక్తంచేసిన జనం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

దేశానికే రాష్ట్రపతి.. ఆ హోదాలో వచ్చారంటే.. ఆ వ్యక్తిని చూసేందుకు పోటీపడుతుంటారు. అదీ కూడా రాష్ట్రపతి మహిళ కావడం మరో ఆసక్తి.. ఎలాగైనా ఆమెను చూడాలని పోటీపడుతుం డడటం ఆదివారం రాత్రి మిగతా11లో





రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం విశాఖపట్నం చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. నేవీ డే వేడుకల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా రాష్ట్రపతికి ఐఎన్ఎస్ డేగాలో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్నాథ్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

(ప్రభాతవార్త, విశాఖపట్నం)




## జగనన్న బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నబాబు రాజు



అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం మల్లవరం గ్రామంలో మండల పరిషత్ నిధులు 3 లక్షల రూపాయలతో జగనన్న బస్ షెల్టర్‌ను నిర్మించారు. ఆదివారం బస్ షెల్టర్‌ను యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ (తేజ) చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ నేపధ్యంలో కన్నబాబురాజు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఎండకు, వేడికి, వర్షానికి నీడ వుండాలని సదుద్దేశ్యంతో యలమంచిలి కన్నబాబు రాజు ఈ షెల్టర్‌ను నిర్మించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండల ప్రజా ప్రతినిధులు నాయకులు మల్లవరం గ్రామపెద్దలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 7న జరిగే జయహో బీసీ వెనుకబడిన కులాలే వెన్నెముక మహాసభ

### - సహచర నాయకులతో పర్యవేక్షణ- ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు





11లో

# బీసీ మహాసభ విజయవంతం చేయాలి

## నగర బీసీ అధ్యక్షురాలు సత్యాల సాగరిక



ఆరిలోవ, డిసెంబర్ 4, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ జయహో బీసీ మహాసభ బీసీ అనే ప్రతి ఒక్కరు, మరియు విశాఖపట్నం జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని నగర బీసీ అధ్యక్షురాలు సత్యాల సాగరిక పిలుపునిచ్చారు. ఈమేరకు బీసీ కార్యాలయంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 7వ తేదీన జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ జనరల్ సెక్రటరీ సత్యాల వెంకట్, బీసీ వార్డు అధ్యక్షులు, సీనియర్ బీసీ మహిళా నాయకులు, మజ్జి జ్యోతి, బంగారమ్మ భవాని, యశోధ, 21వ వార్డు మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణ చట్టాల అమల్లో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఎక్కడ

## ఐద్వా ఆల్ ఇండియా ఉపాధ్యక్షురాలు ఎస్ పుణ్యవతి

అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త





మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన చట్టాలను అమలుచేయడంలో పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఐద్వా ఆల్ ఇండియా ఉపాధ్యక్షురాలు ఎస్ పుణ్యవతి ఆరోపించారు. ఆదివారం మండలంలోని సున్నంవారి గూడెం మల్లు స్వరాజ్యంనగర్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా తొలి మహాసభ జరిగింది. ఈ సభకు పుణ్యవతిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభ ప్రాంగణానికి చుక్కమ్మ ఐద్వా జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్తూపం వద్ద రాజ్యలక్ష్మి నివాళి అర్పించారు. సభా ప్రాంగణం వద్ద సున్నం రాజ్యయ్య సతీమణి చుక్కమ్మ ఐద్వా జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా హక్కుల సాధన కోసం కొరవని స్ఫూర్తి దాతలు మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ, పాయం సీతమ్మల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జరిగిన మహాసభలో వక్తలు మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. మహిళా సమస్యలపై చేపటినవల్సిన పోరాటాలు, ఉద్యమాలపై సభలో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం మహిళా నాయకురాలు మచ్చపాటి రేణుక, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు ఇసంపల్లి పద్మ, మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు ముర్రం రంగమ్మ, వీకర్ పురం, ఎంపిపి కారం లక్ష్మి కుంజా రాధ, సున్నం పార్వతి, సున్నం నాగమ్మ, సోయం వీరమ్మ, జ్యోతి అమ్మాజీ, పెట్టి లక్ష్మి, నాగమణి, కారం బుచ్చెమ్మ, పూనం సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై కమిషనర్‌కు వినతి

సింహాచలం ప్రభాతవార్త



స్థానిక 98వ వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహం జీవీఎంసీ కమిషనర్‌కు వార్డులో పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. షిఫ్‌యార్డ్ లేఅవుట్ 250 మీటర్లు మంచి నీటిపైపు లైను ఏర్పాటుకు, అడవివరం ప్రాంతంలో 1000 లీటర్లు వాటర్ ట్యాంకు ఏర్పాటుకు, అడివివరం ఎస్టీర్ స్వర్గ శ్రమంతి వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరణగాను, శనివారం కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పంచార్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరించొద్దు

## వారపుసంతలో గిరిజనులకు కొయ్యూరు సిఐ, ఎస్ఐల హితబోధ

కొయ్యూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త





ఏజెన్సీ అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరించ వద్దంటూ గిరిజనులను ఉద్దేశించి కొయ్యూరు సిఐ ఎ.స్వామి నాయుడు, ఎస్ఐ రాజారావు కోరారు. ఆదివారం మండలంలోని బాలరేవుల రోడ్డులో సిఐ,ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి వాహనతనిఖీలు నిర్వహించారు. అటుపై రాజేంద్రపాలెం వారపుసంతలో గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టులకు సహకరించడం అంటే మన అభివృద్ధిని మనం దూరంచేసుకున్నట్లేనన్నారు. మావోయిస్టుల కల్లబొల్లికబుర్లు నమ్మితే ఒరిగేదేమీలేదని, జీవితాలను ఛిద్రం చేసుకోవడం జరుగుతుందని హితవు పలికారు. మావోయిస్టుల వల్ల ఏజెన్సీలో రోడ్లు,సెల్‌టవర్లు నిర్మాణాలు ఆగిపోతాయన్నారు. సంఘవిద్రోహశక్తులైన మావోయిస్టులకు గిరిజనులు దూరంగా ఉన్నప్పుడే ఏజెన్సీలో ప్రశాంతత,అభివృద్ధి రెండూ ఉంటాయని సిఐ,ఎస్ఐలు వివరించారు. కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బందితోపాటు వివిధగ్రామాలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

# కష్టంలో కనికరించడం.. ఆపదలో ఆదుకోవడం

## మానవత్వం చాటుకుంటున్న 'అల్లూరి యువగిరిజన సేవాసంఘం'

కొయ్యూరు, డిసెంబర్4, ప్రభాతవార్త



ఎదుటవారు కష్టంలో ఉన్నారని తెలిస్తేచాలు కనికరించి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం..ఆ 'అల్లూరి యువగిరిజనసేవాసంఘం' సభ్యులకు అలవాటుగా మారిపోయింది. ఇప్పటికే ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించిన సంఘ సభ్యులు మరోసారి ఆరోగ్యపరంగా ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకుని మానవత్వం చాటుకున్నారు. మండలంలోని గదబపాలెం పంచాయితీ, మల్లవరంలో ఓ కుటుంబం ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందిపడుతుండటాన్ని గుర్తించిన సేవాసంఘసభ్యులు ఆదివారం ఎవరికితోచిన సాయం వారు అందించి ఆదుకున్నారు. ఈ సంధర్భంగా సంఘఅధ్యక్షులు టి.మల్లేసు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎంతోసంతృప్తినిస్తుందన్నారు. ఇప్పటికే సేవాకార్యక్రమాలద్వారా అనేకమందిని ఆదుకున్నామని, అలాగే రక్తదానశిబిరాలు నిర్వహించి ప్రాణాపాయంలో ఉన్నవారికి ప్రాణదానం చేసేందుకు సంఘసభ్యుల మంతా చొరవచూపిస్తున్నామన్నారు. వచ్చేనెలలో మరలా రక్తదానశిబిరం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘప్రధానకార్యదర్శి పి.సన్యాసిరావు, ట్రెజరర్ పి.చిట్టయ్య, ఉపాధ్యక్షులు పి.నూకరాజు, ఎన్.చెల్లయ్య, టి.యువీ, కె.పొల్లయ్య, కె.నాగరాజు, అచ్చిరాజు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పాడేరులో ఉత్సాహంగా జరుగుతున్న సిఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్

పాడేరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త





రాష్ట్ర క్రీడా మంత్రి సూచనలు మేరకు ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సిఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ పాడేరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహిస్తున్నామని అల్లూరి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా రెండవ రోజు(ఆదివారం) జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో వాలీబాల్,కబడ్డీ,క్రికెట్ పోటీలు నిర్వహించారు.వాలీబాల్ పురుషుల విభాగంలో





మొదటి స్థానం అరకు నియోజకవర్గ జట్టు,రెండవ స్థానం రంపచోడవరం నియోజకవర్గం జట్టు గెలుపొందగా మహిళల వాలీబాల్‌లో మొదటి స్థానం పాడేరు నియోజకవర్గ జట్టు ,రెండవ స్థానం అరకు నియోజకవర్గం జట్టు విజయం సాధించగా కబడ్డీ పురుషులు విభాగంలో మొదటి స్థానం రంపచోడవరం,రెండవ స్థానం అరకు నియోజకవర్గం జట్టు గెలుపొందగా కబడ్డీ మహిళా విభాగంలో మొదటి స్థానం అరకు నియోజకవర్గం జట్టు,రెండవ స్థానం రంపచోడవరం జట్టు గెలుపొందగా క్రికెట్ పురుషుల విభాగంలో మొదటి స్థానం అరకు జట్టు కాగా రెండవ స్థానం రంపచోడవరం నియోజ వర్గం జట్టు గెలుపొందారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్‌మోహన్‌రావు తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో ప్రధమ బహుమతి పొందిన వారు జోనల్ స్థాయికి అర్హులని ఆయన తెలిపారు.ఈ క్రీడా పోటీల్లో పిడిలు,పిఇటిలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# హద్దు మీరితే.. తాట తీస్తాం...!

## - సత్ప్రవర్తనతో మెలగండి - రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

ప్రశాంత విశాఖలో హత్యలు, గ్యాంగ్ వార్‌లు, అలజడలు చేస్తూ రెచ్చిపోతున్న రౌడీలపై పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఎక్కడైనా రౌడీ కార్యకలాపాలు జరిగినట్టు తెలిస్తే ఉపేక్షించకుండా రౌడీషీటర్స్, రౌడీ మూకలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే యాక్టివ్‌గా ఉన్న రౌడీ షీటర్లపై నిఘా పెట్టి వాఇలో కొందరికి నగర బహిష్కరణ విధించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా రౌడీ షీటర్లలో మార్పు తెచ్చేందుకు అలాగే వారి కార్యకలాపాలు తెలుసుకొనేందుకు ప్రతీ వారం కౌన్సెలింగ్ నిర్వహిస్తూ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని రౌడీషీటర్లు, పాత నేరస్తులు, చెడు నడత కలిగినవారిని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా సీపీ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఆదివారం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ ద్వారకా, హార్బర్ సబ్ డివిజన్ల పరిధిలో అన్నీ పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లకు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని నేర సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. రోజువారీ పనులు ముగించుకున్న తర్వాత నేరుగా ఇంటికి చేరుకోవాలని అనవసరంగా రోడ్లపైన తిరగవద్దన్నారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్టు ఫిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాత్రిపూట పెట్రో, బ్లూకోట్స్ పోలీసులు, రౌడీషీటర్లు నివసించే ప్రాంతాల్లో నిఘా పెట్టారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. రౌడీషీటర్లు, క్షణికావేశంలో చేసిన తప్పుడు సత్ప్రవర్తనతో సరిదిద్దుకొని నేర కార్యకలాపాలు మానేసి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

# జయహో బీసీ మహాసభను జయప్రదం చేయండి




చోడవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గోవాడలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏడవ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగబోయే జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే జయహో బీసీ మహాసభలో బీసీలు అందరూ పాల్గొని సభను వియవంతం చేయాలని అలాగే రాష్ట్రం నలుమూలల నుంచి 84288మంది హాజరవుతున్నారని తెలిపారు. 182 మంది బీసీ నాయకులు ముఖ్యమంత్రితో పాటు స్టేజ్‌పై ఆసీనులై బీసీ నాయకులు 16మంది వక్తలు బీసీలనుద్దేధించి మాట్లాడారని తెలియజేశారు. జెడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచ్‌లు వార్డుమెంబర్లు అనుబంధ సంస్థల ప్రజాప్రతినిధులు బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలిపారు. బీసీలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలు కాబోయే విధి విధానాలను వక్తలు మాట్లాడాతారని అలాగే బీసీలనుద్దేశించి జగన్మోహన్‌రెడ్డి గంటసేపు ప్రసంగింస్తారన్నారు. ఏడోవ తేదీ ఉదయం 9గంటల సభ ప్రాంగణమునకు చేరుకోవాలని ఆల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజన కార్యక్రమం కూడా వచ్చిన ప్రతి ఒక్కరికి ఏర్పాట్లు చేశామని అందరూ జయహో బీసీ మహాసభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఏడువాక సత్యారావు, బొడ్డేడ సూర్యనారాయణ, మల్ల శ్రీనివాస్, పల్లా నరసింగరావు, శ్రీరామ్మూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీఓఏ జనరల్ సెక్రటరీ ఏకగ్రీవం

అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త





ఇటీవల జరిగిన కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్నికల్లో కె రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బ్యాంకింగ్ రంగంలో రెండో అతి పెద్ద ట్రేడ్ యూనియన్‌కి మళ్ళీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వంగా ఉందన్నారు. ఈ బాధ్యతని ఆఫీసర్స్ అభివృద్ధి కోసం మరియు కెనరా బ్యాంకు నంబర వన్ స్థాయికి చేరుకకునేలా కృషి చేశామన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు ప్రకటించి వారికి అభినందనలు తెలియజేశారు. లండన్‌లో జరిగింది ది బ్యాంకర్ వారి ప్రపంచ బ్యాంకింగ్ శిఖరాగ్రసమావేశంలో భారత దేశం నుంచి బ్యాంకు ఆఫ్ ది ఇయర్ 2022గా ఎం డి అండ్ సీఈఓ ఎల్‌వి ప్రభాకర్ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కెనరా బ్యాంకు సాధిస్తున్న విజయాల్లో తమ ఆఫీసర్స్ పాత్ర కీలకం అన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలు కె కె రాజుకి స్వయంగా విన్నవించారు. వారివద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలను దరఖాస్తులను తీసుకుని అధికారులతో మాట్లాడి కొనిన వెంటనే పరిస్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, బీసీ కమిషన్ మెంబర్ పక్కి దివాకర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు అల్లు శంకరరావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

పాయకరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ మేకలరేవు పుంతరోడ్డు దగ్గరనుంచి షుగర్ ఫ్యాక్టరీ మలాసా కాలువ వరకూ జగనన్న అభివృద్ధి పనులలో భాగంగా పంచాయితీ వార్డు సభ్యులు దేవువినోద్ పరిధిలో ఉన్న కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రక్రియలో భాగంగా ఆదివారం శంకుస్థాపన పనులు చేపట్టారు. సర్పంచ్ గారా ఉషశ్రీప్రసాద్, ఉపసర్పంచ్ జగతా భవానీశ్రీను, వార్డు సభ్యులు ధనిశెట్టిబాబి, ఎంఎస్ఎన్ మూర్తి, దాసరి శ్రీను, జగతా శ్రీను, తాటిపాక లోవరాజు, ముక్కుడు పల్లిదాసు, పిసూర్యనారాయణ, వైఎస్సార్‌సిపి మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, టీడీపీ సీనియర్ నాయకులు యాళ్ళ సన్యాసిరావు, యాళ్ళ వరహాలబాబు, జూరెడ్డిరమేష్, గొల్లపల్లినాగు, వికాశతరంగిణి చిక్కాలశ్రీను, అలాగే జనసేన నాయకులు ఆచంటిదొర, వెదుళ్ళ నానాజీ, డితులసి, గ్రామపెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనసేన నాయకులు గెడ్డం బుజ్జి కుమార్తె సాహిత నిశ్చితార్ధానికి హాజరైన మాజీ మంత్రి గంటా



పాయకరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మాజీమంత్రి టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం జనసేన నాయకులు గెడ్డం బుజ్జి కుమార్తె సాహిత నిశ్చితార్ధానికి విచ్చేశారు. పేటమండలం గుంటపల్లి గ్రామానికి చెందిన గెడ్డంబుజ్జి మూడవ కుమార్తె సాహితకు వివాహం ఇటీవల నిశ్చయమై ంది. ఇందులో భాగంగా ఆదివారం గెడ్డం బుజ్జి ఇంట్లో నిశ్చితార్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ నిశ్చితార్ధ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై గెడ్డం బుజ్జి కుమార్తె సాహితను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ తోట నగేష్, పలువురు నాయకులు హాజరై గెడ్డం బుజ్జి కుమార్తెను ఆశీర్వదించారు.

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు



అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

నగరంలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అమ్మవారికి ప్రతిరోజు క్షీరాభిషేక సేవ ఉదయం 8 గంటలకు నిర్వహించారు. ఈ పూజలో 18మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజా రుసుము రూ.1116/- శ్రీ అమ్మవారికి త్రికాల పంచా మృతాభిషేకం సేవలో 28మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ ఆసక్తి గల భక్తులు మార్గశిర గురువారంలో రూ.7500/- లక్ష్మివారం మినహా మిగతారోజులలో రూ.2500/- రూపాయలు గాను చెల్లించి పూజలో పాల్గొనవచ్చును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త రోడ్డు అకౌంట్ 060810011006691 ఐఎఫ్ఎస్‌కోడ్ యుబిఐఎన్ 0806081లో చెల్లించివచ్చును అని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసిన వారు మీ ట్రాన్సాక్షన్ వివరాలు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా,వాట్స్ ఆప్ ఫోన్ నెంబర్ 8985515989 మెయిల్ ఐడి డిసిఈఓఎస్‌కెఎంఎల్ యాడ్‌అట్‌దిరేట్‌ఆఫ్‌జీమెయిల్.కమ్ ద్వారా పంపవచ్చు, ప్రతి రోజు నిర్వహించు అన్నప్రసాదం కొత్త రోడ్డు శ్రీ జగన్నాధ స్వామి వారి దేవాలయం గుడిలో సుమారు 3వేల మందికి అన్నదానం చేయుట జరుగుతుందని, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించబడును అని, ప్రతీరోజు మార్గశిరమాసం పంచామృతాభిషేకం ప్రాత: కాల పూజ ఉదయం 5గంటల నుంచి 6గంటలవరకు మధ్యాహ్నం 11గంటల నుంచి 12.30నిమిషాలా వరకు సాయంత్రం 5.30నుంచి 7గంటల వరకు నిర్వహించబడును మార్గశిరమాసం బుధవారం రాత్రి 12గంటల నుంచి 2గంటల వరకు మరియు సాయంత్రం 5.30నుంచి 7గంటల వరకు పంచామృతాభిషేకం పూజలు నిర్వహించబడును, ఈ వేళలలో దర్శనములు నిలుపుదల చేయబడును అని దేవాలయం కార్యనిర్వహాణాధికారిణి కె శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

### శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి బంగారు నెక్లెస్ బహూకరణ

నెల్లూరు వాస్తవ్యూలు ఎం విశ్వనాధ్ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవార్కి 23 గ్రాముల 40 మిల్లి గ్రాములు బంగారు నెక్లెస్ ఆలయ కార్యనిర్వహాణాధికారిణి కె శిరీష,ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తల బి అనురాధ, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి రాంబాబు, పర్యవేక్షకులు ఎంవి రమణకి అందజేయడం జరిగింది. వీరికి శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం అందజేయడం జరిగింది.

# గగుర్పాటు... మహో అద్భుతం...

## ఆకట్టుకున్న నేవీ డే విన్యాసం







**జ్ఞానాపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త**

బీచ్ జనసంద్రమైంది. రక్షణదళ అద్భుత దృశ్యాల ఆవిష్కరణకు విశాఖ వేదికైంది. ఆకాశం నుంచి త్రివర్ణపతాక రెపరెపలతో భారతదేశ రాష్ట్రపతికి గౌరవ వందనాన్ని నేవీ అందజేసింది. గగనతలం నుంచి నేవీ సైనికులు నిర్వహించిన ఈ విన్యాసాన్ని ముర్ము ఆసక్తిగా తిలకించి త్రివర్ణపతాకానికి వందన స్వీకారాన్ని చేశారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము సాక్షిగా నేవీ తన ప్రతాభా పాటవాలు ప్రదర్శించారు. ఆదివారం



ఉప్పొంగిన జనసాగరంలో ముర్ము పాల్గొని నేవీ ప్రదర్శనను తిలకించారు. నౌకాదళ విన్యాసాలను ద్రౌపది ముర్ము తిలకించారు. రాష్ట్రపతికి రక్షణ సహాయ మంత్రి అజయ్‌భట్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపి గవర్నర్ హరిచందన్, నౌకాదళ చీఫ్ హరికుమార్, ఏపి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లు ఘనంగా స్వాగతం పలికారు. తూర్పు నావికాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన నేవీ దినోత్సవం అబ్బురపరిచింది. ఈ సందర్భంగా నేవీ రూపొందించిన ప్రత్యేక బ్రోచర్‌ను రాష్ట్రపతి ముర్ము ఆవిష్కరించారు. సిందువీర్ జలంతార్గామి ద్వారా నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్ రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. నేవీ విన్యాసాల్లో రాష్ట్ర మంత్రి విడుదల రజని, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌లు కూడా ముర్ముతో పాటు నేవీ ఉత్సవాలను తిలకించారు. ఉగ్రవాద నిరోధక విన్యాసాలు తూర్పు తీరంలో అత్యంత పటిష్టంగా నిర్వహించారు. క్లిష్టపరిస్థితిలో ఉగ్రవాదులపై భారత సైన్యం ఎలా స్పందిస్తుందన్న ప్రదర్శన ఉక్కిరిబిక్కిరి చేసింది. మూడు చేతక్ హెలికాప్టర్లు ఒకదానితో మరొకటి పోటీ పడేలా గగనతలంలో విహరిస్తూ దేశ త్రివర్ణపతాకంతో రాష్ట్రపతి ముందు నుంచి ప్రయాణించే సన్నివేశం ఎంతో ఆసక్తి రేకెత్తించింది. హెలికాప్టర్లు రింగుమని తిరుగుతూ ప్రదర్శికులు గుండెలదిరేలా చేయడం ఎంతో సుందరంగా ఉంది.

### బీచ్‌లో ఒక్కసారిగా బాంబుల మోత ...

ఎందుకో అనుకున్న క్షణకాలంలోనే రెప్పపాటు వేగంతో జెమిని బోట్లతో అత్యంత వేగంగా సముద్రతీరంలోకి చేసిన మెరైన్ కమోండోలు. ఉగ్రవాదులను మట్టుబెట్టే సన్నివేశాలు ఆహుతులు గగుర్పాటుకు గురయ్యేలా



మారింది. సముద్రం మధ్యలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ సహాయంతో ఎలా రక్షించాలో అనే ప్రదర్శన ఆకట్టుకుంది. సముద్రం మధ్యలో విగ్రమూకలు ఏర్పాటు చేసుకున్న ఆయిల్‌రిగ్స్‌ను ఎలా తుదముట్టించాలనేది కూడా గొప్పగా ఉంది. యుద్ధ ట్యాంకులతో సైనికులు సముద్రంలో నుంచి దూసుకురావడం గుండెలు అరచేతిలో పెట్టుకోవాల్సి వచ్చింది. నాలుగు శక్తివంతమైన యుద్ధ నౌకలు ఒక వరుసలో ఏర్పాటు చేసి వాటిని సముద్రం మధ్యలో నడిపించే సన్నివేశాన్ని ముర్ము ఎంతో ఆశక్తిగా తిలకించారు. బీచ్‌లో బీకరదాడులు జరుగుతున్నాయా అనే మాదిరిగా బాంబుల మోత వినబడటంతో బీచ్ దద్దరిల్లింది. సాగరతీరం జనసాంద్రమైంది. నేవీకి ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలు ఇలా అనేక ప్రదర్శనలు ఆహుతుల చప్పట్లతో మారుమ్రోగాయి. ముష్కరులు తీరాన్ని చేరితే ఎలా తుదముట్టించాలనే దానిని మన రక్షణదళం చేసి చూపించింది. ఏటా 1971 సంవత్సరంలో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన విజయంతో ఏటా నేవీ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో తూర్పు నావికాదళ అడ్డిరల్, వైస్ అడ్మిరల్స్, రియర్ అడ్మిరల్స్ ఇలా భారత నేవీకి చెందిన వేలాది మంది



ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరికి స్టేజి ఎడమవైపు సీట్లను ఏర్పాటు చేశారు. నేవీ విన్యాసాలు తిలకించేందుకు రాష్ట్రపతితో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రక్షణశాఖ సహాయ మంత్రి, ఏపి గవర్నర్ హరిచందన్, నౌకాదళ చీఫ్ హరికుమార్ తదిరులు




ఆశీనులయ్యారు. చీకటిపడే సరికి నడిసముద్రంలో ఏర్పాటు చేసిన యుద్ధ నౌకలు ఆకర్షితంగా కనిపించేందుకు విద్యుత్ దీపాలతో అలంకరించేలా చేసి కనువిందు చేశారు. ఆదివారం జరిగిన నేవీ దినోత్సవంలో చివరగా బ్యాండ్ ఆద్యాంతం అలరించింది. బ్యాండ్ అనంతరం నేవీ ఫ్లాగ్‌ను దించేసి నేవీ ఉత్సవాలను ముగించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి వుడాపార్కు వరకు బీచ్ జనసంద్రమైంది. ఇసుకవేస్తే రాలనంత జనంతో బీచ్ కిక్కిరిసింది. ఆదివారం సెలవు కూడా కలిసిరావడంతో జనాలు కిక్కిరిసి వచ్చేశారు. అందుకు తగ్గట్టుగానే నేవీ జిల్లా అధికారులైన కలెక్టర్ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఇతర ఉన్నతాధికారులు పటిష్టమైన భద్రతా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చేయడంలో సక్సస్ అయ్యారు. నేవీ ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం చేసిన కృషితో పాటు తూర్పు నౌకాదళం కూడా తనవంతుగా సహాయ, సహాకారాలు అందజేయడంతో నేవీ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి.







## భారత రాష్ట్రపతికి ఘన స్వాగతం















**ప్రభాతవార్త, విశాఖపట్నం**

రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం విశాఖపట్నం చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. నేవీ డే వేడుకల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా రాష్ట్రపతికి ఐఎన్ఎస్ డేగాలో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాప్ ఆడ్మిరల్ ఆర్. హరికుమార్, రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్నాథ్, విడదల రజనీ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎంపీ జీవీఎల్ నరసింహారావు, ఫైర్ సర్వీస్ డిజిపి ఎన్ సంజయ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సీపీ సిహెచ్ శ్రీకాంత్, జిల్లాపరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. రాష్ట్రపతితో పాలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేవీ డే వేడుల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం చేరుకున్నారు.



నేవీ డే వేడుకల్లో పాల్గొనేందుకు ఆదివారం విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా నేవీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.



## ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జయహో బీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



విజయవాడలో ఈనెల 7న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ–వెనుకబడిన కులాలే వెన్నెముక సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకులు లక్ష్మి వెంకటరావు రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, బీసీ కమిషన్ మెంబర్ పక్కి దివాకర్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్, బర్కత్‌అలీ, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర డైరెక్టర్లు, బీసీ నాయకులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహా ప్రారంభోత్సవం



**అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

అచ్చుతాపురం మండలం మల్లవరం గ్రామం ఎస్సీ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌లు చేతులమీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు ఎమ్మెల్యే కన్నబాబురాజు లక్ష రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, మల్లవరం గ్రామ ప్రజలు దళిత సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## గడప గడపలో ఆనందం

### -సీతానగరంలో మంత్రి అమర్నాథ్‌కు నీరాజనం
### -రోడ్ల విస్తరణ, కాలువల నిర్మాణానికి మంత్రి ఆదేశం

**అనకాపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



అనకాపల్లి మండలం సీతానగరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ పాల్గొన్నారు. ఎక్కడి వెళ్ళినా అక్కడి ప్రజలు మంత్రికి నీరాజనాలు పలికారు. దారి పొడవునా మహిళలు, చిన్నారులు, పూలవాన కురిపిస్తూ స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లబ్ది పత్రాలను మంత్రి అమర్నాధ్ అర్హులకు అందజేశారు. ప్రజలు తమ తమ సమస్యలను నేరుగా మంత్రి అమర్నాధ్‌కు తెలియజేసుకున్నారు. గ్రామంలో రోడ్ల విస్తరణ జరగకపోవడం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు. డ్రైనేజీ లేకపోడం వల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ రోడ్ల విస్తరణకు డ్రైనేజీల నిర్మాణానికి సత్వరం సర్వే చేయించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల



పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఎవరు కూడా ప్రజా సమస్యలు తెలుసుకుని ఈ విధంగా బయటికి రాలేదని ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని అమర్నాధ్ తెలిపారు. ప్రతీ శాసనసభ్యులు, మంత్రులు ప్రజలు అందుబాటులో వుంటూ వారి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన గంగుపాము ప్రసాద్‌కు 12 సంవత్సరాలు కిందట న్యూరో సర్జరీ జరిగింది. గత ఐదు సంవత్సరాల నుంచి నడవలేక మంచం పట్టాడు, తిరిగి కోలుకోవడానికి మరో ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పారని, దీనికి రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అతని కుటుంబ సభ్యులు మంత్రి అమర్నాధ్‌కు తెలిపారు. సంబందింత డాక్టర్ నుంచి స్పష్టమైన సమాచారం తెలుసుకొని వస్తే ప్రభుత్వపరంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఎన్ఆర్ఈజీఎస్ కింద పంట కాలవల తవ్వకాల పనులు చేపట్టాలని ఓ మహిళ మంత్రి అమర్నాధ్‌ను కోరారు. ఈ విషయం సంబందిత అధికారులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ గ్రామంలో 14.35 లక్షల రూపాయలతో నాడు–నేడు పదకం కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా 61 లక్షల రూపాయలతో ఫేస్ వన్ కింద అభివృద్ధి చేసిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఇదే పాఠశాల ఆవరణలో 34.90 లక్షల రూపాయలతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను మంత్రి అమర్నాధ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీ మహాసభకు కార్యాచరణ, బిసి మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయం, మర్రిపాలెం వుడా లేఅవుట్ నందు డిసెంబర్ 7వ తేదీన విజయవాడ నందు జరగు జయహో బీసీ మహాసభలో పాల్గొని జయప్రదం చేసి బీసీల ఐక్యతను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలు, లబ్దిని గురించి ప్రతిపక్ష పార్టీలకు కనువిప్పు కలిగేలా జయహో బీసీసభను విజయవంతం చేయాలని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. అనంతరం బెహరా భాస్కరరావు అధ్యక్షతన పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్లు, అధ్యక్షులు, బీసీ నాయకులు, అందరూ కలిసి జయహో బీసీ మహాసభ సంబందిత పోస్టర్ (బ్రోచర్) ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.



## కాఫీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి :సిఐటియు

### రోజు వారీ కూలి, పండ్లు రేట్లు పెంచాలి - లేనిచో కాఫీ పళ్ళు సేకరణ ఆపేస్తాం

**పాడేరు, డిసెంబర్4,ప్రభాతవార్త**



ఆదివారం కాఫీ కార్మికులతో మినుములూరు కాఫీ కాలనీలో సమావేశం నిర్వాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందరరావు మాట్లాడుతూ కాఫీ కార్మికులకు ప్రతి సంవత్సరం వీడిపి పాయింట్లు ప్రకారం పెంచవలసిన పండ్లు, అలాగే రోజువారీ కూలి రేట్లు కాఫీ పళ్ళు సేకరణ ముందుగానే పెంచవలసి ఉన్న పెంచలేదని అన్నారు. పెంచకపోవడంతో ఒక్కరోజు రూ.26 లు, అలాగే కేజీ పండ్ల సేకరణకు 1.50పైసలు నష్టపోతున్నాం అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాఫీ తోటలో పనిచేస్తున్న దినసరి స్థాయి సిబ్బంది(హెల్పర్స్)కు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకం చేయాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం చేయాలని, రోజువారి కూలి రేట్లు ప్రకారం సీజన్లో నైట్ వాచ్‌మెన్‌కు వేతనం ఇవ్వాలని, స్పేర్ పరికరాలు ఇవ్వాలని, క్వార్టర్స్ పరిధిలో ఉన్నటువంటి కార్మికులకు మంచినీరు, విద్యుత్ కల్పించాలని, క్వార్టర్స్ రిపేర్లు, తోటలో జరిగే ప్రమాదాలు నివారణ చేపట్టాలని, జరిగే ప్రమాదాలకు యాజమాన్యమే బాధ్యత వహిస్తూ మెడికల్, రవాణా సౌకర్యం కలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కె.కాంతమ్మ, కాఫీ కార్మికులు జి.దేవి, వరలక్ష్మి, చిన్నలమ్మ, భీమరాజు, లక్ష్మి, మణి గున్నమ్మ, అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెవెన్‌హిల్స్ ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**విశాఖపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



రేసపువానిపాలెం, స్వర్ణభారతి స్టేడియంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఒకే వేదికపై సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ యాజమాన్యం అందించిన ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకున్న వందలకు పైగా అవసరార్థులు పాల్గొన్నా గా వైద్యులు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు గావించి మందులను ఉచితంగా అందించారు. ఈ వైద్యశిబిరంలో సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ డైరెక్టర్ ఎ.ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథులుగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డా.ఎన్.సి.రవీంద్ర, అర్జున అవార్డ్ గ్రహీత బాక్సర్ జయరాం శ్రీధర్, జీవీఎంసీ సిఎంహెచ్ఓ డా.జి.ఎస్.ఎల్ జి.శాస్త్రి, సెవెన్ హిల్స్ హాస్పిటల్ సి.ఈ.ఒ., వింగ్ కమాండర్ ఎం.కె.ఐపే జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ శిబిర నిర్వహణలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, మార్కెటింగ్ టీమ్ సి.ప్రశాంత్ కుమార్, మిండి లోకేష్, పిజి వి.కృష్ణంరాజు తదితరులు తమ సహకారం అందించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్‌పర్సన్ సిహెచ్ వంశీకృష్ణ వర్మ, డిస్ట్రిక్ట్ ఎలెక్ట్ గవర్నర్ యు.శుభ, పిల్లా అర్జునుడు, మాస్టర్ ఇ.కె.జనకులు ప్రధాన నిర్వాహకులు సిహెచ్ శ్రీనివాసరాజు తదితర సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మత్స్యలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**హుకుంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ప్రశాంతత ఆధ్యాత్మిక వాతావరణానికి మత్స్యగుండం నెలవని హుకుంపేట తహశీల్దారు రాజ్యలక్ష్మి అన్నారు. ఆదివారం మన్యం వాసుల ఆరాధ్య దైవం మత్స్యలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పూజకు ఉపయోగించే కంచు సామాగ్రిని ఆలయానికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క మన్యం వాసులే కాక మైదాన ప్రాంతాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి శివరాత్రి ఉత్సవాలకు వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారని ఇటువంటి మహిమగల మత్స్య లింగేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మత్స్యగుండం మరింత అభివృద్ధి పరిచేందుకు అధికారులతో మాట్లాడతానని ఆమె తెలిపారు. మఠం సర్పంచ్ మటన్ శాంతకుమారి గ్రామ పెద్దలు టి.అప్పారావు ఎం.చంద్రశేఖర్ నాయుడు డి.రామలింగం, వార్డు సభ్యులు పాంగి మత్స్య కొండబాబు మటన్ సింహాచలం నాయుడు గ్రామ యూత్ హరినాథ్ రాంబాబు సింహాచలం పాల్గొన్నారు.

## జెండాకొండలో రోజురోజుకు పెరుగుతున్న పర్యాటకులు

**హుకుంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్రలో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపుపొంది, అభివృద్ధి చెందుతున్న సీతమ్మపర్వతం (జెండాకొండ)లో ఆదివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. శని వారం రాత్రి ఆప్రాంతాల బస చేసి ఆదివారం ఉదయం నా తిలకిస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో రోడ్డు సౌకర్యం. టూరిస్టులు బస చేయుటకు హోటల్ సదుపాయాలు అధికారులు కల్పిస్తే దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చి ప్రకృతి అందాలను చూసి ఆస్వాదిస్తారని స్థానికులు కోరుతున్నారు. కొంతమంది పర్యటకులు కొండలో గుడారాలు ఏర్పాటు చేసుకుని అక్కడే బస చేస్తున్నారు. మరి కొంతమంది పర్యటకులు ఓలుబిడ్డ గ్రామంలో బస చేసి ఆదివారం వేకువజామునే కాలినడక నడుస్తూ కొండలో చేరుకుని అక్కడ సుందర దృశ్యాలను ఆశక్తిగా తిలకించారు. కొండలో మంచు అందాలు, అందమైన మేఘాలు, సూర్యోదయం ప్రకృతి అందాలు, థింసా ఆటలు, బేసేట్టు గుహలు చూసి చిన్న పిల్లల సైతం కేరింతలు కొడుతూ సందడి చేశారు. జెండాకొండ ఓ అద్భుతమైన ప్రదేశమని దీన్ని అభివృద్ధి చేస్తే మరింత బాగు పడుతుందని పర్యటకులు కోరుతున్నారు.

## అరకులోయలో వాహనాల తనిఖీలు చేపట్టిన ఎస్ఐ

**అరకులోయ, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఈ నెల 2 నుంచి 8వరకు మావోయిస్టులు పిలుపునిచ్చిన పిఎల్ జీఏ వారోత్సవాల నేపథ్యంలో పర్యాటక కేంద్రమైన అరకులోయ మండలంలోని ఎస్ఐ నలినీ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. మండలంలోని లోతేరు వైపు వెళ్ళు రహదారి వద్ద వచ్చి పోయే వాహనాలను ఆపి వాహన ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి విడిచిపెట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పరిశీలిస్తున్నారు.

## కోరుకొండ సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన శాంతి స్థూపం

**చింతపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని మావోయిస్టు ప్రాంతమైన బలపం పంచాయితీ కోరుకొండ గ్రామం వారపు సంతలో శాంతిస్థూపం వెలిసింది. చూడడానికి స్థూపం లాగా ఉన్న దగ్గరికి వెళ్లి పరిశీలించి చూస్తే మావోయిస్టు చేతిలో హతమైన వారి ఫోటోలు ఉన్నాయి. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారికి జోహార్లని ఆ స్థూపంపై పేర్కొన్నారు.

## నమ్మి లక్ష్మణ్ నిశ్చితార్థ వేడుకల్లో మాజీ మంత్రి ముత్తంశెట్టి

**భీమునిపట్నం, డిసెంబర్, 4, ప్రభాతవార్త**



జీవీఎంసీ రెండో వార్డ్ జిల్లా విద్యార్థి విభాగ నాయకుడు నమ్మి లక్ష్మణ్ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, 4వ వార్డ్ కార్పొరేటర్ కొండబాబు, 2వ వార్డ్ ఇన్‌చార్జ్ శిల్లా కరుణా కర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు చిల్లా భాస్కర్ రెడ్డి, 3వ వార్డు ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, 2వ వార్డు సెక్రెటరీ చిప్పాడ వెంక టేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశి రెడ్డి, సత్యనారాయణ స్వామి, ఆలయ చైర్మన్ సరగడ నాగి రెడ్డి, బీసీ సెల్ సెక్రెటరీ తెడ్లపు అప్పలరాజు, చేట్ల నర్సి, చేట్ల ఎల్లయ్య రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల రహదారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**చింతపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మారుమూల ప్రాంతాల రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్టి కమీషన్ సభ్యులు మత్స్యరాజు విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని అంజలి శని వారం రహదారి నిర్మాణానికి ఆయన జడ్‌పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిపి అనూషాదేవితో కలిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. చాలకాలంగా ఈ రోడ్డు నిర్మాణం జరగక ఇబ్బందులు పడేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో డోలీ మోతలు లేకుం డా రోడ్డు నిర్మాణాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకొందన్నారు. జెడ్పీటీసీ బాలయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతం ప్రజలు రోడ్డు లేక చాల ఇబ్బందులు పడేవారని ఇది గుర్తించిన ఎమ్ఎల్ఏ భాగ్య లక్ష్మి ఐటిడిఏ పిఒ సమిష్టి కృషి వలన రోడ్డు నిర్మాణం జరుగుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఎంపిపి అనూషాదేవి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం జరిగేటప్పుడు ప్రజలు కూడా నిర్మా ణం విషయంలో భాగస్వామ్యం కావాలని ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూ సుకోవాలన్నారు. త్వరత్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి చెయ్యాలని ఆమె కాంట్రాక్టర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్, సర్పంచ్ రాజుబాబు వైస్ ఎమ్‌పిపి సాగిన వెంగళరావు, ఎంపిటిసిలు వార్డ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రాంతాన్ని పరిరక్షించుకోవాలి : ఏఎస్పీ

**చింతపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఏజెన్సీ ప్రాంతం పర్యావరణానికి పుట్టినిల్లు అని, అటువంటి పర్యావరణ ప్రాంతాన్ని అందరూ పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని చింతపల్లి ఏఎస్పి ప్రతాప్ శివకిశోర్ అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని లంబసింగి, చెరువుల వనం పర్యావరణ పర్యాటక ప్రాంతాలని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చెరువుల వనం పర్యాటక ప్రాంతాన్ని ఆస్వాదించేందుకు ఇతర ప్రాంతాల నుంచి అనేక మంది పర్యాటకులు వస్తున్నారని అన్నారు. పర్యాటకులు కాఫీ తోటలను పాడు చేయవద్దని, అలాగే ప్లాస్టిక్ సంచులు గాని కవర్లు గాని పర్యాటక ప్రాంతంలో వాడకుండా ఉండాలన్నారు. ఈప్రాంతాలను పర్యవేక్షిస్తున్న గిరిజనులు పర్యాటకులకు ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పార వేయకుండా అవగాహన కల్పించేందుకు కృషి చెయ్యాలన్నారు. ఆయన వెంట సి.ఐ రమేష్, ఎస్ఐ ఆలీ పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠంలో నిత్యాన్నదానం

**భీమునిపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



భీమునపట్నం మండలం లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠంలో జరుగుతున్న శ్రీ అయ్యప్ప స్వామి వారు నిత్యాన్నదానం కార్యక్రమంలో భీమునపట్నం నియోజక వర్గ శాశనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. 41 రోజులు నిత్యాన్నాదానం కార్యక్రమంలో భాగంగా 40వ రోజు అన్నదాతగా రోణంకి రవి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో మహా నారాయణ సేవ జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి సేవా పీఠంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమం రేపు 41వ రోజు ముగింపు కానుంది. 41 రోజులుగా శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ద్వారా చేస్తున్న అన్నదాన కార్యక్రమం, సేవాపీఠంలో చేస్తున్న అనేక సేవాకార్యక్రమాలు గూర్చి శాసనసభ్యులు సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడును అభినందించారు. తదుపరి శాసనసభ్యులను సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు, పీఠం గురుస్వాములు గాడు శ్రీను, కంఠుభుక్త వెంకన్న, కనకల అప్పలరాజు, రోణంకి రవినాగేశ్వరరావులు శాలువాతో సత్కరించి పుష్పం గుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, విశాఖపట్నం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బంటుబల్లి మణిశంకర్ నాయుడు విశాఖపట్నం జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెదబాబు విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంగం చైర్మన్, భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు భీమునిపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ భీమునిపట్నం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గాడు శ్రీను సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ దాకమర్రి సర్పంచ్ చెల్లూరి పైడప్పుడు పాల్గొన్నారు.

## యలమంచిలి మండల టైలర్స్ కో ఆపరేటర్ సొసైటీ సమావేశం

**యలమంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**




యలమంచిలి పట్టణంలో యలమంచిలి మండల టైలర్స్ కో ఆపరేటర్ సొసైటీ సమావేశం పి.వి కాంప్లెక్స్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర టైలర్స్ వేదిక వ్యవస్థాపకులు అతికిని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఎంతో వైభవంగా వున్న టైలర్ వృత్తి నేడు రడీమేడు అందుబాటులోకి వచ్చిన తరువాత ఆదరణ తగ్గిందని అన్నారు. అందరూ ఐకమత్యంగా ఉండాలని టైలర్ సోదరులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్‌కి 50సం.లు నిండిన వారికి పింఛనులు మంజూరు చేయాలని, టైలరింగ్ షాప్‌లకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని, టైలర్స్ పొదుపు చేసుకోవాలని సంఘ సభ్యులుకు ఏ ఆపద వచ్చినా వారిని ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టైలర్స్ రైవాడ శంకర రావు, గొట్టేడ గణపతి, ఆవుపాటి త్రినాధరావులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిల్లా శివ, ప్రధాన కార్యదర్శి దుప్పట్ల ఏసుబాబు, సహాయ కార్యదర్శి కారుకొండ భద్రరావు, కోశాధికారి, గగనం వీరేశలింగం డి.సూరిబాబు, కార్యవర్గ సభ్యులు వేగి విజయ, సిరిమల్ల లచ్చుమన, జక్కా మూర్తి, పూడి శ్రీను, కర్రీ సింహాద్రి, శివకోటి అప్పారావు, భీమవరపు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## శేషగిరిని పరామర్శించిన గురు భవానీ

**నక్కపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



తుని - ఇటీవల హత్యాయత్నానికి గురై తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుని తీవ్ర గాయాలతో చికిత్స పొంది, ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న మాజీ ఎంపీపీ పోలనాటి శేషగిరిరావును ఆదివారం పలువురు పరామర్శించారు. నక్కపల్లి మండలం ఉపమాక దుర్గా భవానీ పీఠం గురు భవానీ, ఆల్ ఇండియా భవానీ దీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ పీఆర్‌వో దవర సింగి రాంబాబు తుని వచ్చి శేషగిరిరావును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సంఘటన జరిగినప్పుడు విష్ణుమాలలో ఉన్నందున, ఆ స్వామే మరుజన్మ ప్రసాదించారని గురు భవానీ రాంబాబు అభిప్రాయపడ్డారు. అనంతరం శేషగిరిరావు ఆరోగ్యంగా వుండాలంటూ అమ్మవారి రక్షలు, చిత్రపటాన్ని బహుకరించారు. మూడు దశాబ్దాల కిందట ఇద్దరూ జర్నలిస్టులుగా పనిచేసిన నాటి సంగతులను ఒకసారి నెమరు వేసుకున్నారు.

## ప్రపంచ దేశాలు ఆరాధించే దేవుడు క్రీస్తు యేసు : శాసనసభ్యులు గొల్ల బాబురావు

**పాయకరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ప్రపంచ దేశాల ప్రజలు ఎంతో నమ్మకంతో ఆరాధించే వ్యక్తి ఏసుక్రీస్తని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఇందిరా కాలనీలో ఎన్.టి.సి ప్రార్థనా మందిరం దైవజనులు జాన్ క్లైవ్, సంఘ సభ్యులు ఆధ్వర్యంలో చేపట్టిన క్రిస్మస్ ఆనందోత్సవంలో శాసనసభ్యులు గొల్ల బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొనారు. ఈ మేరకు ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవుల సంక్షేమానికి నిధులు కేటాయించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దని అన్నారు. యేసును విశ్వాసంతో నమ్మిన వారికి పరలోక రాజ్యం ఉంటుందని తెలియజేశా రు. జడ్పిటిసి సభ్యులు లంక సూరిబాబు, గ్రామ సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబురావు పట్టణ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుటూరు శ్రీనివాసరావు, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి కళ్యాణి లక్ష్మణరావు, బీసీ సీనియర్ నాయకులు కేసనకుర్తి సత్తిబాబు, వార్డు మెంబర్ తాటిపాక నూకరత్నం లోవరాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి విలియం కేరి, దళిత నాయకులు గారా రమేష్, బందుల నాగేశ్వరరావు, పీతల ప్రసాదు, బోడపాటి శ్రీను, డక్కుమల్ల నానాజీ, ఎన్.టి.సి చర్చి యూత్ సభ్యులు, సంఘ పెద్దలు, విశ్వాసులు, సింగర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

**అడ్డతీగల, డిసెంబరు 4, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం దుర్భర్తి పంచాయితీ రోళ్లగడ్డ గ్రామానికి చెందిన సాగిన బంగారమ్మకు మార్గ మధ్యలో 108 సిబ్బంది పురుడు పోశారు. నెలలు నిండిన బంగారమ్మను రోళ్ల గడ్డ గ్రామం నుండి తీసుకుని వస్తుం డగా పురుటి నొప్పులు ఎక్కువ కావ డంతో మార్గ మధ్యలోనే 108 వాహ నాన్ని ప్రక్కకు నిలిపి సిబ్బంది సహాయంతో వాహనంలోనే ప్రసవం అయ్యేలా చేశారు. అనంతరం ఆమెను మెరుగైన వైద్య సేవలు కోసం దుప్పులపాలెం పిహెచ్‌సిలో చేర్పినట్లు తెలిపారు. మూడవ కాన్పులో పుట్టిన ఆడబిడ్డ, తల్లి క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. సమయస్ఫూర్తిగా వ్యవహరించిన ఈయంటి అన్నికలక్ష్మి, పైలట్ ఎస్కెబి నవాజ్, ఆశా రాజులమ్మలను గ్రామస్తులు అభినందించారు.

## అడ్డతీగల మండలంలో నూతన ఓటు నమోదు కార్యక్రమం

**అడ్డతీగల, డిసెంబరు 4, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలంలో స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నూతన ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 22 పంచాయితీల పరిధిలో ఉన్న 42 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 18 సం.లు నిండిన యువతి యువకులు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అడ్డతీగల మండల తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా 42 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఆదివారం సాయంత్రానికి 240 మంది నూతనంగా ఓట్లు నమోదు చేసుకున్నారని తహశీల్దార్ శ్రీనివాస్ వెల్లడించారు.

### సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద స్పందన

సోమవారం అడ్డతీగల మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయం వద్ద రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శ్రీని వాస్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇందుకూరుపేట హైస్కూల్‌లో మెగా మెడికల్ క్యాంపు

**దేవీపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట హైస్కూల్‌లో దేవీపట్నం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గోకవరం కేర్ హాస్పిటల్ వారిచే మెగా మెడికల్ క్యాంపును దేవీపట్నం మండలం ఎమ్‌పిపి కుంజం మురళి ప్రారంభించారు. ఈ యొక్క మెడికల్ క్యాంపుకు 5 డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన ప్రముఖ డాక్టర్స్ యురాలజిస్ట్ జనరల్ సర్జరీ న్యూరాలజీ ఆర్థోపెడిక్ కార్డియాలజీ డాక్టర్స్ వచ్చి ఉచితంగా చికిత్స, షుగర్ టెస్ట్ బీపీ టెస్ట్ ఈసిజి టెస్టులతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళి వైస్‌ఎంపిపి గరపాటి మురళి ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణబాబు ఇందుకూరు సర్పంచ్ కోసు లక్ష్మణ్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కందుల బాబ్జి గండి పోశమ్మ తల్లి గుడి చైర్మన్ కట్ట సత్యనారాయణ హైస్కూల్ కమిటీ చైర్మన్ గొర్రెల శ్రీనివాస్ కట్టుమూరి శ్రీనివాసు కాలచర్ల రవికుమార్ కట్టుమూరి వీరబాబు బండారు పెద్ద, దేవీపట్నం ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు తక్షణమే చెల్లించాలి

### సత్యసాయి వాటర్ వర్కర్స్‌పై యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భిక్షాటన


**రంపచోడవరం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



సత్యసాయి వాటర్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటిడీఏ ఎదుట చేప ట్టిన రిలే దీక్షలు 11వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా యాజమాన్యపు నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రంపచోడవరం సెంటర్‌లో వర్కర్స్ అందరూ భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, యూనియన్ నాయకులు త్రిత్వదాసు, కిశోర్‌కుమార్, బాలరాజులు మాట్లాడుతూ వర్కర్లకు రావాల్సిన 10 నెలల వేతనాలు వెంటనే చెల్లించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఐటీడీఏ ఎదుట రిలేదీక్షలు చేపట్టి 11 రోజులు గడుస్తున్నా అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని అధికారులు కార్మికులకు న్యాయం చెయ్యాల్సింది పోయి సత్యసాయి కార్మికుల పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శ చేశారు. ఐటీడీఏ అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గమనించాల్సింది ఏమిటంటే ఇది అక్కడ పని చేసే వర్కర్ల సమస్య మాత్రమే కాదని, గిరిజన గ్రామాలలో ప్రజల త్రాగునీటి సమస్య కూడా అని దీనిని అధికారులు వెంటఎ పరిష్కారం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే మారేడుమిల్లి మండలంలో సత్యసాయి వాటర్ పంపింగ్ ఆగిపోయి 11 రోజులు అయ్యిందని గిరిజన ప్రజలు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతూ కాలవ నీటిని, చెలమ నీటిని తెచ్చుకొని త్రాగుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితి వలనే 2017లో చాపరాయిలో నాడు 16, మంది మృత్యువాత పడ్డారని ఈ విషయాన్ని అధికారులు గమనించాలని గిరిజన ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే సత్యసాయి వాటర్ స్కీమ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేసి 10, నెలల బకాయి వేతనాన్ని చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలతో. పెద్దఎత్తున ఐటీడీఏ ముందు ఆందోళన చెప్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి వాటర్ వర్కర్లు పాల్గొన్నారు.

## రైతు ఉత్పాదక సంఘాలు బలోపేతానికి కృషి చేయాలి : ఏపీఎం ఆదినారాయణ

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



రైతు ఉత్పాదక సంఘాలు బలో పేతానికి డైరక్టర్లు కృషి చేయాలని వెలుగు ఏపియం ఆదినారాయణ అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పాదక సంఘాలకు డైరక్టర్ల సమావేశం ప్రసిడెంట్ లోసుల రాజబాబు అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఏపియం మాట్లా డుతూ రైతులు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించినప్పుడే మిగతా రైతులకు అప్పు ఇచ్చే అవకాశం ఉం టుందన్నారు. చేపపిల్లలు, మేకలు, గేదెలు పెంపకంపై దృష్టి సారించాలన్నారు. అన్ని విధాలుగా రైతు లు అభివృద్ధి చెందాలన్నారు. పంటలను కోతులు బారినుండి రక్షణకు సోలార్ కంచె ఏర్పాటు చేసు కోవడానికి అయ్యే ఖర్చుని ఏపియం వివరించారు. ఏపియం ఆదినారాయణ, సిసి నిర్మల, సిబ్బంది రాటా విజయరాజు, పార్మామిత్రలు పాతగొలుసుల రమేష్‌బాబు, ప్రసిడెంట్ లోసుల రాజబాబు, సెక్రటరీ బీరబోయిన శ్రీను, కోశాధికారి భీమిరెడ్డి చిన్నారావు, డైరక్టర్లు అందరూ పాల్గొన్నారు.

## టీటీడీ రూ.10 లక్షలతో రామాలయ నిర్మాణానికి పూజలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం రూ.10 లక్షలు ఆర్థిక సహాకారంతో సమరసత సేవాఫౌండేషన్ ఆద్వర్యంలో శ్రీశ్రీసీతారామ దేవాలయ నిర్మాణానికి పూజా కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది. శాస్త్రోక్తంగా జరిగిన పూజలు జరిగాయి. సమరసత సాంస్కృతిక ప్రముఖ్ పల్లాల ఈశ్వరరెడ్డి గ్రామస్థులు అందరితో పూజలను చేయించారు. ఈకార్యక్రమంలో చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు, సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ కన్వీనర్ కర్రి సన్యాసిరెడ్డి, సహాకన్వీనర్ నమ్మి అప్పారావు, సాంస్కృతిక ప్రముఖ్ పల్లాల ఈశ్వరరెడ్డి, డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి, కాకర శంకురమయ్య, జోగిరాజు, జర్తా బాబూరావు, గిరిజన పూజారి కోసూరి సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ ఆవూరి సింహాచలం గ్రామస్థులు పాల్గొన్నారు.

# అప్పన్న గోశాలలో గీతా జయంతి

## గోవుల షెడ్ నిర్మాత ట్రస్టీ సంపంగి శ్రీనివాస్‌కు అభినందన



సింహచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానంలో నిర్వహిస్తున్న కృష్ణాపురం గోశాలకు ట్రస్ట్‌బోర్డు సభ్యులు విరాళం ఇవ్వడం, సొంతనిధులతో గోవుల షెడ్డు నిర్మించడం శుభపరిణామమని సింహచలం ఇవో త్రినాధరావు అన్నారు. ఆదివారం ఆయన కృష్ణాపురం గోశాలను సందర్శించారు. గీతాజయంతి సందర్భంగా గోమాతకు పూజ చేశారు. అనంతరం ట్రస్‌బోర్డు సభ్యులతో కలిసి గోవులను పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి సభ్యుడు సంపంగి శ్రీనివాస ఆర్థిక సహకారంతో నిర్మించిన నూతన షెడ్డును పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన సంపంగి శ్రీనువాసును పూలమాలతో అభినందించారు. త్వరలోనే ఇది గోవులకు వినియోగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు సహాయ ఇవో రమణామూర్తి ధర్మకర్తల మండలి సభ్యులు వారణాసి దినేష్‌రాజ్ శ్రీదేవి వర్మ, సంపంగి శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

# సింహగిరిపై గీతా జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

## శ్రీవాసుదేవ గీతా నృత్య పాఠశాల విద్యార్థులచే గీతాపారాయణం



సింహచలం, ప్రబాతవార్త

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి వారి దేవస్థానంలో గీతా జయంతి మహాపర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేకపూజ పారాయణ కార్యక్రమాలు జరిగాయి. శ్రీవాసుదేవ గీతా నృత్యపాఠశాల విద్యార్థులచే గీతాపారాయణం నిర్వహించారు. ఆలయ ఇవో కార్యనిర్వహణిదికారి శ్రీవేంద్ర త్రినాధరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. స్థానాచార్యులు డాక్టర్ టి.పి.రాజగోపాల్ గీతాజయంతి విశిష్టత తెలిపారు. పాల్గోన్న విద్యార్థినీ విద్యార్థులకు స్వామివారి మోమెంటోలు మరియు ప్రసాదాలుట్రస్టిలు అందజేశారు. ట్రస్టిలు వారణాసి దినేష్ రాజ్, సంపంగి శ్రీనివాసరావు శ్రీదేవివర్మ, వంకాయలు సాయినిర్మల కార్యక్రమానికి సారధ్యం వహించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు సహాయ కార్యనిర్వహధికారి రమణమూర్తి ఆలయ అధికారలు నరసింహరాజు, కనకరాజు పాల్గోన్నారు.

# అందం, ఆహ్లాదం.. చింతవానిపాలెం జలపాతం

## రోజు రోజుకూ గణనీయంగా పెరుగుతున్న పర్యాటకులతాకిడి

కొయ్యూరు, డిసెంబర్4, ప్రభాతవార్త



అందం, ఆహ్లాదం కలిస్తే వచ్చేది ఆనందం అదే మండలంలోని చింతవానిపాలెం జలపాతం. రోజురోజుకూ గణనీయంగా పెరిగిపోతోన్న పర్యాటకుల తాకిడితో ఇప్పుడు ఈ జలపాతంకాస్తా జనసంద్రంగా మారిపోతోంది. ఒకప్పుడు మావోయిస్టుల ప్రభావితప్రాంతం కావడంతో ఈ ప్రదేశానికి వెళ్లేందుకే స్థానికులు కూడా సాహసించేవారు కాదు. దీనితో ఈ ప్రాంతమంతా ఎప్పుడూ నిర్మానుష్యంగా కనిపించేది. కాని చింతవానిపాలెం గ్రామానికి దరిలో అందం, ఆహ్లాదం కలబోసిన జలపాతం బయల్పడిన దగ్గరనుండి ఈ ప్రాంతమంతా పర్యాటకుల తాకిడితో సందడిగా మారిపోతోంది. ఈ జలపాతానికి ఒక్కమండలంలోనే, జిల్లాలోనేకాక చుట్టు పక్కల జిల్లాలనుండి కూడా పర్యాటకులు వచ్చిపోతున్నారంటే దీనికి ఎంత ప్రాచుర్యం ఏర్పడిందో చెప్పనక్కరలేదు. ఒకప్పుడు మండలంలో గాదిగుమ్మి జలపాతం ఒక్కటే ఉండేది. కాని ఇప్పుడు మారుమూల పచ్చని అటవీప్రాంతంలో ఉన్న జలపాతానికి అధికప్రాధాన్యత ఏర్పడింది. అందుకే ప్రతీరోజు ఈ ప్రాంతానికి పర్యాటకులతాకిడి ఎక్కువైంది. జలపాతానికి వెళ్లేరోడ్డు సుమారు ఒకకిలోమీటరు మేర బాగోకపోవడంతో పర్యాటకులు కాస్తఇబ్బంది పడుతున్నారు. ఇటీవల చింతవానిపాలెం విచ్చేసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దృష్టికి స్థానికులు ఈ సమస్యను కూడా తీసుకువచ్చారు. రానున్న రోజుల్లో ఈ చింతవానిపాలెం జలపాతం మరింత ప్రాచుర్యం పొంది వేలసంఖ్యలో పర్యాటకులను ఆకర్షిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# అర్ధరాత్రి దొంగల స్వైర విహారం

- విజయ దుర్గాదేవి ఆలయాన్ని కొల్లగొట్టిన చోరులు
- తాళం కట్ చేసి నాలుగు బంగారు నగలు, హుండీ అపహరణ
- నగదు కాజేసి హుండీని శివశక్తినగర్ పొదల్లో పడేసిన వైనం
- పిఎంపాలెం పిఎస్ పరిధిలో ఘటన - రంగంలోకి దిగిన పోలీసులు, క్లూస్ టీమ్ - కొనసాగుతున్న దొంగల వేట



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

సందెట్లో సడేమియా అన్న చందాన పోలీసులందరూ బిజీబిజీగా రాష్ట్రపతి పర్యటన బందోబస్తు నిర్వహిస్తున్న సమయం చూసి దొంగలు స్వైర విహారం చేశారు. విశాఖలో అర్ధరాత్రి చెలరేగి పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఓ ఆలయాన్ని కల్లగొట్టి పోలీసులకు సవాల్ విసిరారు. అమ్మవారి ఆలయం తలుపులకున్న తాళాలను కట్ చేసి బంగారం, హుండీని తస్కరించారు. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి మధురవాడ, ట్రైలర్స్ కాలనీలో విజయదుర్గా దేవి ఆలయంలో అర్ధరాత్రి జరిగిన దొంగతనాన్ని చేధించడానికి పోలీసులు రంగప్రవేశం చేశారు. శనివారం అర్ధరాత్రి ఒంటిగంటన్నర సమయంలో దుండగులు ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి మెడలో ఉన్న బంగారు సూత్రాలు, శతమానాలతో పాటుగా హుండీని దొంగిలించారు. అనంతరం దొంగలు బైకు మీద హుండీతో పరారవ్వడాన్ని ఓ స్థానికుడు గమనించి ఆలయ ధర్మకర్తలకు సమాచారం అందించగా డయల్ 100కు ఫోన్ చేశారు. ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిఎంపాలెం, క్రైమ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నేరస్తులు అమ్మవారి విగ్రహానికికున్న సుమారు తులం బంగారు నగలతో పాటుగా హుండీలో ఉన్న సుమారు రూ. 10 వేలను దొంగిలించినట్టు ఆలయ నిర్వాహకులు గుర్తించినట్టు తెలుస్తోంది. ఇదిలా వుండగా దొంగతనానికి పాల్పడిన నేరస్తులు నగదును, కాజేసి హుండీని శివశక్తినగర్ మార్గంలోని పొదల్లో పడేశారు. రంగంలోకి దిగిన క్లూస్ టీమ్ సంఘటన స్థలంలో ఉన్న వేలు ముద్రలను సేకరించారు. అదేవిధంగా పొదల్లో లభ్యమైన హుండీపై ఉన్న ఆధారాలను సేకరించారు. ఆలయ పురోహితులు శ్రీకాంత్ శర్మ ఫిర్యాదు మేరకు పిఎంపాలెం క్రైమ్ ఎస్ఐ అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు దేవాలయాల్లోని చోరీలు నిత్యకృత్యంగా మారడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన మంత్రి అమర్నాధ్

7వ పేజీ తరువాయి

ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి అమర్నాధ్ అక్కడినుంచి నేరుగా నేవీ డే ప్రాంగణానికి చేరుకున్నారు. నేవీ డేలో ముఖ్యఅతిధిగా పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు, గవర్నర్‌కు మంత్రి అమర్నాధ్ స్వాగతం పలికారు. నేవీ డే ఉత్సవాలు ముగిసిన అనంతరం నేవీ హౌస్‌లో మంత్రి అమర్నాధ్ పాల్గొన్నారు. అనంతరం అక్కడనుంచి ఐఎన్ఎస్ దేగాకు వచ్చి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వీడ్కోలు పలికారు.

# ఆశీలుమెట్ట ఫ్లైఓవర్ వద్ద...

## కారు ఆపి అభివాదం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఆనందం వ్యక్తం చేసిన జనం



7వ పేజీ తరువాయి

ఆశీలుమెట్ట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కనిపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నావికాదళం సంబంధించిన కార్యక్రమం పాల్గొని... తిరిగి వెళ్తున్న సమయంలో ఆశీలుమెట్ట ఫ్లఓవర్ బ్రిడ్జి వద్ద ఆమెను చూసేందుకు తరలివచ్చిన జనాన్ని చూసి... కాన్వాయ్‌లో వున్న వాహనాన్ని ఆమె ఆపారు. కారు దిగి నడుచుకుంటూ.. అక్కడున్న జనానికి అభివాదం చేస్తూ.. మళ్లీ కారు ఎక్కారు. కారులో వెళ్తూ కూడా అభివాదం చేసుకుంటూ వెళ్లడాన్ని చూసిన అక్కడున్న జనం ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రపతి హోదాలో వున్నప్పటికీ... జనాన్ని చూసి, కాన్వాయ్‌ను ఆపడం చిన్నవిషయం కాదని.. అక్కడున్న వారు చెప్పుకోవడం విశేషం. అయితే... ఆమె వెళ్తున్న కారును ఆపి, జనంతో మమేకంకావడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# 7న జరిగే జయహో బీసీ వెనుకబడిన కులాలే వెన్నెముక మహాసభ

- సహచర నాయకులతో పర్యవేక్షణ
- ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం డిసెంబర్ 4, ప్రభాతవార్త

విజయవాడలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఈనెల 7వ తేదీన ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో నిర్వహించనున్న జయహో బీసీ వెనుకబడిన కులాలే వెన్నెముక మహాసభ ఏర్పాటు పనులను సహచర నాయకులతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 జిల్లాల్లోని ప్రతీ బీసీ సోదరునికి ఆహ్వానం పంపించామని తెలిపారు. బీసీల సంక్షేమానికి సంబంధించి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ ఏలూరులో డిక్లరేషన్ ప్రకటించారు. జగన్ పాలనలో సంక్షేమ సింహభాగం బీసీలకే దక్కుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ బీసీలకు రాజకీయంగా ఈ స్థానాన్ని కల్పించలేదని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. 7న జరగబోయే మహాసభలో పాల్గొన్న ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. 2024లో వచ్చేది వైసీపీ ప్రభుత్వమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశం కోసం రాష్ట్రంలోని బీసీలంతా ఎదురు చూస్తున్నారన్నారు.

# చంద్రబాబు బీసీలను మోసం చేశాడు

7వ పేజీ తరువాయి

వివరించారు. పలు అంశాలపై విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా ఆదివారం స్పందించారు. రాష్ట్ర ప్రజలకు ఎవరిని నమ్మాలో, ఎందుకు నమ్మాలో, ఏ పార్టీకి ఓటు వేయాలో బాగా తెలుసన్నారు. టీడీపీ అనుకూల మీడియాలో రాతలు బాగానే వుంటాయని, అయితే జన సునామీలో అవి కొట్టుకుపోతాయని జగన్నాధ రథ చక్రాల కింద పడి నలిగిపోతాయని విజయసాయిరెడ్డి తెలిపారు.

# విశాఖలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన నగర మేయర్

7వ పేజీ తరువాయి

మేయర్‌తో పాటు రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి అమర్నాథ్, ఇంచార్జి మంత్రి విడదల రజని, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలకై మహిళలకు ఉచిత శిక్షణ



చోడవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీజీడీ కానిస్టేబుల్ మరియు ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం మహిళలకు శారీరక దారుఢ్య పరీక్షల కోసం ఉచిత శిక్షణ ప్రారంభించడం జరిగిందని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు. సెంట్రల్ కానిస్టేబుల్ కొరకు పదవ తరగతి అర్హతతో 18సంవత్సరాల నిండి 157 సెంటీమీటర్ల ఎత్తు కలిగినటువంటి మహిళలు అర్హులని మరియు ఏపీ పోలీస్ కానిస్టేబుల్ కోసం ఇంటర్మీడియట్ అర్హతతో 18 సంవత్సరాలు నిండి 152సెంటీమీటర్లు ఎత్తు కలిగినటువంటి మహిళలు అర్హులని ఆసక్తి కలిగిన అభ్యర్థులు గణేష్ డిఫెన్స్ అకాడమీ సంస్థను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9642081090, 9390143949 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చరూ

## -ఆర్‌ఆండ్‌బి అధికారులను కోరుతున్న ప్రజలు

పరవాడ, ప్రభాతవార్త



అతితక్కువ ధూరం ఉండే రహదారిలో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఈ రహదారిలోనే పెద్ద పెద్ద గోతులు ఏర్పాడ్డాయి. దింతో రోడ్డుపై తిరిగే వాహణాలు అనేకం ప్రమాదాలకు గురి అవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు కూడా తరుచు చోటుచేసు కుంటున్నాయి. స్థానిక మండల కార్యాలయం జంక్షన్ నుండి సబ్‌స్టేషన్‌కు వెళ్లె రహదారిలో 3చోట్లు పెద్ద పెద్ద గోతులు ఏర్పడిన రోడ్డు వాహనాల ప్రయాణానికి ఏ మాత్రం వీలు లేకుండా మారిపోయింది. రోడ్డు మెత్తం పెద్దగా గోతులు పడడంతో రోడ్డుపై తిరిగే వాహణాలు బోల్తాపడిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఇటీవల పరవాడ నుండి అసకపల్లి రహదారిని కోట్ల రూపాయలు పెట్టి అభివృద్ధి చేసారు. అయితే ఇదే రహదారిలో భాగంగా ఉన్న అతి కొద్ది మేర రోడ్డు పూర్తిగా గోతులు పడిన కనీసం వాటిని కప్పించడానికి కూడా రోడ్డు భవనాల శాఖ అధికారులు దృష్టి సారించడం లేదు. ఆర్‌ఆండ్‌బి అధికారులు, సిబ్బంది ప్రతి రోజు తమ పరిధిలో ఉన్న రహదారులు పరిశీలించి అవసరమైన చోట చిన్న పాటి రిపేర్లు చేయించి ఉంటే ఇక్కడి ఇరహదారి ఇంతలా గోతులు పడి ఉండేది కాదు. ఇదే రహదారిపై రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే ఎంపిలు తరుచు ప్రయాణిస్తునే ఉన్నారు. అయినప్పటికిని అధికారులు మాత్రం రోడ్డు వేయకపోయిన సరే రహదారి మధ్యలో ఎర్పడ్డ పెద్ద పెద్ద గోతులు కప్పివేయించాలని పలువురు కోరుతున్నారు. చిన్నపాటి రహదారి రిపేర్లుకు వెంటనే నిధులు కేటాయించే విధంగా స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్ చొరవ చూపాలని అనేక మంది వాహణదారులు అంటున్నారు. ఇక్కడ తరుచు జరిగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌ఆండ్‌బి, పోలీసు అధికారులను ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# మిస్టరీ మర్డర్..!

- విశాఖలో మరో దారుణం - డ్రమ్ములో మహిళ మృతదేహం - హత్య చేసి ముక్కలుగా చేసి డ్రమ్ములో ఉంచిన వైనం - కొమ్మాది, వికలాంగుల కాలనీలో ఘటన - ఘటన స్థలానికి చేరుకొన్ని పిఎంపాలెం పోలీసులు
- రంగంలోకి దిగిన డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



ప్రశాంత విశాఖ నగరంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా హత్య జరుగుతున్నాయి. రోజుకో భయానక ఘటన వెలుగు చేస్తుండడంతో ప్రజలు ఏక్షణం ఏం జరుగుతుందోని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని శనివారం ఎంవివి పోలీసు స్టేషన్ పరిధిలో యువకుడి హత్య జరిగి 24 గంటలు గడవక ముందే మరో అత్యంత ఘోరమైన హత్య సంఘటన వెలుగు చూసింది. ఓమహిళను దారుణాతి దారుణంగా హతమార్చి ముక్కులుగా చేసి డ్రమ్ములో దాచిన తీరు పిఎం పాలెం విశాఖ ఒక్కసారిగా ఉలిక్కి పడింది స్థానికులు సమాచారం మేరకు కొమ్మాది చెందిన రమేష్ అనే వ్యక్తి ఏడాదిలో లారీ కట్స్ రిపేర్ పనులు చేస్తుంటాడు. ఐదేళ్ల క్రితం వికలాంగుల కోలనీలో ఒరేకు షెడ్‌తో కూడిన ఇంటిని కొనుగోలు చేసుకొన్నాడు. దానికి మరుర్మత్తులు చేయించి అద్దెకు ఇస్తూ వచ్చాడు. 2020లో ఆఇంటిని ఓ కుటుంభానికి (భార్యభార్తలు) అద్దెకిచ్చాడు. కొన్ని నెలల ఇదిలా ఉండగా ఉరికెళ్లాడు అప్పటి నుండి ఇల్లు కాళీ చేయకపోగా సామాన్లు కూడా తీసుకెళ్లలేదు ఇదిలా ఉండగా ఊరెళ్లినా వాళ్ళు ఎప్పటికి రాకపోవడం దానికి తోడు అదెద్ద కూడా చెల్లించకోపోవడంతో ఇంటి ఓనర్ రమేష్ ఆదివారం వికలాంగుల కాలనీలో తన ఇంటికి వచ్చాడు. తన దగ్గర ఉన్న తాళంతో తలుపులు తీసుకొని లోపలికి వెళ్లే సరికి విపరీతంగా దుర్గంధం కావడంతో పరిశీలించగా ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో పాలిథిన్ కవర్లో పూర్తిగా కుళ్లిపోయిన మహిళ శరీర భాగాలను గుర్తించారు. వెంటనే పిఎంపాలెం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి దర్యాప్తు ప్రారంభించారు.

### హత్య కాబడిన మహిళా ఎవరు..?

అత్యంత దారుణంగా హత్యకు గురైన మహిళ ఎవరో తేల్చడానికి పోలీసులు అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి ఓనర్ రమేష్ అందించిన వివరాల మేరకు ఇంట్లో అద్దెకు దిగి తన భార్యను డెవివరీకి తీసుకెళ్లిన భర్తే హత్య చేసి ఉంటాడా అన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. దీంతో సదరు అద్దెకున్న వారిని ఆరా తీయగా వాళ్ళ ఫ్యామిలీ ఫొటోను ఓనర్‌కి పంపినట్టు తెలుస్తోంది. ఆ ఫొటోలో భార్యాభర్తలతో పాటుగా ఒక బాబు కూడా ఉన్నాడు. తాము ఊరిలో క్షేమంగా ఉన్నామని ఓనర్‌కి పోలీసులకు సదరు భార్యాభర్తలు చెప్పినట్టు కొందరు స్థానికులు అంటున్నప్పటికీ హత్యకు గురైంది ఆ మహిళేనని మరికొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు కోణాలు పక్కన పెడితే హత్య కాబడిన మహిళా ఎవరన్నది మిస్టరీగా మారింది.

### ఆ ఇంటికి వెనుక డోర్ తెరచి ఉంది

హత్య జరిగిన ఇంటికి రెండు ద్వారాలు ఉన్నట్టుతెలుస్తోంది. ముందు ద్వారం తలుపులకు తాళాలు వేసి ఉండగా వెనుక ద్వారానికి ఉన్న తలుపు మాత్రం తెరచి ఉన్నట్టు తెలుస్తోంది. దుండగులు ఎవరో మహిళను హత్య చేసి వెనుక నుండి ఇంట్లోకి ప్రవేశించి దాచి పెట్టి ఉండవచ్చని అనుమానలు వ్యక్తమవుతున్నాయి. హత్యకు గురైన మహిళ ఎవరో గుర్తించే పనిలో పిఎంపాలెం పోలీసులు నిమగ్నమై ఉన్నారు.

# తాజ్ మసీదు 30వ వార్షికోత్సవ వేడుకలు



గాజువాక, డిసెంబర్ 4, ప్రభాతవార్త

జీవీఎంసీ 59వ వార్డు ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో ఉన్నటువంటి తాజ్ మసీదు 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 59వ వార్డు వైసీపీ అధ్యక్షులు సురేష్‌యాదవ్ విచ్చేశారు. మత పెద్దలు వారికి ఘనస్వాగతం పరికి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడకు విచ్చేసినటువంటి ముస్లీం సోదర, సోదరీమణులు అందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ అల్లా ఆశీస్సులు అందరి మీద ఉండాలని రానున్న కాలంలో మనందరం ఎంతో ప్రగతి సాధించాలని ప్రతి ఒక్కరు కూడా భక్తి శ్రద్ధలతో పాటు దేశ భక్తిని కూడా పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పుర్రె సురేష్ యువసేన బృందం 200వాట్స్ ఎలక్ట్రికల్ ఫ్లడ్లైట్‌ను మసీదుకు బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో మసీదు పెద్దలు ములూవల్లి, ఎస్ఎం వల్లి, జిలాని, ఖాలిశా, అలీ, దస్తగిరి, నాగూరు, జిలాని ముస్తఫా, ఖాన్, సీనియర్ నాయకులు ఎం.పెంటారావు, గాలి సన్యాసిరావు, కోరాడ శ్రీను, బుల్లబ్బాయి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ సంగీత విభావరి



అల్లిపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఘంటసాల శతజయంతి ఉత్సవాలు సందర్భంగా స్వరసామ్రాట్ నాగేశ్వ రరావు ఏసిటిఓ గళం నుంచి -3 నిర్విరామ సినీ సంగీత విభావరి కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా డాక్టర్ బి నాగార్జునరావు, జాయింట్ కమిషనర్ స్టేట్ ట్యాక్సెన్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం ప్రసంగిస్తూ ఘంటసాల శతజయంతి ఉత్సవాలు సందర్భంగా ఎ వి నాగేశ్వరరావు 3గంటలు నిర్విరామ సినీ సంగీత విభావరి నిర్వహిచటం ఎంతైన అభినందనీయం అని అన్నారు. గతంలో కూడా 3గంటలకు, 6గంటలు, 12 గంటలు, 17గంటలు, 27 గంటలు ఘంటాసాల పాటు పాడి ఎన్నో రికార్డులను సంపాదించడం నాగేశ్వరరావుకి చెందిందని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని నిర్వాహకులను అభినందించారు. గౌరవ అతిధులుగా జస్టిస్ చక్రవర్తి మళ్ళ టెక్కలి జి వి రమణమూర్తి, ప్రముఖ దినపత్రిక వ్యవస్థాపకులు, రచయిత కళావేదిక నందూరి రామకృష్ణ, భీశెట్టి వెంకట అప్పారావు, మాజీ అధ్యక్షులు గౌరీ సేవా సంఘం కోణతాల రాజు, నాగేశ్వరరావును అబినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్, కె భాగ్యలక్ష్మి, సివి రాజేశ్వరి, హేమంతకుమారి, కీబోర్డు ఈశ్వర్, తబల జి చలం, ప్యాడ్స్ బాబ్జి, సిహెచ్ వి సత్యనారాయణ, వాద్యసంగీతాన్ని అందించగా ఎం వి ఆర్ నాగేశ్వరరావు వ్యాఖ్యానంతో అలరించారు.

# తోట ప్రకాశ్‌కు ఘననివాళులు



గాజువాక, డిసెంబర్ 4, ప్రభాతవార్త

బీహెచ్‌పీవీ ఇసీసీ స్టోర్స్ డైరకట్‌గా స్టోర్స్ అధ్యక్షునిగా ఎన్నికయ్యి తనదైన శైలిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ కార్మిక ఉద్యోగ మిత్రులు మన్ననలు పొందిన భెల్ కార్మికుడు, ఎంఎస్ ట్రేడ్ యూనియన్‌లో ప్రధాన పాత్ర పోషించారని ఎస్సీ ఎస్టీ అసోసియేషన్‌కి తీర్చులేనిది అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్ని యూనియన్ల, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. వీరిలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు, ఎంఎస్ యూనియన్ అధ్యక్షులు శ్యామ్‌ప్రసాద్, పి.విశ్వేశ్వరావు, సీహెచ్ మురళీశ్వరరావు, బి.రాజ్‌కుమార్, డి.సత్యనారాయణ, కెఆర్‌కె దాస్, వివిన్ మూర్తి, బి.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

# వాయిద్య కళాకారులకు బియ్యం వితరణ



చోడవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త

చోడవరంలో శ్రీ త్యాగరాజ వాయిద్య సంగీత పాఠశాల ట్రస్టుకు పేద వాయిద్య సంగీత కళాకారుల పిల్లలకు వైసీపీ సిటీ కవర్స్ ఎలక మల్లిబాబు సహకారంతో చోడవరం వాస్తవ్యులు నవంబరు నెలలో 100కేజీల బియ్యం డిసెంబరు నెలలో 100కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ రాయవరపు నానాజీ తెలిపారు.

## ఘనంగా వాకర్స్ వన సమారాధన కార్యక్రమం

**చోడవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త**



చోడవరం మండలం అడ్డూరు, ప్రెసిడెంట్ ఎస్టేట్ లేఅవుట్‌లో ఆదివారం చోడవరం వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంల నిర్వహించిన కార్తీక వన సమారాధన ఘనంగా జరిగింది. ఈ ఏడాది అధిక సంఖ్యలో వాకర్ హాజరు కావడం విశేషమని వ్యాఖ్యాతగా రచయిత ఎం.వి.స్వామి వ్యవహరించారు. 2006లో ఏర్పాటైన క్లబ్ చరిత్రను వివరించేలా ఫోటో ఎగ్జిబిషన్ (ఛాయాచిత్ర ప్రదర్శన)ను ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడు పి.ఎస్.కె.గుప్త అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇటీవల మృతి చెందిన క్లబ్ ప్రధాన కార్యదర్శి పంతాగ రాధాకృష్ణ, వ్యవస్థాపక కార్యదర్శి మల్లువలస జగదీశ్వరరావు, జి.అప్పారావులు మృతికి సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం క్లబ్ సభ్యులైన జడ్పిటిసి మారిశెట్టి శ్రీకాంత్‌ను, ఎంపీటీసీ పి నాయుడును సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాది కాంగ్రేగుల డేవిడ్, విశ్రాంత ఎం.ఇ.వో. సత్యం, టి.వి. రమణ, దేవానందం, విశ్రాంత పోలీస్ ఇన్స్పెక్టర్ యు.వి.సూర్యనారాయణ, ప్రేమ చంద్రశేఖర్, నాగ అప్పారావు, సుధీర్, పాలు శ్రీను, బసుగ్గ అప్పలరాజు, కోకా రాంబాబు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్లబ్ సభ్యులు పాటలు పాటలు నృత్యాలతో ఆనందంగా గడిపారు. అనంతరం వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గం...**

అధ్యక్షులుగా ఓరుగంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా జాజుల జగ్గారావు, కోశాధికారిగా తటవర్తి సూరిబాబులు ఎన్నికయ్యారు. సభ్యులు కరతాళ ధ్వనులతో అంగీకారం తెలిపారు. మిగిలిన కార్య వర్గ సభ్యులను కొత్త కమిటీ ప్రకటిస్తుందనీ ప్రస్తుత అధ్యక్షుడు పిఎస్‌కే గుప్తా తెలిపారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**చోడవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఆర్క్ స్వచ్ఛంద సంస్థ స్థాపించిన విశాఖ జిల్లా వికలాంగుల సంఘాల సమాఖ్య చోడవరం ఆధ్వర్యంలో ఆదివారం అధ్యక్షులు దుగ్గిరాల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. చోడవరం మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ, నన్నయ యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు, విశిష్ట అతిథులుగా ఎంపీపీ జీ.కాసులమ్మ, ఈఓఆర్ డి.లక్ష్మి, విశ్రాంత ఆర్జెడి తిరు పతి రావు, విశ్రాంత డిగ్రీ కాలేజ్ లెక్చరర్ నడుపురి దేముడు, ప్రేమ సమాజం ప్రసాదు రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు గంగాపర యేసు, సురేష్ కుమారి, చెల్లయ్య, భూషణం ప్రసంగించారు. అనంతరం సంఘ నాయకులని అధ్యక్షులు రవి కుమార్‌కి శాలువ, మెమెంటోతో సన్మానించారు. సంఘ వ్యవస్థాపకులు ఆర్క్ ప్రసాద్ దివ్యాం గుల సమస్యలు, సవాళ్ల మీద ప్రధాన అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. ముక్కా రమేష్ సమన్వయం చేశారు. జడ్జీ అరుణశ్రీ మాట్లాడుతూ చట్టం అన్నివిధాలుగా దివ్యాంగులకు రక్షణగా ఉంటుందని ఉపయోగించుకుని సమాన హక్కులు, అవకాశాలు కలిగి వుండాలని కోరారు. అలాగే మరో ప్రతినిధి ముత్యాలనాయుడు దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ఉండి సమర్థ వంతంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు పొందే విధంగా దివ్యాంగులకు స్కిల్స్, సామర్థ్యాలు అందించాలని కుటుంబంలో వున్న దివ్యాం గునికి రేషన్‌కార్డ్ వేరేగా మంజూరు చేయాలనీ, ప్రైవేట్ కార్పొరేట్ రంగాలలో రిజర్వేషన్ అమలు చేయాలనీ, దివ్యాంగులకు చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయాలనీ, దివ్యాంగుల కోసం వేరే మంత్రిత్వ శాఖను, పిడబ్ల్యుడి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలనీ, పెన్షన్‌ను పెంచాలని, వివాహ ప్రోత్సాహ మొత్తాన్ని రూ.5లక్షలు చేయాలనీ, మోటారు వాహనాలు అర్హులందరికీ అందించాలనీ, దివ్యాంగుల అనుకూల మరుగుదొడ్లను నిర్మించాలని, ప్రతి కార్యాలయానికి రాంపులు నిర్మించాలని పాఠశాలల్లో, కళాశాలల్లో దివ్యాంగ స్టూడెంట్స్‌కు ముఖ్యంగా చూపులేని దివ్యాంగులకు బ్రెయిలీలో సిలబస్ అందుబాటులో ఉంచాలని, తప్పుడు సర్టిఫికేట్ ద్వారా పెన్షన్ పొందుతున్న వారిని తొలగించి అర్హత ఉన్న దివ్యాంగులకు త్వరగా సర్టిఫికేట్ వచ్చేటట్టు చేయాలనీ, దివ్యాంగులను కించపరిచినా, అవమాన పరిచినా, హింసించిన, అత్యాచారానికి పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవాలనీ, మండల సర్వ సభ్య సమావేశాల్లో దివ్యాంగ సంఘం ప్రతినిధి పాల్గొనే విధంగా నామినేట్ చెయ్యాలనీ, సర్టిఫికేట్ చేసే విధానాన్ని సులభతరం చేసి అందుబాటులో ఉంచాలని కోరుతున్నారన్నారు.

## అనకాపల్లి జిల్లా పిఎస్‌ల సంఘ అధ్యక్షునిగా శివ

**మాడుగుల డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మాడుగుల మండలం కేజవరం గ్రామ పంచాయితీ కార్యదర్శి శివ అనకాపల్లి జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్య క్షునిగా ఆదివారం అనకాపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన అనకాపల్లి జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం ఎన్నికల్లో శివ ఎన్నికయ్యారు. ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ కార్యదర్శులు సంఘం అధ్యక్షులు వైడి ప్రసాద్ పర్యవేక్షణలో అనకాపల్లి జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘ అధ్యక్షులుగా కేజే పురం పంచాయితీ కార్యదర్శి పి.అప్పారావు (శివ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుని పలువురు ఘనంగా సత్కరించారు. మాడుగుల మండలంతో పాటు, జిల్లా పంచాయితీ కార్యదర్శులు హాజరయ్యారు.

## బీసీ గర్జన విజయవంతం చేయండి


**చోడవరం నవంబర్ 4 ప్రభాతవార్త**



ఈనెల 7న విజయవాడలో నిర్వహిస్తున్న బీసీ గర్జన మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం బీసీ గర్జనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 5న చోడవరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సర్వసభ సమావేశం నిర్వహించినున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలో గల వైఎస్‌ఆర్సిపి బీసీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు విధిగా హాజరు కావాలని కోరారు. అలాగే ప్రతీ మండలం నుంచి 500 మంది బీసీ ప్రజాప్రతినిధులు నాయకులు బయలుదేరాలని ఇందుకు సంబంధించి తగు కార్యాచరణ రూపొందించేందుకు, చర్చించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తునందున ప్రతి ఒక్కరు సోమవారం నాటి సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## ప్రత్యేక ఓటర్ నమోదులో 235 మంది చేరిక

**మాడుగుల డిసెంబర్ 4 ప్రభాతవార్త**



జాతీయ ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక నమోదు కార్యక్రమంలో కొత్తగా 235 మంది ఓటర్లు చేరారు. మాడుగుల మండలంలో తహశీల్దార్ పీవీరత్నం ఉపదాసిందర్ పి.సత్యనారాయణ ఆర్ఐ వెంకటేష్ తదితరులు పర్యవేక్షించారు. మొత్తం నాలుగు మండలాల్లో నమోదు వివరాలు పరిశీలిస్తే మాడుగుల మండలంలో 69 మంది, చీడికాడ మండలంలో 47 మంది, దేవరాపల్లి మండలంలో 57 మంది, కే కోటపాడు మండలంలో 62 మంది నూతన ఓటర్లుగా నమోదు అయ్యారని, ఈ కార్యక్రమాన్ని మండలాల తహశీల్దారులతో పాటు నియోజకవర్గ ప్రత్యేక అధికారి పర్యవేక్షించారు. మాడుగుల మండలంలో 18 మంది ఏఈఆర్వోలు, చీడికాడ మండలంలో 30 మంది ఏఈఆర్వోలు, నలుగురు ఈఆర్వోలు దేవరపల్లి మండలంలో 30 మంది ఏఈఆర్వోలు కే కోటపాడు మండలంలో 23 మంది ఏఈ ఆర్‌వోలు మరో ముగ్గురు వీఆర్‌ఆర్‌లు విధులు నిర్వహించారు.

## వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా ఓరుగంటి రాంబాబు

**చోడవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త**



చోడవరం వాకర్స్ క్లబ్బు నూతన అధ్యక్షునిగా సీనియర్ పాత్రికేయుడు ఓరుగంటి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జుత్తాడలో జరిగిన క్లబ్బు సర్వసభ్య కార్తీక సమారాధన కార్యక్రమంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ప్రస్తుత క్లబ్ అధ్యక్షుడు పిఎస్‌కె గుప్తా అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా జాజుల జగ్గారావు కోశాధికారిగా తటవర్తి సూరిబాబులు ఎన్నికయ్యారు. మిగిలిన సభ్యులను కొత్త కమిటీ నియమిస్తుందని ప్రస్తుత అధ్యక్షుడు గుప్తా తెలిపారు. నూతన అధ్యక్షుడు కార్యదర్శిలను క్లబ్ సభ్యులు అభినందించారు.

## మారేడుబాక పంచాయితీలో వైద్య సిబ్బందిని నియమించాలని సర్పంచ్ అర్జీ

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీలో ఐదు గ్రామాల్లో ఎఎన్ఎమ్, యం.యల్ హెచ్‌పిలను గతంలో ఉండేవారని సర్పంచ్ తొంటా ఆదిరాజు తెలిపారు. వంచంగి, మారేడు బాక పంచాయతీలు రెండు కలిపి ఒకే సచివాలయంలో ఉన్నాయి. మారేడుబాక పంచాయతీలో ఉర్లాకులపాడు, జి.శరభవరం, కోసూరి వారివీధి, మారేడుబాక, మంగంపాడు గ్రామాలకు గతంలో మారేడుబాక, ఉర్లాకులపాడు గ్రామాల్లో ఎఎన్ఎమ్‌లు ఉండేవారని సర్పంచ్ అన్నారు. 470 కుటుంబాలకు క్షేత్రస్థాయిలో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, సూరజ్ ధనుంజయ్ గనోరేని సర్పంచ్ కోరుతున్నారు.

## సర్వే ఇన్‌స్పెక్టర్‌గా దేవేంద్రుడుకి ప్రమోషన్‌పై హర్షం

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



రంపచోడవరం డివిజన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయరుగా పనిచేస్తున్న దేవేంద్రుడుకి ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ వచ్చింది. ఇదే డివిజన్‌లో ఇన్‌స్పెక్టర్ నియమిస్తూ కమీషనర్ యస్.యస్.అండ్ ఎల్ఆర్ విజయవాడ నుండి ఆదేశాలు జారీ కావడంపై పలువురు సర్వేయర్లు హర్షం వ్యక్తం చేసారు. రంపచోడవరం డివిజన్‌లో దేవేంద్రుడుకి రాజవొమ్మంగి సర్వేయర్లు వడుగుల రాంబాబు, కోనా అప్పన్నరెడ్డి, విశ్వమ్మ అభినందనలు తెలిపారు.

## 600 మంది కొత్త ఓటర్లుగా నమోదు

### ఇన్‌చార్జి తహశీల్దారు అల్లు సత్యనారాయణ

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



డిసెంబరు 3,4 తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహించిన ప్రత్యేక ఓటర్లు నమోదు కార్యక్రమంలో 600 మంది కొత్తగా నమోదు చేసుకోవడం జరిగిందని ఇన్‌చార్జి తహశీల్ధారు అల్లు సత్యనారాయణ తెలి పారు. ఆదివారం జెడ్డంగి, చెరుకుంపాలెం, లోదొడ్డి గ్రామ పోలింగ్ బూత్‌ల్లో ఓటర్లు నమోదుని సత్య నారాయణ పరిశీలించారు. ఈకార్యక్రమంలో విఆర్వో లు సీతారపు నానాజీ, నాగేశ్వరరావు, విశ్వయ్య పాల్గొన్నారు.

## వ్యాపార నష్టాలతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

**పద్మనాభం డిసెంబర్ 4 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కొవ్వాడ గ్రామంలో విజయనగరం సిటీ తోటపాలెంకు చెందిన చాప మల్లికార్జునరావు 73సం.లు ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని చనిపోయినట్లు పద్మనాభ స్టేషన్ వర్గాలు తెలిపారు. ఇచ్చిన వివరాల ప్రకారం మృతి చెందిన చాప మల్లికార్జునరావు అతని మేనల్లుడు మురళి కుటుంబ సభ్యులతో నెల రోజుల కిందట పద్మనాభం మండలం కొవ్వాడ గ్రామంలో ఒక ఇంటిని అద్దెకి తీసుకుని ఉంటున్నారు. శనివారం మేనల్లుడు మురళి కుటుంబ సభ్యులతో దైవ దర్శనంనకు పద్మనాభం వచ్చారు. తిరిగి ఇంటికి వెళ్లేసరికి ఇంటిలో ఫ్యాన్ ఉక్కుకు చాప మల్లికార్జునరావు ఉరివేసుకొని ఉండుటను చూసి పద్మనాభం పోలీస్ స్టేషన్‌కు శనివారం మూడున్నర గంటల ప్రాంతంలో ఫిర్యాదు చేయుట జరిగింది. అందిన ఫిర్యాదు మేరకు పద్మనాభం స్టేషన్ ఏఎస్ఐ శ్రీనివాసరావు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**భీమునిపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

భీమిలి శ్మశానం దగ్గర అనిట్స్ కాలేజ్ బస్సులను ఒక దానికి మరొక దానిని తాడు కట్టి లాక్కుని వెళ్తుండగా సరిగ్గా అప్‌లో తాడు తెగి బస్సు అదుపు తప్పి వెనక్కు వేగంగా రావడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ ప్రమాదంలో వెనుక ఉన్న బైక్ నుజ్జు నుజ్జు అయ్యింది. అలాగే దాని వెనుక కుటుంబ సమేతంగా కుటుంబంతో కలిసి వెళుతున్న వారికి తృటిలో ప్రమాదం తప్పింది.

## ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎమ్మార్వో

**యలమంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం యలమంచిలి పరిధిలో గల ఏటికొప్పాక, సోమలింగపాలెం, బయ్యవరం, పులపర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను యలమంచిలి తహశీల్దార్ రాణి అమ్మాజీ పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. 18సం.లు నిండిన ప్రతీ పౌరునికి ఫారం-6 ద్వారా ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే ద్వారా ఓటరు నమోదు చేయాలని, అర్హులైన కొత్త ఓటర్ల పేరు, వివరాలతో జాబితా తయారు చేసి వారందరూ నమోదయ్యేలా చూడాలన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి జాబితా నుంచి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాల న్నారు. బూత్ స్థాయి అధికారులతో వారివారి పరిధిలో ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మత్స్యకార సమస్యల పరిష్కారానికి హామీ

### జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

**ఎస్.రాయవరం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని మత్స్యకార గ్రామమైన బంగారమ్మపాలెం గ్రామంలో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో మాట్లాడిన ఆమె మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేటకు వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారని మా గంగమ్మ తల్లి దగ్గరకు వెళ్లడానికి ఇంకొకరి అనుమతి తీసుకుని వెళ్లాలా అని మత్స్యకారులు ప్రశ్నించగా ప్రభుత్వం మీకు అండగా ఉందని వేటకు వెళ్లలేని సమయంలో తగిన పారితోషికం నేవీ వారితో మాట్లాడి ఇప్పిస్తామని తెలిపారు. మీకు ఉన్న సమస్యలు పరిష్కారం కోసం కలెక్టర్ ఆఫీసుకి రావచ్చునని ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతి కోసం ఉం దని ఆమె సూచించారు. కాబట్టి మీకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా మమ్మల్ని సంప్రదిం చమని అలాగే మత్స్యకార సంఘాల నిధులను విడుదల చేశామని తెలిపారు. స్థానిక మత్స్యకారు లు మాట్లాడుతూ ఉన్న ఏడు సంఘాలకు గాను ఆరు సంఘాల నిధులు విడుదల చేశారని ఒక సంఘం యొక్క నిధులు విడుదల కాలేదని అలాగే సంఘం యొక్క నిధుల పరిమితి పెంచమని కోరారు. ఆరు సంఘాల నిధులు విడుదల చేశామని మిగిలిన ఒక్క సంఘం నిధులు పెంచడం ఇప్పుడు కుదరదని మిగిలిన ఒక్క సంఘం నిధులు విడుదల చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో జయరాం, ఎస్డీసీ (నేవీ) లక్ష్మణమూర్తి, ఎస్. రాయవరం తహశీల్దార్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితునికి అండగా జనసైనికులు

**మాడుగుల, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మాడుగుల మండలం ఎల్.పొన్నావోల్ పంచాయితీ పొన్నావోల్ గ్రామంలో ఇటీవల గంటమ్మాలా ఈశ్వరావు డ్రైవర్ పనిచేస్ పూరిం డ్లు (కమ్మల పాక) ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూ ట్ అయ్యింది. దీంతో ఇంట్లో ఉన్న సామాన్లు రూ.30వేలు మొత్తం కాలి పోయాయి. జన సైనికులు, నాలుగు మండలాల నియోజక వర్గం జనసైనికులు మొత్తం 28600 కూడు కొని జెఎస్పీ వారియర్స్, మాడుగుల జన సైనికులు ఆధ్వర్యంలో రూ.28600లు గంటమళ్ళ ఈశ్వరరావు కుటుంబానికి అందచేశారు. వారి కుటుంబానికి జన సేన ఎప్పుడూ అండగా ఉంటుందని నాలుగు మండలాల జన సైనికులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన కమిశెట్టి గణేష్‌కి జనసైనికులు అభినందనలు తెలిపారు.

## ర్యాపర్‌కింగ్‌తో రైడర్ ఆంథమ్

**విశాఖపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

బైక్ వీక్‌లో రైడర్ ఆంథమ్ 2.0ని రూపొందించిన ర్యాపర్ కింగ్‌తో రైడర్‌ను పెట్రోనాస్ లూబ్రికెంట్స్ ఇండియా ప్రారంభించినట్లు ఆ సంస్థ మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. పీఎల్ఐపీఎల్ నుంచి వస్తోన్న ఈ ఆయిల్ ఇప్పుడు భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బైకింగ్ ఫెస్టివల్ డిసెంబర్ రెండు, మూడు రోజులలో గోవాలోని వెగటార్లో జరిగింది. ఈ రైడర్ ఆంథమ్ వల్ల బైకింగ్‌లో దేశ వ్యాప్తంగా రైడర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**మాడుగుల డిసెంబరు 4 ప్రభాతవార్త**



మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల చీడికాడ మండలం గండివరం నుంచి వీరభద్రపేట వరకు సుమారు రూ.35 లక్షలతో నిర్మించనున్న తారు రోడ్డుకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఉపముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు కృషితో ఈ రోడ్డు మంజూరు అయిందని ఎంపీపీ కురచా జయమ్మ నారాయణ మూర్తి చెప్పారు. ఈ సందర్భంగా జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి జానకిరామ్‌తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావు పిఏసిఎస్ అధ్యక్షులు మోసూరు సన్నిబాబు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సూర్యనారాయణ, ఎంపీటీసీ గెంజి స్వాతి బాలాజీ, వీరభద్ర పేట సర్పంచ్ నరసింహమూర్తి, పోతల రమణ కండివరం గ్రామ కమిటీ అధ్యక్షులు సుంకర కొండబాబు, మాజీ సర్పంచ్ ముత్యాల నాయుడు వైసీపీ నాయకులు, స్కూలు కమిటీ చైర్మన్, నీటి సంఘం నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొని ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## గీతా జయంతి ఉత్సవాల సందర్భంగా ఊరేగింపు

**యలమంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో కొత్తపేట రామాలయం వద్ద గల గీతా సేవా ట్రస్ట్ నిర్వాహకులు శిష్టా సోమయాజులు ఆధ్వర్యంలో నిర్వహించిన గీతా జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామాలయంలో గాయత్రీ పరివార్ సభ్యులు హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రధాన రహదారి, పురవీధుల్లో గీత ఉపదేశకులు శ్రీ కృష్ణ పరమాత్మ చిత్రపటం ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ పిల్లా త్రినాధ్, న్యాయవాది కూనిశెట్టి శ్రీనివాస్, అప్పికొండ చిన్నారావు, సత్యనారాయణ, లాలం సురేంద్ర, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల శత జయంతి ఉత్సవాలు

**యలమంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



పట్టణంలో ఆదివారం ఘంటసాల శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను ముఖ్య అతిధులుగా టిడిపి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, ఎంపిపి బోదెపు గోవింద్, ప్రముఖులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం సీనియర్లకు, జూనియర్లకు రాష్ట్ర స్థాయి పాటల పోటీల ను నిర్వహించారు. ఈ పోటీల్లో జూనియర్ విభాగం నుండి సుమారు 40 మంది పాల్గొన్నారు. ఈ పోటీలలో సీనియర్ విభాగంలో ప్రధమ విజేతగా డి.ధీరజ్, జూనియర్ విభాగంలో సి.హెచ్. అప్పారావులకు అలాగే ద్వితీయ, తృతీయ విభాగాలలో గెలుపొందిన విజేతలకు కూడా ప్రముఖు లు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జబర్దస్త్ నటుడు సత్తిపండు బృందం ప్రదర్శించిన స్కిప్ట్ చూపరులను ఆకట్టుకున్నాయి. వైసీపీ పట్టణ అధ్యక్షులు బి.ఎర్రయ్య దొర, వైసీపీ నాయ కులు మాజీ జెడ్పిటిసి శ్రీధర్, ఘంటసాల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథం, ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శన

**పీఎం పాలెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం. నుంచి జోష్ డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శన నిర్వహించారు.

ఘనంగా మరిడిమాంబ ఆలయ ప్రతిష్ట

## తరలివచ్చిన భక్తులు... భారీ అన్నసమారాధన

**నక్కపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఉన్న మరిడిమాంబ ఆలయ మరమ్మత్తుల అనంతరం ఆదివారం పూజా కార్యక్రమాలు, వేద మంత్రాల నడుమ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయ ప్రతిష్టతకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు దర్శించుకున్నారు. వీరితో పాటు



వైకాపా నాయకులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగారాజు, ఎంపీటీసీ గంటా తిరుపతి రావు, రోకళ్ల శ్రీనివాసరావు, కరణం ఈశ్వరరావు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు కోలాటాలతో అలరించారు. భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించగా చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## ఆలయ నిర్మాణానికి వితరణ

**నక్కపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



నక్కపల్లి వీవర్స్ కాలనీ వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వినాయకుని ఆలయ నిర్మాణానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు సహాయాలు అందజేస్తున్నారు. ఆలయ ఆవరణలో బోరు నిర్మించేందుకు బాలుకుల రాజబాబు, లక్ష్మిప్రసన్నలు రూ.36వేలు వితరణగా అందజేశారు. వీరిని కమిటీ సభ్యులు మామిడి వరహాలు బాబు, బద్రి మహేష్, రాజబాబు, వెంకటరమణ, రాధాకృష్ణ, త్రిమూర్తులు అభినందించారు.

## ఘనంగా ఘంటసాల జయంతి

### విజేతలకు బహుమతుల పంపిణీ



**నక్కపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

అమర గాయకుడు ఘంటసాల జయంతి వేడుకలు మండలంలోని డిఎల్ పురం హైస్కూల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పువ్వుల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీషు క్లబ్ వ్యవస్థాపకులు, ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఏడిద వెంకట్రావు చిన్నారుల చేసే ఘంటసాల పాటలను, వారి జీవిత విశేషాలను వివరించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రసాదుల శ్రీను, పిడి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా గణిత ప్రతిభ పరీక్ష



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి ఒరియా మీడియం గణిత ప్రతిభ పరీక్ష ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. చిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని పరీక్షలు నిర్వహించారు. 9, 10 తరగతులకు చెందిన ఒరియా మీడియం విద్యార్థులు 82 మంది పాల్గొన్నారు. సహలాలపుట్టుగ, మండపల్లి, కొళిగాం, భిర్లంగి, రాజపురం, పెద్దమెళియాపుట్టుగ, ఈదుపురం కంద్రవార్డు పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలను ప్రశాంత్ లిమాయి, ఉమాకాంత మహంతి, పెదిని కబిరాజు, రుక్కు ప్రధాన, ఓబి బెహరా, సంతోష్ బెహరా, మినుచంద్ర మండలో తదితరులు పర్యవేక్షించారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

### – ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**మెళియాపుట్టి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ప్రతిరైతు తాను పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు. మెళియాపుట్టి మండలం మెళియాపుట్ట రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రేడ్ ఎ మద్ధతు ధర క్వింటాలకు 2060 రూపాయలు, సాధారణ రకం మద్ధతు ధర 2040 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ప్రతి రైతు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయించా లన్నారు. పారదర్శకంగా ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం రైతులకు రాగి విత్తనాలను రాయితీపై అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ అర్జునరావు, ఎంపిపి ప్రతినిధి ఉదయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ బాలరాజు, జెడ్పీటిసి గోద ఎండయ్య, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాధవరావు, తహశీల్దార్ సరోజిని, వ్యవ సాయాధికారి దానకర్ణుడు, సిఎస్‌డిటి భీమారావు, మండల కన్వీనర్ యోగి, వైస్ ఎంపిపి అప్పారావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ త్రివేణి, పల్లవి, ధాన్యం కొనుగోలు కేంద్రం ఎఎంసి సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## 18 ఏళ్ల నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోండి

### – తహశీల్దార్ మాధవి



**వీరఘట్టం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** 18 ఏళ్లు నిండిన వారు తప్పనిసరిగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ జల్లెపల్లి మాధవి యువతీ యువకులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని తూడి, రేగులపాడు, కత్తుల కవిటి, నడుకూరు తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జల్లెపల్లి మాధవి మాట్లాడుతూ ఓటు ఆయుధం వంటిదన్నారు. ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందాలన్నారు. అనంతరం పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి బిఎల్‌ఓలకు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాదరావు, విఆర్వోలు, బిఎల్‌ఓలు ఉన్నారు.

## ఐక్యమత్యంగా మెలగాలి




**కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** కళింగ వైశ్య సామాజికవర్గమంతా ఐక్యమత్యంగా మెలగాలని టీడీపీ కళింగ వైశ్య బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆదివారం విశాఖపట్నంలో జరిగిన కళింగ వైశ్య వనభోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన కులపెద్దలు చేసిన సేవలే ఈనాటి ఈ ఐకమత్యమన్నారు. శ్రీకాకుళంలో లక్షమందితో ర్యాలీని నిర్వహించడం ద్వారా బిసిల జాబితాలో మనం కలవడం జరిగిందన్నారు. ఇదంతా పార్టీలకు అతీతమన్నారు. మన హక్కుల సాధన కోసం చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఈయనకు పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## కరకట్టలు నిర్మించాలి

**గార, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మండంలోని వంశధార నది ఒడ్డున కరకట్టలు నిర్మించాలని బూరపల్లి, సాలిహుండం, గార, వమరవల్లి, కళింగపట్నం పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. గతంలో వంశధార వరదలతో ముంపునకు గురై ఈ గ్రామాల రక్షణకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కరకట్టలుకు నిధులు మంజూరు చేశారు. అయితే సుమారు పది సంవత్సరాలైనా ఈ పనులు జరగలేదు. ఇప్పటికైనా ఈ కరకట్టలు నిర్మించి ఈ గ్రామాల ముంపునకు గురి కాకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేటి కాలంలో సంస్కృతి ప్రచారం చాలా అవసరం



**రేగిడి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** శ్రీకాకుళం పట్టణంలో గల అనంత భారతి ఆర్ష విజ్ఞాన వాటికలో సంస్కృత భారతి సమావేశం అధ్యక్షులు భాస్కరభట్ట శ్రీరామశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాశిష్ట కార్తికేయ సాంస్క్రిట్ ప్రమాణపత్ర వితరణ చేశారు. శ్రీకాకుళం పట్టణ కార్యదర్శి యోగేశ్వరరావు పరీక్షలను నిర్వహించే విధానం గూర్చి తెలియజేస్తూ ఈ నెల 20వ తేదీ వరకు సంస్కృత భారతి పరీక్షలకు ఫీజు కట్టే అవకాశం ఆన్‌లైన్ ద్వారా ఉందని తెలిపారు. ఈపరీక్షలు ఫిబ్రవరి నెలలో జరుగుతాయని అన్నారు. అధ్యక్షులు భాస్కరభట్ల శ్రీరామశర్మ మాట్లాడుతూ నేటి కాలంలో సంస్కృత పరీక్షలకు ఎక్కువ మంది హాజరై మన సంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టాలని కోరారు. వివరాల కోసం 94401499800, 9490257079 నెంబర్లుకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంజని, సుకన్య పాల్గొన్నారు.

## బోరు సదుపాయం కల్పించాలి

**వీరఘట్టం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** తమ వీధిలో తాగునీటి బోరు సదుపాయం కల్పించాలని మండల కేంద్రంలోని జగజ్జీవన్‌రామ్ కాలనీకి చెందిన పలువురు దళితులు అధికారులను కోరుతున్నారు. జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ ప్రాంగణంలో ప్రజల సౌకర్యార్థం కోసం ఇటు బోరు సదుపాయం కల్పించి నప్పటికీ ప్రాంగణంలో అభివృద్ధి పనులు జరగడం వలన అభివృద్ధి పనులు కారణంగా మట్టి ద్వారా బోరుబావి కప్పిపోవడం వలన నీటి కోసం అవస్థలు పడుతున్నట్లు ఆరోపించారు. మంచినీటి పథకం ద్వారా తాగునీరు సరఫరా అవుతుందని, దీనికి తోడు మంచినీటి బోరు బావి కూడా ఉంటే బాగుంటుందని దళితులు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా గ్రామాల్లో గీతా జయంతి ఉత్సవాలు



**నరసన్నపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ఇస్కాన్ శ్రీకాకుళం సంస్థ లక్ష్మీపతి గౌరంగదాస్ ఆశీస్సులతో నరసన్నపేట శ్రీరాధాకృష్ణ ఆధ్మాత్మిక కేంద్రం శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు రెండు రోజులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా స్థానిక సౌభాగ్య లక్ష్మి కళ్యాణ మండపంలో నరసన్నపేట మండల పరిధిలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలుపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ ప్రభు మాట్లాడుతూ సర్వమాన సౌభ్రాతత్వం కోసం భగవద్గీత ఎంతో దోహదపడుతుందని మానవాళికి దిశా దశను నిర్దేశిస్తుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచి భగవద్గీతపై పట్టు సాధిస్తే క్రమశిక్షణ, జ్ఞాపకశక్తి కలిగి ఉత్తమ ఆధ్యాత్మిక విద్యార్థిగా తీర్చిదిద్దుతారని తెలిపారు. నిర్వాహకులు శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ భగవద్గీత పవిత్ర గ్రంథమే కాకుండా సర్వమానవాళికి దివ్య ఔషదంగా పని చేస్తుందని తెలిపారు. సంఘంలోని నిరుత్సాహాన్ని పారద్రోలి నూతన ఉత్తేజం నింపుతుందని తెలిపారు. నడగాం రామాలయంలో గీతాజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రామాలయ పురోహితులు గోవింద్‌బాబు ఆధ్వర్యంలో హోమగుండం వద్ద లుకలాపు నరసింగరావు దంపతులు పూజలు నిర్వహించగా నగర సంకీర్తనలు, భజనలు పలు కార్యక్రమాలను డొంకాన అప్పన్న, గొట్ట మల్లేశు, లుకలాపు మురళి, లుకలాపు అప్పారావులు నిర్వహించారు. నడగాం సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రవికుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సహాయం



**మందస, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మందస మండలంలో లోహరిబంద పంచాయతీ గొల్లలపాలెం గ్రామంలో కబడ్డీ క్రీడాకారులకు యూనిఫామ్ డ్రస్సులు కావాలని స్థానిక టీడీపీ నాయకులు, పలాస నియోజకవర్గపు మత్స్యకార నాయకులు జుత్తు తాతారావు దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించి జెటిఆర్ యువసేన సభ్యులను పంపించి 8 వేల రూపాయలు ఆ గ్రామ కబడ్డీ క్రీడాకారులకు అందజేయడం జరిగింది. తాతారావు విద్య మరియు క్రీడల పట్ల ఎల్లప్పుడూ సహాయ సహకారాలు చేస్తుంటారని గొల్లలపాలెం యువత కొనియాడారు. ఈ కార్యక్రమంలో మందస మండల తెలుగు యువత అధ్యక్షులు శివంగి వాసు, పలాస నియోజకవర్గ యాదవ సామాజిక వర్గ యూత్ అధ్యక్షులు సారా రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్దలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. తాతారావుకు ధన్యవాదాలు తెలిపారు.

## జలజీవన్ పథకం పనులకు భూమిపూజ



**సంతబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం, నౌపడ పంచాయతీ సీతానగరం గ్రామంలో 34 లక్షలతో ఏర్పాటు చేయనున్న జలజీవన్ పథకం పనులకు సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ పథకం అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి 2 బత్సల సుధాకర్, ఎంపిటిసి 1 ప్రతినిధి లోపింటి రాములు, వైస్ సర్పంచ్ వాడరేవు రవికుమార్, గ్రామపెద్దలు బత్సల చిన్నబాబు, రిక్క బాబ్జి, పంచాయతీ కార్యదర్శి నీలాపు శ్రీనివాస్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబాలకు అండగా

## భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్



**కొత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామానికి చెందిన దుంపల వెంకటరావు గత నెల 13న అనారోగ్యంతో బాధ పడుతూ చనిపోవడంతో తన భార్య నిర్మలతో పాటు ఇద్దరు పిల్లలు ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని మృతుడు వెంకటరావు భార్య నిర్మలకు రూ.15వేల రూపాయలను స్థానిక సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే గూనభద్ర గ్రామానికి చెందిన పాలక మణి క్యాన్సర్‌తో బాధ పడుతుండగా సమాచారం తెలుసుకున్న భగత్‌సింగ్ ట్రస్ట్ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆమెకు 15వేల రూపాయలు అందించడం విశేషం. దీంతో పాటురెండు కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందజేశారు. చాలా కాలంగా ఇప్పటికే మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆపదలో ఉన్న నిస్సహాయ కుటుంబాలకు ఎంతగానో సాయం అందిస్తున్న భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పట్ల మండలంలో పలువురి నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ఎ.రంజిత్ కుమార్, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించిన టీడీపీ



**సారవకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మాజీ సిఎం (టీడీపీ) ఎన్.చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుడితి, అవలంగి, చీడిపూడి ఎబిసి కేంద్రం వద్ద ఎపి రాష్ట్రానికి వైఎస్సార్ పార్టీ సీఎం జగన్మోహన్‌రెడ్డి నియంత పాలన, నిరంకుశ పాలన, రాక్షస పాలన, గుండాపాలన, పిచ్చి తుగ్లక్ పాలన వలన ఇదే ఖర్మ ఈ రాష్ట్రానికి పట్టిందని పరిపాలన విధానంపై ఎంపి రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎంఎల్‌ఎ బగ్గు రమణమూర్తి సభకు హాజరై విమర్శించి ప్రసంగించారు. స్థానిక సర్పంచ్ పి.శంకరరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఎం.మురళి, ధర్మాన తేజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కె.వెంకటరమణ, జనార్ధనరావు, మాజీ సర్పంచ్ జి.ఝాన్సీరాణి, అనేకమంది ప్రజలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారం పెంచేస్తూ అనవసరమైన పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి శూన్యంగా మిగిల్చారన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి



**కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కొత్త జాబితాల్లో ఓటరుగా నమోదు కావాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బూత్‌స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్‌ఓలు ఓటు నమోదు ప్రక్రియలో బాధ్యతయుతంగా పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జి.ఈశ్వరమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
సోమవారం, 05 డిసెంబర్ 2022

## ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### – ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్





**సంతబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం సచివాలయం 2 ఆర్‌బికెలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దళారీ ధాన్యం కొనుగోలు చేసినట్లు ఏ రైతు నుంచి ఫిర్యాదు వచ్చినా, తెలిసినా సంబంధిత వ్యవసాయ సహాయకులులను సస్పెండ్ చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. మండలంలో అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది సమన్వయంతో ఈ మూడు నెలలు పని చేసి రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వం ధాన్యం కొనుగోలును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని రైతు దగా పడకుండా మద్ధతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత మీ అందరిపైన ఉందన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో ప్యాడి ప్రోక్యూర్‌మెంట్ సిబ్బంది, వ్యవసాయ సహాయకులు రైతులతో గ్రామ సభ పెట్టి ముందుగా అవగాహన కల్పించాలని దువ్వాడ సూచించారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి రైస్ మిల్లర్లు దొంగలు ముఠా ఇప్పటికే అడ్డదారిలో ధాన్యం సేకరణచేస్తున్నట్లు తెలుస్తుంది. మిల్లులపై దాడులు చేయండని తహశీల్దార్ చలమయ్యకు ఎమ్మెల్సీ ఆదేశించారు. ఏ మిలులోనైనా అక్రమంగా ధాన్యం నిల్వలు గుర్తిస్తే వెంటనే సీజ్ చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయాధికారిణి శ్రీలక్ష్మి మండలంలో కొనుగోలు కేంద్రాలు వివరాలు తెలియజేస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో జగనన్న సమగ్ర బూహక్కు పత్రాలను రైతులకు ఎమ్మెల్సీ అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వైసిపి మండల కన్వీనర్ కోత సతీష్, వైస్ ఎంపిపి పొందల రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్‌లు పిలక రవికుమార్‌రెడ్డి, మార్పు నాగభూషణరావు, తహశీల్దార్ చలమయ్య, ఎంపిడిఓ ఉమాసుందరి, స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, అధికారులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో కనిపించని బెర్మ్‌లు



**ఆమదాలవలస, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలో ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి బొడ్డేపల్లిపేట జంక్షన్ వరకు నిర్మించిన ఎబి రోడ్డు రహదారి పనులు అధ్వాన్నంగా మారాయని ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాలు చేపట్టి నాలుగు నెలలు గడవకముందే రోడ్డు మొత్తం గుంతలుగా తయారై ప్రయాణానికి ఇబ్బందికరంగా మారుతుంది. రహదారి నిర్మాణం చేపట్టే కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా బెర్మ్‌లు నిర్మించాల్సి ఉన్నా ఇప్పటి వరకు నిర్మించలేదు. దీంతో రహదారిపై ప్రయాణించే వాహనాలు బెర్మ్‌లు లేకపోవడం వలన ప్రమాదాలకు గురవుతున్నారు. వాస్తవంగా రహదారికి బెర్మ్‌లు నిర్మించకుంటే ఎటువంటి బిల్లులు చెల్లింపులు చేయరాదు కాని ఇక్కడ ఆర్‌అండ్‌బి శాఖకు చెందిన అధికారులు బెర్మ్‌లు ఏర్పాటు చేయకపోయినా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మరోవైపు వెంకయ్యపేట జంక్షన్, లక్ష్మి జంక్షన్‌లో రోడ్డు బీటలు వారి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారుతుంది. రహదారి నిర్మాణం చేపట్టే కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణం పాటించకపోవడం వలన ఇలా రోడ్డు అధ్వాన్నంగా తయారవుతుందని పలువురు చెబుతున్నారు. రహదారికి బెర్మ్‌లు నిర్మించలేదన్న విషయాన్ని ఆర్‌అండ్‌బి శాఖ ఎస్ఇ వద్ద ప్రభాతవార్త వివరణ కోరగా బెర్మ్‌ల నిర్మించకుంటే కాంట్రాక్టర్‌కు బిల్లులు నిలుపుదల చేస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణాన్ని పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లోపాలు ఎక్కడున్నా సంబంధిత కాంట్రాక్టర్‌తో సరి చేయిస్తామని తెలిపారు.

## మల్లేశంకు ఘన సన్మానం




**మందస, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** గీతాజయంతి సందర్భంగా మకరజ్వోల గ్రామంలో పి.మల్లేశం మాస్టర్ గాయత్రి చారిటబుల్ ట్రస్టు అధినేత కొర్ల కన్నారావు మరియు ట్రస్టు సభ్యులు మార్పు వెంకటేశం, మార్పు మన్మధరావు, గ్రామపెద్దలు బమ్మిడి కర్రయ్య, బమ్మిడి ఖగేష్, భూపతి, మధుబాబు, దామోదర్, కలిసి మల్లేశం మాస్టర్ (గీతా బోధకులు) శాలువ కప్పి గౌరవించారు. ఈ సందర్భంగా కొర్ల కన్నారావు భగవద్గీత బుక్స్ పెద్దస్థాయిలో ఇవ్వడం జరిగింది. చారిటబుల్ ట్రస్టు సేవలను మల్లేశం కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలతో గీతాపారాయణం జరుగుతుంది. తదుపరి ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

## తెలుగు యువత అధ్యక్షుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



**కొత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం, బమ్మిడి గ్రామ పంచాయతీలో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపడుతున్న సంగతి పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం, బమ్మిడి గ్రామంలో ఆదివారం టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు చింతాడ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా తెదేపా నేతలు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వం చారిత్రక అవసరమని తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులు ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే నాయకుడు నారా చంద్రబాబునాయుడని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు చింతాడ కోటేశ్వరరావు, వంబరువెల్లి సన్యాసినాయుడు, ప్రధాన కార్యదర్శి గండెం సూర్యనారాయణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుఎస్‌లో 1 మిలియన్ దిశగా...



అడివి శేష్ హీరోగా నటించిన తాజా చిత్రం హిట్ 2. మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రానికి శైలేష్ కొలను తెరకెక్కించారు.. అయితే ఈచిత్రం శేష్ కెరీర్‌లోనే భారీ ఓపెనింగ్స్ అందుకుంది.. ఈ వారాంతంలో కూడ అదర గొట్టింది.. ఈచిత్రం యుఎస్‌లో అదిరేటి స్థాయిలో ప్రీమియర్స్, డే1తోనే హాఫ్ మిలియన్ మార్క్‌కు వచ్చేసింది. కాగా అనంతరం మూడు రోజుల్లో వసూళ్లతో 1 మిలియన్ మార్క్ దిశగా ఈచిత్రం దూసుకెళ్తోందని మేకర్స్ అంటున్నారు.

## 200 కోట్ల క్లబ్ దిశగా 'దృశ్యం-2'

ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరో అజయ్‌దేవగన్ దృశ్యం-2 విడుదలై మూడో వారంకు బాక్సా ఫీసు వద్ద సంచలనం రేపుతోది.. స్టార్ హీరో అజయ్‌దేవగన్ మరసారి బాక్సాఫీసు వద్ద తన సత్తాచాటుకున్నారు. తాజా వసూళ్లతో ఈచిత్రం రూ.175 కోట్ల మ్యాజికల్‌మార్క్‌ను అధిగమించి



రానున్న రోజుల్లో కొత్త రికార్డులను రాయనుందని తెలుస్తోంది.. ఈచిత్రం రూ.200 కట్లో క్లబ్‌లోకి చేరే అవకాశాలున్నాయని తెలిసింది.. కాగా మోహన్‌లాల్ దృశ్యం-2కి అధికారిక రీమేక్ అయిన ఈసినిమాలో శ్రియాశరణ్, టబు, అక్షయ్‌ఖన్నా, ఇషితా దత్తా , మృణాల్ జాదవ్, రజత్ కపూర్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహించిన ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన సంగతి విదితమే.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు సిద్ధం



విజయ్ దేవరకొండ హీరోగా నటించిన స్పోర్ట్స్ డ్రామా 'లైగర్'.. ఈ పాన్‌ఇండియా మూవీ భారీ అంచనాల మధ్య దేశవ్యాప్తంగా విడుదలై డిజాస్టర్‌గా నిలిచింది.. ఈచిత్రానికి ప్రముఖ దర్శ కుడు పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం.. ఈచిత్రం వరల్డ్ టెలివిజన్న ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకుల ముం దుకు రాబోతోంది.. డిసెంబర్ 11న సాయం త్రం 6గంటలకు స్టార్‌మాలో ప్రసారం కానుంది.. బాలీ వుడ్ బ్యూటీ అనన్యపాండే ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో విజ య్‌కు తల్లిపాత్రలో మ్రుఖ నటి రమ్యకృష్ణ నటిం చారు. బాక్సింగ్ దిగ్గజ ఛాంపియన్ మైక్‌టైసన్ గెస్ట్ రోల్‌లో కన్పించిన సంగతి విదితమే. చార్మీ కౌర్, కరణ్‌జోహార్, పూరి జగన్నాథ్, అపూర్వ మెహతా కలిసి ఈచిత్రాన్ని నిర్మించారు.



న్యూ ఫొటోలుక్ మీనాక్షి చౌదరి

## హోంబలే ఫిల్మ్స్ తొలి తమిళ చిత్రం



ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ తన తొలి తమిళ చిత్రం వెంచర్‌ను కన్ఫర్మ్ చేసింది.. సుమన్ కుమార్ రచన, దర్శకత్వం వహించిన ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. విప్లవాత్మకమైన డ్రామాగా తెర కెక్కుతున్న ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభంకానుంది. ఎమ్మెస్ భాస్కర్ కూడ ఈచిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈచిత్రానికి సీన్ రోల్డన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ ఉత్తమ నటి అవార్డు గ్రహీత కీర్తి సురేష్ హీరోయిన్‌గా, రఘు తథా అనే టైటిల్‌తో హోంబలే ఫిల్మ్స్ తమిళ చిత్రాన్ని ప్రకటించింది.

vaartha.com




## పవర్‌స్టార్, సుజీత్ సెన్సేషనల్ ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రస్తుతం చేస్తున్న భారీ ప్రాజెక్టులపై తాజాగా భారీ అంచనాలు నెలకొంటున్నాయి.. ఆదివారం దిగ్గజ నిర్మాణ సంస్త డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి భారీ అనౌన్స్‌మెంట్ రానుంది అని తెలవటంతోపాటు పవన్, యంగ్ డైరెక్టర్ సుజీత్ సినిమా నుంచే అని టాక్ రావటం కూడ జరిగింది.. ఈ క్రేజీ ప్రాజెక్టు అధికారికంగా అనౌన్స్ అయ్యింది. దీనికి సంబంధించి ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో అనౌన్స్ అయ్యింది.. ఈచిత్రాన్ని సుజీత్ రచన, దర్శకత్వం అందిస్తున్నట్టు మేకర్స్ కన్ఫర్మ్‌చేశారు. పవన్ నిల్చొని ఉన్న పోస్టర్‌ను చూస్తుంటే ఓ గన్ కన్పిం చటం క్రేజీగా మారింది..ఈ ప్రాజెక్టు గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

**మన జీవితంలోని మొదటి ప్రేమ మ్యాజిక్, అందమైన రొమాంటిక్ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేం.. అలాంటిజ్ఞాపకాలను మరోసారి గుర్తుచేస్తూ యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'గుర్తుందా శీతాకాలం' .. చినబాబు, ఎంఎస్‌రెడ్డి సమర్పణలో శ్రీ వేదాక్షర, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యంగ్, టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్, పాన్‌ఇండియా యాక్ట్రెస్ తమన్నా భాటియా, మేఘా ఆకాష్, కావ్యశెట్టి, ప్రియదర్శి, సుహాసిని నటిస్తున్నారు. కన్నడ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ నాగశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు ఈచిత్రాన్ని చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖరన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. డిసెంబర్ 9న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా డైలాగ్ రైటర్ లక్ష్మీభూపాల్ మీడియాతో ముచ్చటించారు.. ఆయన మాటల్లోనే.. మీకోసం..**

11 ఏళ్ల క్రితం అలా మొదలైంది.. సినిమాచేశాను. ఆ తర్వాత చందమామ కథలు వంటి లవ్‌స్టోరీరాశాను.. తర్వాత ఫ్యామిలీ, విలేజ్ స్లాంగ్ వంటి సినిమాలు, పొలిటికల్ ఇలా డిఫరెంట్ సబ్జెక్టు కథలతో చాలా సినిమాలకు రాశాను.. అయితే నా కెరీర్ స్టార్టింగ్ నుంచి ఇప్పటి వరకు రాసిన జోనల్ మళ్లీ రాయలేదు.. నేను ఏసినిమాకైనా కథ రాయాలి అంటే ఆ కథ నాకు ఇన్స్పిరేషన్ కల్గించాలి.. అలాగే ఆ కథలోని కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉండాలి... లవ్ స్టోరీ గానీ, పొలిటికల్ స్టోరీ గానీ ఫ్యామిలీ డ్రామాగానీ,, యాక్షన్‌గానీ, ఏదైనా గానీ చూసే ఆడియెన్స్



## ప్రతిఒక్కరికీ కనెక్ట్ అవుతుంది


ఎమోషన్‌గా కనెక్ట్ అయినపుడే మనం సక్సెస్ అయినట్టు. ఈసినిమా గీతాంజలి జోనర్‌ను టచ్ చేసినా కంప్లీట్ ఎంటర్‌టైన్ మెంట్‌తోపాటు ఎమోషన్ కల్గించే ఫీల్‌గుడ్ మూవీగా ఉంటుంది. ఈసినిమా చూసే ప్రేక్షకులకు వారి మనసుల లోతుల్లోకి తీసుకెళ్లే విధంగా ఈ కథ ఉంటుంది.. ఈ సినిమాలో మూడు వేరియషన్స్ ఉంటాయి. చాలా నాచరుల్ త్రీ ఏజ్ గ్రూప్స్ కలిపిన ఒక మంచి లవ్‌స్టోరీనే గుర్తుందా శీతా కాలం.. గతంలో మనం చూసిన నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్, ప్రేమమ్ వంటి సినిమాలు10 సంవత్సరాల కోసారి కూడ రావు.. ఇలాంటి సినిమాలకు కరెక్ట్‌గా ప్రొగెక్ట్‌చేసే ఆర్టిస్టులు దొరకాలి.. ఈసినిమా లో సత్యదేవ్ అద్భుతంగా నటించా డు..సత్యదేవ్ నాకు తన చిన్నప్పటి నుంచి తెలుసు. తను మా ఇంట్లో మనిషిలా ఉంటాడు.. తనకు 90 ఇయర్స్ క్యారెక్టర్ ఇచ్చినా , 19 ఇయర్స్ క్యారెక్టర్ ఇచ్చినా కూడ చాలా చక్కగా చేయగలడు.. ఈ మధ్య ప్రేక్షకులు రిమేక్ చిత్రాలే ఎక్కువ చూస్తున్నారు.. ఆర్టిస్టులు కూడ రీమేక్ సినిమాలను ఛాలెంజ్‌గా తీసుకుని పోటీపడి నటిస్తున్నారు. ఎందుకంటే రీమేక్‌లో ఆర్టిస్టులు నటించిన దానికంటే ఇంకా బెటర్‌గా చేయాలని ట్రైచేస్తారు. అపుడు సినిమా బాగా వస్తుంది.. అలా చేసిన ఈసినిమా కూడ 90శాతం ఒరిజినల్ ఉండేలా సినిమాను రెడీ చేశాం.. ఈసినిమాకు చాలా బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూట్ చేశారు. ఈసినిమాలో అందరూ చాలా చక్కగా నటించారు. మ్యూజిక్, కెమెరా పనితనం ఇలా ప్రతిఒక్కటీ ఈసినిమాకు చక్కగా కుదిరాయి.. సెన్సిబుల్ హార్ట్ ఉన్న ప్రతి ప్రేక్షకుడికి ఈసినిమా కచ్చితంగా కనెక్ట్ అవుతుంది.. ఇపుడున్న ఆడియెన్స్‌కు నచ్చేవిధమైన సినిమా తీయాలంటే స్ట్రాంగ్‌కంటెంట్ ఉండాలి. అలాగే మనం చూపించే దాంట్లో ఎమోషన్ ఫేక్ ఉండకుండా హానెస్ట్‌గా ఉంటే ఆడియెన్స్ సినిమాను చూడగలుగుతారు.. అపుడే మనం సక్సెస్ అయినట్టు..నన్ను చాలా మంది పెద్ద నిర్మాతలు డైరెక్టర్ చేయమని అడిగారు. కానీ నాకు డైరెక్షన్ చేయాలని థాట్ వచ్చినపుడే నేనుచేస్తాను. ఆ టైం ఎపుడు వస్తుందోచూడాలి.. చిరంజీవిలాంటి స్టార్‌కి డైలాగులు రాస్తున్నపుడు నాకు ఎక్కవ ప్రెజర్ ఉండదు కానీ, ఎగ్జయిట్ మెంట్ ఉంటుంది. ఎందుకంటే నేను రాసిన డైలాగులు చిరంజీవిగారి నోటి నుంచి వస్తేఎలా ఉంటుందనే ఎగ్జయిట్‌మెంట్‌తో రాస్తాను. ప్రతి మనిషికి ఒక లక్ష్యం ఉంటుందని అంటారు. కానీ నాకు జీవితంలోఎటువంటి గోల్స్ లేవు.. కానీ నాకు మంచి సినిమాలకు కథలు రాయాలి , నేను వెళ్లిపోయిన తర్వాత కూడ ఆ సినిమాలు ప్రేక్షకులకు గుర్తుఉండాలని కోరుకుంటాను.. అయితే నేను ఏ సినిమా చేసినా డెడికేటెడ్‌గా 100శాతం ఎఫర్ట్‌పెట్టి వర్క్ చేస్తాను.. అంతే తప్ప నాకు ఎటువంటి లక్ష్యాలంటూ ఏమీ లేవు. అందరూ ఈచిత్రం టైటిల్ గురించి అడుగుతున్నారు. అయితే ఎండాకాలంలో ప్రేమికులకు లవ్‌స్టోరీ బాగోదు. వానాకాలం, లవ్ అనేది పెళ్లైనవాళ్లకు మాత్రమే బాగుంటుంది.. శీతాకాలంలో లవ్‌స్టోరీ మాత్రం ప్రేక్షకులకు పర్ఫెక్ట్ ఉంటుంది. కాబట్టి ఈసినిమాకు ఈ టైటిల్ పెట్టారు. నెక్స్ట్ ప్రొడక్షన్‌లో నేను వేరే వాళ్ల కలిసి మరీచిక సినిమా చేస్తున్నాను.. ఈ సినిమా షూటింగ్ అయిపోయింది.. పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది.. ఇందులో అనుపమ, రెజీనా, విరాజ్ అశ్విన్, ఇలా ఇందులో ఇద్దరు హీరోలు, ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ వారి బ్యానర్‌లో అన్నీ మంచి శకునములే సినిమా చేస్తున్నారు. అలాగే నందినిరెడ్డి చేసే ప్రతిసినిమాకు కూడ రాస్తున్నాను.

## 'ఏ జర్నీ టు కాశీ' ట్రైలర్

వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్యనరావు, అలెగ్జాండర్ సాల్నికోవ్, ప్రియా పాల్వాయి, ఖ్యాతిలీన్ గౌడ్ ముఖ్యతారాగణంతో మునికృష్ణ దర్శకత్వంలో రొరడ్ల బాలాజీ , శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఏ జర్నీ టు కాశీ... ఈచిత్రం డిసెంబర్ 17న విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం మేకర్స్ విడుదల చేశారు.. అనంతరం హీరో చైతన్యరావు మాట్లాడుతూ, ఈచిత్రం నా కెరీర్ ప్రారంభంలో చేసిన చిత్రం అన్నారు. చాలా మంచి కథ అని చెప్పారు. నాకు ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శకుడు మునికృష్ణగారికి నిర్మాతలు బాలాజీగారికి శ్రీధర్‌గారికి ధన్యవాదాలు అని తెలిపారు. ఇది చాలా అరుదైన చిత్రమన్నారు. మంచి కంటెంట్ ఉన్న చిత్రమని, ఇలాంటి చిత్రాలు ఇంకా రావాలన్నారు. కంటెంట్ ఉన్న చిత్రాలను ప్రేక్షకులు బాగా అదరిస్తారని అన్నారు. చాలా రియలిస్టిక్‌గా నాచురల్‌గా ఉంటుందన్నారు. ఈచిత్రం పనోరమా ఫిల్మ్‌ఫెస్టివల్‌లో టాప్25 లిస్ట్‌లో నిలిచిందన్నారు. కోలీవుడ్ ఫిలిం ఫెస్టివల్‌లో విన్నర్‌గా నిలిచిందని తెలిపారు. అందరూ చాలా బాగా నటించారన్నారు. డిసెంబర్ 17న విడుదల అవుతుందని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఈచిత్రం చాలా అరుదైన చిత్రమన్నారు. మంచి సినిమా నిర్మించామనే తృప్తి మాకుందని అన్నారు. అందరూ ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ముని కృష్ణ, హీరోయిన్ ఖ్యతిలీన్ తదితరులు మాట్లాడారు.



## 'కాంతారా' లవర్స్‌కు శుభవార్త



కన్నడ ప్రముఖ నటుడు రిషబ్‌శెట్టి హీరోగా నటిస్తూ స్వయంగా నిర్మించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'కాంతారా'.. కన్నడలోసూపర్‌హిట్ అందుకుని అనంతరం తెలుగుతోపాటు ఇతర భాషల్లో కూడ గ్రాండ్‌గా రిలీజై అద్భుత విజయాలు రాబట్టుకుంది.. వరల్డ్‌వైడ్‌గా ఏకంగా రూ.1400 కోట్లకు పైగా కలెక్షన్ సొంతం చేసుకుంది.. ఈచిత్రం ఆడియెన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.. ఇటీవల ఈచిత్రం ఓటిటి లోకి వచ్చేసింది.. కాగా ఓటిటిలో రిలీజ్ అయిన తొలి రోజు నుంచి 'వరాహ రూపం ఒరిజినల్ వెర్షన్ సాంగ్ కోసం ఆడియెన్స్, అభిమానులు సోషల్ మీడియా మాధ్యమాల్లో కామెంట్స్ చేస్తున్నారు. చివరగా వీరందరికీ మంచి బూస్ట్‌ఇచ్చేలా వరాహరూపం సాంగ్‌పై దర్శ కుడు,నటుడు రిషబ్‌శెట్టి స్పందించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవుడి దయవల్ల కోర్టు కేసు గెలిచామి, అతి త్వరలోనే ఒరిజినల్ వెర్షన్ వరాహరూపం సాంగ్‌ను ఓటిటిలో కూడ యాడ్ చేస్తామంటూ ఆయన క్లారిటీ ఇచ్చారు. దీంతో ఆడియెన్స్, అభిమానుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది.

## సుకు పూర్వాజ్ 'ఏ మాస్టర్ పీస్'



శుక్ర, మాటరాని మౌనమిది చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా పేరుతెచ్చుకున్నారు. సుకు పూర్వాజ్.. కమర్షియల్‌గా రెండు చిత్రాలు విజయవంతం అయ్యాయి.. ఈ యంగ్‌టాలెంటెడ్ దర్శకుడు తాజాగా తన మూడో చిత్రం ఏ మాస్టర్ పీస్‌కు శ్రీకారం చుట్టారు. సూపర్‌హీరో బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించనున్న ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు.. ఆదివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్‌ను ప్రకటించారు. ఈ దర్శకుడి గత రెండు చిత్రాల్లాగే ఈసినిమా కూడ సరికొత్త కంటెంట్ ప్రెజెంటేషన్‌తో రూపొందను న్నట్టు తెలుస్తోంది.. లైఫ్ ఈజ్ ఏ మస్టార్ పీస్ దట్ యూ క్రియేట్. యూ ఆర్‌ఏ మాస్టర్ పీస్.. బట్ హూ ఆర్ యూ.. వెల్‌కమ్ టు ది వరల్డ్ అఫ్ ఏ సూపర్ హీరో మిస్టర్ వి.. అంటూ ఈ అనౌన్స్‌మెంట్ సందర్భంగా కోట్ చేశారు.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈసినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

## 'సంతోషం' ఈవెంట్‌లో బాలీవుడ్ బ్యూటీ స్టెప్పులు...!



సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డులు 2022కు రంగం సిద్ధమవుతోంది. 20 ఏళ్ల నుంచి ఏటా సినీ పరిశ్రమలో ది బెస్ట్ చిత్రాలను గుర్తించి ఆయా సినిమాల్లో భాగమైన వారికి అవార్డులు ఇస్తూ సత్కరిస్తూ వస్తోంది.. సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలు అన్నింటికీ అవార్డు ఇస్తూ సత్కరిస్తూ వస్తోంది సంతోషం. కరోనా సమయంలో మినహా ఏటా మిస్ కాకుండా ఈఅవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్న సురేష్ కొండేటి ఈసారి ఈ కార్యక్రమాన్ని మరో లెవల్‌కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఓ టాలీవుడ్ సెన్సేషన్ టాలీవుడ్ అవార్డు వేడుకల్లో డాన్స్ చేయబోతోందని ముందుగానే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం ఆమె ఎవరు అనే విషయాన్ని రివీల్ చేశారు.. ఆమె ఎవరో కాదు. బాలీవుడ్ సెన్సేషన్ ఊర్వశి రౌతేలా... ఊర్వశితో ఈసారి సంతోషం ఫిల్మ్ అవార్డుల్లో పెర్ఫామెన్స్ చేయించబోతున్నారు. బాలీవుడ్:లో అనేక సూపర్‌హిట్ సినిమాల్లో భాగమైన ఊర్వశి రౌతేలా వాల్తేరు వీరయ్య సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న ఈసినిమాలో ఆమె ఒక స్పెషల్ సాంగ్‌లో కన్పించబోతోంది.. బాస్ ..వేర్ ఈజ్ పార్టీ అంటూ సాగుతున్న ఫుల్‌మాస్ సాంగ్‌లో ఆమె కన్పిస్తోంది.. అలాగే రామ్ , బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాలో కూడ ఆమె నటిస్తోంది. అయితే ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వకముందే సంతోషం ఫిలిం అవార్డుల వేడుక ద్వారా తెలుగుప్రేక్షకులను అలరించబోతోంది.. కాగా సంతోష్ అవార్డుల వేడుక ఈనెల 26న ఘనంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సుమారు 12 గంటలపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చేలా అనేక కార్యక్రమాలను సురేష్ కొండేటి డిజైన్ చేస్తున్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



పార్వతీపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన పార్వతీపురం పెన్సింగ్ అసోసియేషన్ క్రీడాకారులను ఎమ్మెల్యే అలజంగి అభినందించారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో పెన్సింగ్ అసోసియేషన్ కోచ్ అనిల్ కుమార్ శర్మ శిక్షణలో ఇటీవల రాష్ట్రస్థాయి పెన్సింగ్ పోటీలకు క్రీడాకారులు అర్హత సాధించిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు వారందరికీ మెడల్స్ వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొని విజయంతో తిరిగి పార్వతీపురం చేరుకోవాలని అన్నారు. అలాగే క్రీడలు విద్యార్థులు వ్యక్తిత్వ వికాసానికి, శరీరక దృఢత్వానికి, సెల్స్ కాన్పిడెన్స్‌కి దోహదపడతాయని కాబట్టి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా బాగా రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు వైసిపి సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస రావు, రాంబాబు జోషి, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇదేం రహదారి - ఎంతఘోరం!



శృంగవరపుకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

విశాఖ- అరుకు వెళ్ళే ప్రధాన రహదారిలో ఎస్.కోట -బొడ్డవర రోడ్డు భయాందోళన కలిగిస్తోంది. ఎస్.కోట పట్టణం మొదలుకుని బొడ్డవర వెళ్ళే వరకు రోడ్డు పొడవునా పెద్ద పెద్ద గోతులు దర్శనమిస్తున్నాయి. అంతే కాకుండా ఈ రోడ్డులో రాకపోకలు సాగిస్తున్న చిన్న, పెద్ద వాహనాలు సైతం నానా ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తోంది. ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఇక రాత్రివేళల్లో అయితే ఈ రోడ్డులో రాకపోకలు సాగించడంలో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఇటీవల కాలంలో గోతులు వద్ద పలు వాహనాలు ప్రమాదాలకు గురైనట్లు సమాచారం. గత కొంత కాలంగా ఈ రోడ్డు పొడవునా పెద్ద పెద్ద గోతులు దర్శనమిస్తున్నా, ఇటు ప్రజాప్రతినిధులు అటు సంబంధిత అధికారులు నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తున్నప్పటికీ రోడ్డు మరమ్మతులుపై దృష్టి సారించకపోవడం విశేషం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గోతులు మయంగా మారిన రోడ్డు మరమ్మతులకు తక్షణమే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# జయహో బీసీ మహాసభకు హాజరు కావాలి!



రామభద్రపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

మండలంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో బొబ్బిలి నియోజకవర్గంలో గల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులతో ఎమ్మెల్యే వెంకట శంబంగి చిన అప్పలనాయుడు శనివారం సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న జరిగే జయహో బిసి మహాసభకు నియోజకవర్గంలోని వైసిపి నాయకులు అందరూ తప్పనిసరిగా హాజరు అవ్వాలన్నారు. ఈ సభలో సిఎం జగన్ బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను, పథకాలను మరోసారి వివరిస్తారన్నారు.

# జయహో మహాసభలు అంటూ బీసీలు గర్జించాలి



సాలూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 7వ తేదీన జయహో బీసీ మహాసభ జరుగుతుందని, పంచాయతీ ప్రెసిడెంట్ నుంచి పార్లమెంటు మెంబర్ వరకు బీసీలందరూ ఈ మహాసభలో పాల్గొని గర్జించాలని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నధొర పిలుపునిచ్చారు. ఆయన వైకాపా శ్రేణులతో కలిసి జయహో బీసీ మహాభ గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ హయాంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గొప్పలు చెబుతూ వారి వెన్నుముక విరిచారని, ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి బీసీలకు వెన్నుదన్నుగా నిలిచి వారి హక్కులను కాపాడి మంత్రివర్గంలో 24 మందిని మంత్రులుగా చేశారని ఇంకా ఎన్నో పదవులు ఇచ్చారన్నారు. భారతేథంలో ఏ పార్టీ బీసీల హక్కులు గురించి మాట్లాడలేదని పార్లమెంటులో బీసీ హక్కులు బిఉల్లను ప్రవేశపెట్టిన ఒకే ఒక్కపార్టీ వైఎస్సార్‌పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, రాపాక మాధవరావు, పిరిడి రామకృష్ణ, రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోతలకు సిద్ధంగా ఉన్న వరి పంట



పాచిపెంట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

ఖరీఫ్ సీజన్‌లో వేసిన వరి పంటలు పంట పొలాల్లో కోతలకు సిద్దంగా ఉన్నాయి. మండలంలో వరి పంట సాగు వేల 2851 ఎకరాల్లో వివిధ గ్రామాల్లో వరి పంటను సాగు చేశారు. పంటలు కోతలు కోసేందుకు రైతాంగం సిద్దమవుతోంది. మండలంలో వరిపంటలు కర్రివలస అమ్మవలస, పాచిపెంట, కోటికి పెంట, పి.కోనవలస, పనుకువలస, కోష్టువలస పెద్ద చీపురువలస, చిన చీపురువలస, కందిరివలస, పాంచాలి తదితర గ్రామాల్లో వరి కోతలకు సిద్దమవుతున్నారు.

# ప్రతీ నెల 1వ తేదీన జీతాలు చెల్లించండి!




గరివిడి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనుంజయ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగ, పింఛనుదారులకు వేతనాలు, పింఛన్లు చెల్లించడంలో 1వతేదీ సంప్రదాయాన్ని తుంగలో తొక్కడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గరివిడి మండల కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఎపిటిఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చర్యల్ని గర్హించారు. జీతాలు, పింఛన్లు చెల్లింపులో తాత్సారం చేయడం విచారకరమన్నారు. భోదనేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయుల్ని తప్పించాలన్నారు. బదిలీల షెడ్యూల్‌ని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, పింఛన్‌దారుల బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల వెంకటరమణ, మంల ప్రధాన కార్యదర్శి ఎం.అచ్చెంనాయుడు, యుటిఎఫ్ ప్రతినిధులు గట్టు అప్పారావు, జి.వి. రమణ, ఏ.ఆనందరావు, ఎం.సురేష్, రవిశంకర్, పి.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహాసభను విజయవంతం చేయాలి



గుర్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

గుర్ల జయహో బీసీ మహాసభను మండలంలో ప్రజాప్రతినిధులు భారీ తరలి వచ్చి విజయవంతం చేయాలని మండల వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్య నారాయణరాజు (పులిరాజు) అన్నారు. ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7న విజయవాడలో జరిగే బీసీ బహిరంగ సభను పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారునాయుడు, వైస్ ఎంపిపి తిరుపతి, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, వరద ఈశ్వరరావు పాల్గొన్నారు.

# కొప్పలవెలమలు ఐక్యతే లక్ష్యం



బొబ్బిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

కొప్పలవెలమలు ఐఖ్యతే ఈ సమావేశ లక్ష్యమని రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు అన్నారు. ఆదివారం బొబ్బిలి జిల్లాస్థాయి కొప్పలవెలమ కార్తీక ఫిక్నిక్ స్థానిక రాణి తోటలో అద్యక్షుడు కర్రి సత్యానానరాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగివెంకట చినప్పల నాయడు, శంబంగి వేణుగోపాలనాయుడు, జిల్లా పరిషత్ వైస్ చర్మన్ బాపూరావు నాయుడు, తెంటులక్ష్మంనాయుడు, రెడ్డిపద్మావతి, శంబంగి సుగుణాకరరావు, వాసిరెడ్డి తాతాజి, ఎం.శ్రీహరి, గాదిశ్రీనివాసరావు,ఒలేటి తవిటినాయుడు, తదితర పెద్దలు పాల్గొన్నారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ మన కులం తల్లికులం రాష్ట్రంలో ఎక్కడకు వెళ్ళిన మన జాతికి విశేష గౌవరం ఇస్తారన్నారు. మనమంతా ఒక్కటైననాడు మన ఎదుగు దలను ఆపేవారుండరన్నారు. కార్యక్రమంలో జిల్లాలో వెలమ కులస్తులు విచ్చేసారు.

# అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావాలి



నెల్లిమర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త :

18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి వ్యక్తి ఓటరు గా నమోదు కావాలని నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. జరజాపుపేటలోని 5 పోలింగ్ బూత్‌ల పరిధికి సంబంధించి ఆది వారం ఆ గ్రామంలోని ప్రాదమిక పాఠశాలలో ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం వంటిదన్నారు. అర్హులందరూ ఓటర్లుగా చేరి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మునారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, కనకల హైమావతి, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు,టిడిపి నాయకుడు కాళ్ల రాజశేఖర్, బిఎల్‌ఓ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# జనసేన మండల కమిటీల అధ్యక్షులకు సత్కారం



గజపతినగరం, డిసెంబరు 4 ప్రభాతవార్త :

జనసేన పార్టీ మండల కమిటిల అధ్యక్షులను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. గజపతినగరం నియోజక వర్గానికి సంబంధించి గజపతినగరం మండల కమిటి అధ్యక్షుడుగా మునకాల జగన్నాధరావు,దత్తిరాజేరు మండల కమిటి అధ్యక్షుడుగా చప్పా అప్పారావు,గంట్యాడ మండల కమిటి అధ్యక్షుడు సారికి అప్పలరాజు నియమితులయ్యారు.ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా గజపతినగరంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ ముగ్గుర్ని పార్టీ జిల్లా నాయకుడు ఆదాడ మోహనరావు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ ముగ్గురు మాట్లాడుతూ తమ శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. మండల కమిటి అద్యక్షులుగా పదవులు ఇచ్చిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి దుర్గాప్రసాద్, బూర్లె రాము, పల్లి సత్యనారాయణ,సారికి మురళీ, ఎం.ఆదినారాయణ, పల్ల సాయికిరణ్, బోనం తిరుపతి, కె.భాస్కరరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 05 డిసెంబర్ 2022

# నడవలేం...! వాహనాలు నడపలేం...!!

- ట్రాఫిక్ నియంత్రణ అస్తవ్యస్తం
- పాదచారులు, వాహనచోదకుల అవస్థలు
- ఎస్పీ గారూ... మీరైనా పట్టించుకోండి



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

నగరంలోని ట్రాఫిక్ నియంత్రణ అస్తవ్యస్థంగా ఉంది. ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రధానంగా ఆర్టీసీ కాంప్లెక్స్, కోట జంక్షన్, గంట స్తంభం జంక్షన్, కన్యకాపరమేశ్వరి కోవెల, కంటోన్మెంట్ గణేష్‌కోవెల నుంచి రైల్వే అండర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలతో పాటు ఇటీవల కొత్తగా ప్రారంభమైన సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్, సిఎంఆర్ షాపింగ్‌మాల్ వద్ద విపరీతంగా ట్రాఫిక్ నిలిచిపోతోంది. వాహనచోదకులతో పాటు పాదచారులు కూడా నడవలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు రోడ్లకు ఇరువైపులా చిరువ్యాపారులు వ్యాపారాలు నిర్వహించడంతో రోడ్లు మరింత ఇరుకుగా తయారయ్యాయి. జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్పీ ఎం.దీపిక ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిసారించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వాహనచోదకులు, పాదచారులు వాపోతున్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో కూడా రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడంపై కదల్లేని పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అదే విధంగా ఎస్.బి.ఐ మెయిన్‌బ్రాంచి నుంచి కన్యకాపరమేశ్వరి కోవెలకు వెళ్ళే ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలు మరింత పట్టిపీడిస్తున్నాయి. ఇక్కడ రోడ్లపైనే పండ్ల వ్యాపారాలు నిర్వహించడంతో పాటు ఆటోలు, ఇతర వాహనాలు నిలిపివేయడంతో వాహనాల రాకపోకలకు కష్టంగా మారుతోంది. ఈ ప్రధానమైన రహదారుల్లో పార్కింగ్ స్థలాలు లేకపోవడం వల్ల వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేయాలో తెలియక రోడ్ల పక్కనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై కొద్ది రోజులు క్రితం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అటకెక్కాయి. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు, ఆర్.అండ్.బి అధికారులతో సమావేశం నిర్వహించిన అధికారులు ఆ తరువాత దీని గురించి పట్టించు కోవడం మానేశారు. సాయంత్రం సమయాల్లో గంటస్తంభం నుంచి పార్క్‌రోడ్డు, మూడు లాంతర్ల జంక్షన్, గురజాడ అప్పారావు లైబ్రరీ నుంచి సత్యలాడ్జి వరకు రోడ్లుకు ఇరువైపులా వాహనాలు నిలిపివేయడంతో పాటు వాహనాలు రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ నడిచి వెళ్ళలేని పరిస్థితి కూడా ఉంది. ఇప్పటికైనా ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


# టీడీపీ సంక్షేమ హాస్టల్ పోరుబాట



విజయనగరం (ప్రభాత వార్త) :

టీడీపీ 'సంక్షేమ హాస్టల్ పోరుబాట' కార్యక్రమంలో భాగంగా విజయనగరం టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాడుగుల భానుప్రకాష్, విజయనగరం నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మైలపల్లి వాసుదేవరావు ఆధ్వర్యంలో కాటవీధిలో గల ఎస్సీ హాస్టల్ సందర్శించారు. అక్కడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పక్కన ఉన్న బీసీ హాస్టల్ ఓల్డ్ బిల్డింగ్‌లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి చిప్పాడ స్వామి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.కె.ఎల్.రాజు, నియోజకవర్గ కమిటీ మెంబర్స్ వడ్డీ విజయ్‌కుమార్, కాళ్ల గౌరీ, కోండ్రు సాయి, జనా, రాజు, గోపి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చేసుకున్నవారికి చేసుకున్నంత..!



విజయనగరం (ప్రభాత వార్త) :

రాజులే పోయినా..
రాజ్యాలు కూలినా..
కాలాలు మారినా..
ఇది అశోక్ గజపతి రాజు పాట...!

అయినా మనిషి మారలేదు..
అతని కాంక్ష తీరలేదు..
ఇది సత్తిబాబు బాట..!

ఆ ఇద్దరూ చక్రం తిప్పిన యోధులే.. శాసించిన మహారధులే.. ఏకచక్రాధిపత్యం వెలగబెట్టిన దిగ్గజాలే.. కంటి చూపుతో రాజకీయాలు నెరపిన ఘనాపాటీలే..!

ఆ ఇద్దరిలో ప్రస్తుతం అశోక్ గజపతిరాజు మొన్నటి ఎన్నికల్లో పరాజయం తర్వాత ఇంటికే పరిమితం అయ్యారు. ప్రజల మధ్యకు ఎప్పుడోగాని రారు. పార్టీకి సంబంధించి ఎంతో ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నప్పుడు తప్ప ఆయన రోడ్లు ఎక్కే దాఖలాలు ఉండవు.. తప్పనిసరి పరిస్థితుల్లో పత్రికా సమావేశాలు.. ఇలాంటి సన్నివేశాలు ఆయన రాజకీయ జీవితం మొత్తం కనిపించినవే.. ఆయన క్యారెక్టర్లో గాని.. క్యాలండర్లో గాని పెద్ద మార్పు లేదు. జనంలో కూడా ఆయనపై ఆశలు ఉండవు. ఆయన మారతారని ఇప్పుడైతే ఎవ్వరూ అనుకోవడం లేదు.. ఆయన జనంలో కలుస్తారని.. పిలిస్తే పలుకుతారని.. అందుబాటులో ఉంటారని.. తమలో ఒకరిగా.. తమ మనిషిగా వ్యవహరిస్తారని.. ఇంకా మొహమాటం లేకుండా చెప్పాలంటే ఊరిని ఉద్ధరిస్తారని ఎవ్వరూ అనుకోవడం లేదు. ఒకరకంగా అశోక్‌పై ఆశలు వదులుకున్నట్టే..

ఒకవేళ... రేపు 2024 ఎన్నికల్లో అశోక్ గనక గెలిస్తే ప్రత్యర్థి బలహీనత.. పార్టీ బలం.. ఉపకారం లేకపోయినా అపకారం లేదని.. మొదటి నుంచి ఆయనకు గల భుజకీర్తి.. ఇవే కారణాలు అవుతాయి. ఇంకా ఎన్నికలకు మిగిలి ఉన్న వ్యవధిలో అశోక్ మారతారని అనుకున్నా అది అత్యాశే అవుతుంది.. అద్భుతమే జరగాలి..!

ఇప్పుడు హాట్ టాపిక్ బొత్స సత్యనారాయణ. చాలాసార్లు చెప్పుకున్నట్టు ఆయన ముందు నుంచి ప్రజల మనిషి... ఒకరకంగా చెప్పాలంటే విజయనగరం జిల్లాలో ప్రజల నుంచి పుట్టుకొచ్చిన ఏకైక నాయకుడు సత్తిబాబు.. ఆయన రాజకీయ జీవితం మొత్తం ప్రజల మధ్యనే సాగింది. మొన్న 2009 వరకు...! అటు తర్వాత ఆయన ప్రజలకు దూరం అవుతూ వచ్చారు. ఇప్పటికీ ప్రజల్లో ఆయనకు గల క్రేజ్‌లో ఎటువంటి మార్పు లేదు. ఆయన వివాదంలో ఇరుక్కున్నప్పుడు.. కర్ఫ్యూ విధించి ఇబ్బందులు పెట్టినప్పుడు.. తమకి అందుబాటులో ఉండకుండా ఎక్కువకాలం ఒకనాడు హైదరాబాద్‌లో.. ఇప్పుడు విజయవాడలో ఉంటున్నా.. అప్పుడప్పుడు విజయనగరంలో మెరిసి ఒకటి రెండు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి వెళ్ళిపోతున్నా.. సత్తిబాబు అంటే కొందరికి మనిషి.. ఇంకొందరికి ఎడతెగని అభిమానం.. మరి కొందరికి పిచ్చి అభిమానం.. చాలా మందికి ఆయన హీరో..! అయితే ఆ అభిమానానికి తగిన బదులు సత్తిబాబు నుంచి ఉండడం లేదనే అపప్రద పెరిగిపోయింది. దీనికి సత్తిబాబు ఎలా అయినా సమర్థించుకోనీ.. ఏం సమాధానం అయినా చెప్పుకోని ప్రజలకు ఆయనకు గ్యాప్ పెరిగిపోయిందన్నది వాస్తవం..!



విజయనగరం ఎప్పుడో చేజారింది.. ఆరుగురు తమ్ములు.. సతీమణి ఝాన్సీలక్ష్మి.. ఇంచుమించు సత్తిబాబుతో వర్తమానంలో సమానమైన ఆధిపత్యం కలిగిన చిన్నసీను ఉన్నా బొత్స కుటుంబానికి ఇప్పుడు విజయనగరంలో పెద్ద సీన్ లేదు. అంతా స్వామి మయం.. వెనక్కి చూసుకుని మురిసిపోవడమే గాని వెనక్కి తెచ్చుకునే సీన్ లేదు.. స్వయంకృతం..

ఢిల్లీకి రాజే అయినా అమ్మకు కొడుకే.. అన్న పెద్దల మాటకి నీళ్ళు వదిలి సొంత ఊరికే అతిథి అయిపోయిన పరిస్థితి.. ఇంట గెలవలేకపోయిన దుస్థితి..! మరో వంక సొంత నియోజకవర్గం చీపురుపల్లిలో కూడా గత వైభవంతో పోలిస్తే నీరసపడిన ప్రతిష్ట.. ఎమ్మెల్యేగా ఉంటూ.. మంత్రిగా వెలిగిపోతూ.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి కూడా అక్కడ గతంలో వలె సత్తిబాబు మహానాయకుడు.. తిరుగులేని రారాజు.. అన్న సీన్ అయితే ఇప్లే.. ఇదీ కోరి తెచ్చుకున్న పరిస్థితే..!


సరే.. రాసుకుంటూ పోతే ఇవన్నీ మహా గ్రంధాలే.. చెప్పుకున్నవి చాలు విషయం అర్థం అవ్వడానికి.. అవగతం చేసుకోడానికి..! ఇన్ని జరిగాక.. ఇంత చెప్పుకున్నాక వచ్చే ఎన్నికల్లో ఎవరి విజయావకాశాలు ఎలా ఉన్నాయి.. వారసుల భవితవ్యం ఎలా ఉండబోతుంది.. **ఈ అంశాలపై కథనాలు త్వరలో..!**

# గెలిచేమ్యాచ్‌లో రాహుల్ క్యాచ్‌మిస్!

## వికెట్ తేడాతో భారత్‌పై బంగ్లాదేశ్ గెలుపు




**ఢాకా:** భారత్ బంగ్లాదేశ్ జట్లమధ్య జరిగిన మొదటి వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించింది. నాలుగు ఓవర్లు ఉండగానే లక్ష్యం ఛేదించింది. ఆల్‌రౌండర్ మెహిదీ భారీ షాట్లతో బంగ్లాకు విజయం తెచ్చాడు. వాస్తవానికి భారత్ గెలిచే మ్యాచ్ అయినా కేవలం ఒకే ఒక్క క్యాచ్‌మిస్ మొత్తం మ్యాచ్‌నే మార్చేసింది. దీనితో బంగ్లాదేశ్ గెలుపు సులువయింది. 42.3 ఓవర్లలో కెఎల్‌రాహుల్ అద్భుతమైన క్యాచ్‌మిస్‌చేసాడు. అదే బంగ్లాదేశ్‌కు వరంగా మారింది. ఆచితూచి ఆడిన మెహిదీ విజయంచేజిక్కించుకున్నాడు. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. దీపక్‌చాహర్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మొదటి బంతికే నజ్ముల్ హుస్సేన్ డకౌట్ అయ్యాడు. రోహిత్ చేతికి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాటపట్టాడు. దీనితో బ్యాటింగ్‌లో రాణించకపోయినా టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసారు. క్రమంగా జోరుపెంచిన బంగ్లా బ్యాటర్లు దూకుడు చూపించారు. లిటన్‌దాస్ 41.పరుగులు 63 బంతుల్లో మూడుఫోర్లు ఒకసిక్స్‌సాధించి చెలరేగాడు. కానీ వాషింగ్టన్‌సుందర్ ఆతడిని లాక్‌చేసి పెవిలియన్‌కి పంపించాడు. తర్వాతనుంచి బంగ్లాదేశ్‌కు భారీ షాక్‌లు తగిలాయి. వరుసగా వికెట్లు కుప్పకూలాయి. షాబాజ్ అహ్మద్‌వేసిన 23వ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు బాదిన షకీబ్ అల్‌హసన్29 ఔట్ అయ్యాడు. 95 పరుగులవద్ద బంగ్లాదేశ్ నాలుగో వికెట్ కోల్పోయింది. తర్వాత స్వల్ప వ్యవధిలోనే బంగ్లాదేశ్ మరో రెండు వికెట్లు కోల్పోయింది. శార్దూల్‌ఠాకూర్‌వేసిన 34.5 ఓవర్‌కు వమ్మదుల్లా 14 వికెట్లముందు దొరికిపోగా సిరాజ్‌వేసిన 35.1 ఓవర్‌కు ముష్పికర్ రహీమ్ 18పరుగులవద్ద క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. సిరాజ్‌వేసిన 39.3 బంతికి హాసన్‌మహ్మద్ ఎల్బీగా వెనుదిరిగాడు. బంగ్లాదేశ్ తొమ్మిదో వికెట్ పడిపోయింది. 42.3 ఓవర్‌లో కెఎల్‌రాహుల్ అద్భుత క్యాచ్‌ను మిస్‌చేసాడు. మెహదీ భారీ షాట్‌కడితే అది చాలా హైట్‌కువెళ్లింది. ఆ బాల్‌ను రాహుల్‌మిస్‌చేసాడు. లేకపోతే మ్యాచ్‌లో భారత్ విజయం సాధించేది. ఇక నోబాల్స్‌కూడా బంగ్లా బ్యాటర్లకు వరంగా మారాయి. దీనితో తొలి వన్డేలో బంగ్లాదేశ్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. భారత్‌నిర్దేశించిన 187 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 46 ఓవర్లలో తొమ్మిది వికెట్లునష్టపోయి ఛేదించింది. భారత బౌలర్లలో మహ్మద్‌సిరాజ్ మూడు, కుల్‌దీప్‌సేన్‌రెండు వాషింగ్టన్‌సుందర్‌రెండు, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌చాహర్ తలోవికెట్‌తీసారు. మూడు వన్డేలసిరీస్‌లో ఇపుడు బంగ్లా 1:0 తేడాతో ఆధిక్యంలోకి వెళ్లింది. బుధవారం రెండో వన్డేజరుగుతుంది. గెలిచేమ్యాచ్ ఓటమి పాలడవంతో అభిమానులు రాహుల్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



# అద్భుతక్యాచ్‌తో అదరగొట్టిన కోహ్లీ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తోజరిగిన తొలి వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అద్భుతకాచ్‌పట్టాడు. 24వోవర్‌లో గాల్లోకి జంప్‌చేసి కళ్లుచెదిరే క్యాచ్ అందుకున్నాడు మన కోహ్లీ. ఆక్యాచ్‌కు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కోహ్లీపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. వాట్ఎ క్యాచ్‌కోహ్లీ అంటూ ప్రశంసిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌లోభాగంగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా పోరాటం చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 41.2 ఓవర్లలో 186 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ తరపున కెఎల్‌రాహుల్ 70 బంతుల్లో 73 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 27 పరుగులు కోహ్లీ 9 పరుగులతో నిరాశపరిచారు. శిఖర్‌ధావన్ ఏడుపరుగులేచేసాడు. బంగ్లాదేశ్ బౌలర్ షకీబుల్ ఎహసన్ ఐదు వికెట్లతో ఔరా అనిపించాడు. ఎబాదత్ నాలుగు వికెట్లు తీసి చెలరేగిపోయాడు. బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా తొలి బంతికే షాంటో వికెట్‌ను కోల్పోయింది.తర్వాత అన్ముహల్‌హక్‌ను 14వద్ద సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. లిట్టన్‌దాస్ 41పరుగులతోకాస్త ఊపుతెచ్చాడు. ఈటైమ్‌లోనే షకీబుల్ హసన్‌ను తన సూపర్‌క్యాచ్‌తో కోహ్లీ పెవిలియన్‌కు పంపించాడు. 24వ ఓవర్ వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌కువచ్చాడు. మూడోబంతిని షకీబుల్‌హసన్ ఎక్స్‌ట్రాకవర్‌సలోకి షాట్ ఆడాడు.గాల్లోకి లేచినబంతి కోహ్లీకి కొంచెం దూరంలోనే వెళ్లింది.ఆ బంతిని గాల్లోకి జంప్‌చేస్తూ కళ్లుచెదిరేక్యాచ్ అందుకున్నాడు. ఫలితంగా 29 పరుగులతో నిలకడగా ఆడుతున్న షకీబుల్ హసన్ పెవిలియన్‌బాటపట్టాడు. కోహ్లీక్యాచ్‌సోషల్‌మీడియా మొత్తం వైరల్ అయింది.



# బ్రెజిల్‌కు ఝలక్ ఇచ్చిన కామెరూన్

**లూసైల్(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్ గ్రూప్‌దశలోమరో సంచలనం ముగిసింది.ఐదుసార్లు ఛాంపియన్ బలమైన బ్రెజిల్‌కు కామెరూన్ షాకిచ్చింది. విన్సెంట్ అబూబార్ లేటు గోల్‌తో గ్రూప్‌జిలో జరిగిన మ్యాచ్‌లో కామెరూన్ 1:0తో బ్రెజిల్‌కు ఝలక్ ఇచ్చింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన బ్రెజిల్ ఈపాటికే నాకౌట్‌చేరింది. రిజర్వుబెంచ్ ఆటగాళ్లతో బరిలోకి దిగిన బ్రెజిల్ టీమ్ ఫస్టాఫ్‌లో పదేపదే దాడులుచేస్తూ అవకాశాలు సృష్టించుకున్నా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. సెకండాఫ్‌లోనూ అదే తీరు. దీంతో మ్యాచ్‌పేలవమైన గోల్‌లెస్‌డ్రాకు దారితీస్తుండగా స్టాపేజ్‌టీమ్‌లో సబ్‌స్టిట్యూట్ ఆటగాడు జిరోమ్ ఎన్‌గామ్ కొట్టిన క్రాస్‌ను అబూబాకర్ హెడర్‌తో గోల్‌లోకి పంపి కామెరూన్‌ను 1:0తో గెలిపించాడు. అయితే గోల్‌కొట్టినతర్వాత నిబంధనలకు విరుద్ధంగా అబూబాకర్ జెర్సీని తీసేసి సంబరాలుచేసుకోవడంతో రెఫరీ ఎల్లోకార్డుచూపించాడు. అంతకుముందే ఎల్లోకార్డుపొందడంతో ఆతడు రెడ్‌కార్డుగామైదానం వీడాడు. 2002 తర్వాత కామెరూన్‌కు ఇదే తొలివిజయం. బ్రెజిల్‌ను ఓడించిన తొలి ఆఫ్రికా జట్టుగా కామెరూన్ రికార్డుసాధించింది. మ్యాచ్‌లో ఓడినా మొత్తం ఆరుపాయింట్లతోగ్రూప్ విన్నర్‌గా నిలిచిన బ్రెజిల్ ప్రీక్వార్టర్స్‌లో దక్షిణకొరియాతో తలపడుతుంది. నాలుగపాయింట్లతోమూడోస్థానంలో నిలిచిన కామెరూన్ టోర్నమెంట్‌నుంచి వెనుదిరిగింది. స్విట్జర్లాండ్ మ్యాచ్‌లో కుడిచీలమండ గాయంతో జట్టుకు దూరం అయిన నెయ్‌మార్ కామెరూన్‌తోపోరుకుమైదానంలోకి వచ్చాడు. ఆమ్యాచ్‌కుముందు సహచరులు సాధనచేస్తుంటే బంతితో తానుకూడా ఆడాడు. జట్టు డగౌట్ వెనకాల స్టాండ్స్‌లోఓ కూర్చుని మ్యాచ్‌వీక్షించాడు. అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరిన దిగ్గజం పీలేకు మద్దతుగా బ్రెజిల్ అభిమానులు బ్యానర్లుప్రదర్శించారు.

# పీలే ఆరోగ్యంపై పుకార్లు ఉధృతం


## నేను బాగానే ఉన్నానన్న పీలే



**సావోపాలో:** బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం పీలే తన ఆరోగ్యంపై వస్తున్న వార్తలపై స్పష్టతనిచ్చాడు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని,పూర్తిస్థాయిలో కోలుకుంటున్నట్లు వెల్లడించాడు. 82 ఏళ్లపీలేకు గత ఏడాది క్యాన్సర్‌కారణంగాపెద్దపేగులో కణితిని తొలగించారు. అప్పటినుంచి చికిత్సకోసం తరచూ ఆసుపత్రికి వస్తున్నాడు. తాజాగా ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు సావోపాలో పట్టణంలోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆసుపత్రిలో చేర్చారు. పీలే పరిస్థితి విషమించిందని, కీమో థెరపీకి కూడా స్పందించడంలేదని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయన ఫాన్స్‌లో ఆందోలన పెరిగింది. తన ఆరోగ్యంపై వచ్చిన సమాచారం తప్పు లని ఇన్‌స్టా వేదికగా పీలే స్పందించాడు. తాను బాగానే ఉన్నట్లు వెల్లడించాడు. చికిత్స కొనసాగుతోందని, దేవుడిపై తనకు విశ్వాసంఉందని అభిమానుల ప్రేమ తనకు మరింతశక్తినిస్తోందని చెప్పాడు. పీలేకు గత ఏడాదే కేన్సర్ సంబంధిత శస్త్ర చికిత్సజరిగింది. తర్వాత ఆయన కోలుకున్నారు. ఇటీవల కేన్సర్ సంబంధిత సమస్యతోనే ఆసుపత్రిలోచేరారు. అప్పటినుంచి ఆసుపత్రిలో ఉన్న ఆయన ఆరోగ్యంపై రోజుకోరకంగా వార్తలువస్తున్నాయి.

# రొనాల్డో రికార్డు దాటేసిన లియోనల్ మెస్సీ

**దోహా:** ఖతార్‌లో జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ తొలిమ్యాచ్‌లోనే సౌదీ చేతిలో పరాజయం పొందిన అర్జంటీనా తర్వాత వేగం పుంజుకుంది. రౌండ్‌నంబర్ 16లో ఆస్ట్రేలియాతో పోరులో 2:1 తేడాతో సంచలన విజయం నమోదుచేసింది. తన వెయ్యో మ్యాచ్‌లో కళ్లుచెదిరే గోల్‌తో ఆకట్టుకున్న కెప్టెన్ లియోనల్ మెస్సీ ఫుట్‌బాల్ దిగ్గజం డిగోమారడోనా రికార్డు బద్దలుకొట్టాడు. ఈ ప్రపంచకప్ రౌండ్16 నాకౌట్‌దశలో చేసిన తొలిగోల్‌గా రికార్డుసృష్టించారు. ఈటోర్నీలో మెస్సీ ఇప్పటివరకూ మూడు గోల్స్ సాధించాడు. ఆతడి కెరీర్‌లో ఫిఫా ప్రపంచకప్‌లలో కొట్టిన మొత్తం గోల్స్ తొమ్మిదికి చేరింది. అర్జంటీనా తరపున అత్యధిక గోల్స్‌చేసిన ఆటగాల్లలో రెండోస్థానంలోకివెళ్లాడు. గతంలో డిగో మరడోనా ఈ స్థానంలో ఉండేవాడు. అర్జంటీనా తరపున ఫిఫా కప్‌లో అత్యధికగోల్స్‌చేసిన వారిలో గాబ్రియెల్ బటిసుట్టా పది గోల్స్‌తో తొలిస్థానంలో ఉన్నాడు. పోర్చుగల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో కంటే మెస్సీ మెరుగైన రికార్డుతో ఉన్నాడు. రొనాల్డో తన వెయ్యోఅంతర్జాతీయ మ్యాచ్‌ను 2020లో పూర్తిచేసాడు. ఈక్రమంలో ఆతడు 725 గోల్స్‌చేయగా మరో 216 గోల్స్‌చేసేందుకు



సహకరించాడు. ఇక మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌లో వెయ్యో మ్యాచ్‌ను తాజాగా ఆస్ట్రేలియాతో ఆడాడు. తన కెరీర్‌లో మొత్తం 789 గోల్స్‌చేయగా 348 గోల్స్‌కు సహకారం అందించాడు. రొనాల్డో ఖాతాలో 31 ట్రోఫీలు మెస్సీవద్ద 41 ఉన్నాయి. రికార్డులపరంగా మెస్సీ ఎంతో మెరుగ్గా ఉన్నట్లే లెక్క. తాజా గెలుపుతో క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్జంటీనా చేరి తన తదుపరిపోరులో నెదర్లాండ్స్‌తో ఆడుతుంది.

# చిన్న చిన్న తప్పుల వల్లే 'సిప్'లో రాబడులు వెనక్కి

**ముంబై, డిసెంబరు 4:** దీర్ఘకాలంలో సంపదను సృష్టించేందుకు క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ఒక సులభమైన మార్గం. క్రమశిక్షణతో పొదుపు చేస్తే, చిన్న మొత్తాలతోనే పెద్ద మొత్తంలో డబ్బు కూడబెట్టవచ్చు. అయితే కొంత మంది సిప్ ద్వారా పొదుపు చేయడం అయితే మొదలు పెడతారు గానీ, చిన్న చిన్న పొరపాట్ల వల్ల మంచి రాబడి సాధించడంలో విఫలం అవుతుం




టారు. కాబట్టి ఎలాంటి విషయాల్లో తప్పులు చేస్తుంటారు? వాటిని ఎలా నివారించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. పెట్టుబడుల్లో లక్ష్యం చాలా ముఖ్యమైన అంశం. ఎందుకోసం పెట్టుబడులు పెడుతున్నామో అవగాహన ఉంటే, అది సాధించేందుకు సరైన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. కానీ కొంత మంది నిజానికి దగ్గరగా లేని లక్ష్యాలను ఎంచుకుంటుంటారు. ఉదాహరణకు ఇప్పుడు మీ వయసు 30యేళ్లు. 50యేళ్ల వయసులో పదవీ విరమణ చేయాలి. ఇందుకోసం రూ.5 కోట్లు సంపద మీ లక్ష్యం అనుకుందాం. ఇది వాస్తవానికి దగ్గరగా ఉందా? లేదా? అనేది తెలుసుకోవాలి. ఇందుకోసం మీ ప్రస్తుత ఆదాయం, ప్రస్తుతం ఉన్న కుటుంబ బాధ్యతలు, నెలవారీ పొదుపు చేయగల మొత్తం తదితర అంశ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ మీరు నెలవారీగా రూ.50వేల వరకు సిప్ కోసం కేటాయించగలిగితే, ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఒకవేళ మీ ఆదాయం తక్కువగా ఉంటే మీరు నెలవారీ ఇంత మొత్తం పొదుపు కోసం కేటాయించలేకపోవచ్చు. భవిష్యత్తులో నిర్దిష్ట ఆర్థిక లక్ష్యాన్ని సాధించేందుకు సిప్ చేస్తాం. లక్ష్యాలన్నింటికీ ఒకే సమయం ఉండదు. విహారయాత్రలను తీసుకుంటే యేడాది లేదా రెండేళ్ల సమయం ఉండొచ్చు. ఐదేళ్ల తర్వాత ఇల్లు కొనాలనుకుంటే డౌన్‌పేమెంట్ కోసం పొదుపు చేస్తుండవచ్చు. లేదా పది నుంచి పదిహేనేళ్ల తర్వాత పిల్లల చదువు, వివాహం కోసం 30 యేళ్ల తర్వాత రిటైర్‌మెంట్ జీవితం కోసం ఇలా రకరాల లక్ష్యాల కోసం పొదుపు చేస్తుండవచ్చు. అన్నింటికీ ఒకటే పథకాన్ని ఎంచుకోవడంలో అర్థం లేదు. యేడాది సమయం ఉన్న విహార యాత్రల కోసం ఈక్విటీ స్కీమ్‌లో పొదుపు చేయడం, 15యేళ్ల లక్ష్యం కోసం షార్ట్ టర్మ్ ఫండ్లు ఎంచుకోవడం సరికాదు. మీ లక్ష్యానికి ఉన్న సమయాన్ని బట్టి నష్టభయాన్ని తగ్గించుకుని అధిక రాబడి పొందగలిగేలా సరైన పథకాలను ఎంచుకోవడం ముఖ్యం. సిప్ ప్రారంభించిం లేదు. మీకు వీలైనంత పెట్టుబడి పెట్టొచ్చు. అయితే మీరు ఎంచుకున్న సిప్ మొత్తానికి కట్టుబడి ఉండడం ముఖ్యం. ఇంటి ఖర్చులు, బీమా, రుణాలు ఇలా అనేక ఖర్చులు ఉంటాయి. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ వేసుకోవాలి. అప్పుడు మీరు ఎంత మొత్తం కేటాయించగలరో తెలుస్తుంది. దాని ప్రకారం ప్లాన్ చేసుకోవాలి. ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు దీర్ఘకాలంలో మంచి ఫలితాలను ఇస్తాయి. స్వల్ప కాలంలో అధిక ఒత్తిడికి గురవుతుంటాయి. మార్కెట్ల దిద్దుబాటు సమయంలో సిప్‌ను రద్దు చేయడం వల్ల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి మార్కెట్లు హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు ఓపిగ్గా ఉండాలే తప్ప సిప్‌ను రద్దు చేయడం సరికాదు. మార్కెట్‌దిగువలో ఉన్నప్పుడు పొదుపు చేస్తే అధిక యూనిట్స్ సమకూర్చుకోవచ్చు.

# ఉద్యోగుల నియామకానికి అమెజాన్ సిద్ధం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ప్రపంచంలోనే అతి పెద్ద ఇ-కామర్స్ కంపెనీ అయిన అమెజాన్ దాదాపు 10వేల మందిని తొలగించనున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. తాజాగా ఇప్పుడు కొత్తగా ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని చూస్తుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. అమెజాన్ తన క్లౌడ్ యూనిట్‌కోసం కొత్త ఉద్యోగులను నియమించుకోవాలని భావిస్తోంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ విభాగంలో మరింత మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు అమెజాన్ వెబ్ సర్వీసెస్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మాట్ కార్మాన్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో రిక్రూట్‌మెంట్ జరిగినప్పటికీ, వచ్చే యేడాది మరిన్ని రిక్రూట్‌మెంట్లు జరుగుతాయని కూడా తెలిపింది. ఖర్చులను తగ్గించుకునేందుకు అమెజాన్ ఉద్యోగుల తొలగింపులను చేపట్టింది. అయితే దాని కోసం రిక్రూట్‌మెంట్‌ను పూర్తిగా ఆపేది లేదని తెలిపింది. కంపెనీ క్లౌడ్ యూనిట్ అత్యంత లాభదాయకంగా ఉంటుందని చెబుతున్నారు. గార్మాన్ కూడా వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. కాబట్టి ఈ విభాగంలో పెట్టుబడులను పెంచుతూనే ఉంటామని అమెజాన్ తెలిపింది. కాబట్టి ఇతర రంగాల్లో తొలగింపులు జరుగుతున్నపటికీ, వెబ్ సేవల్లో నియామకాలు కొనసాగుతున్నాయని పేర్కొంది. అమెజాన్ క్లౌడ్ యూనిట్ మూడోత్రైమాసికంలో మొత్తం 20.5 బిలియన్ డాలర్ల విక్రయాలను నమోదు చేసింది. అయితే ఈ రంగంలో వృద్ధి మందగించిందని కంపెనీ పేర్కొంది. వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన ఒక సంస్థ ఇప్పుడు నియామకం చేస్తున్నట్లు చెప్పినప్పుడు కొంత సౌకర్యాన్ని అందించవచ్చు.




# వాణిజ్యం

## కెరీర్ బ్రేక్ ఉన్నవారికి మ్యారికో రెండో ఛాన్స్..

**ముంబై, డిసెంబర్ 4:** దేశంలోని ప్రఖ్యాత ఎఫ్ఎంసిజి కంపెనీ మ్యారికో మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. ఉద్యోగాలను పోగొట్టుకున్న, వృత్తిపరమైన విరామం తీసుకున్న నిపుణులకు రెండవ అవకాశం ఇస్తూ తమ సంస్థలోకి స్వాగతం పలుకుతోంది మ్యారికో లిమిటెడ్ సంస్థ. ఇందుకోసం రెండవ కెరీర్ ప్రోగ్రామ్ ఫీనిక్స్‌ను ప్రారంభించింది. ఫీనిక్స్ అనేది కెరీర్ ట్రాన్సిషర్ ప్రోగ్రామ్. ఇది కనీసం యేడాది కెరీర్ విరామం తీసుకుని కార్పొరేట్ ప్రపంచానికి తిరిగి రావడానికి ఆసక్తి చూపుతున్న నిపుణులకు అవకాశాలను అందిస్తున్నట్లు మ్యారికో వెల్లడించింది. సదరు నిపుణులు ఆరోగ్య కారణాలు, ఆకాంక్షలు లేదా వ్యక్తిత్వ ప్రాధాన్యతలను నెరవేర్చుకునేందుకు విరామం తీసుకున్న నిపుణులకు కంపెనీ ఈ అవకాశాన్ని కల్పిస్తోంది. మ్యారికో ప్రవేశ పెట్టిన ఈ ప్రోగ్రామ్‌కు అర్హత సాధించేందుకు సదరు అభ్యర్థులు గతంలో కనీసం రెండేళ్ల పాటు ఉద్యోగం చేసిన అనుభవం కలిగి ఉండాలని వెల్లడించింది. ఈ కార్యక్రమం కింద కంపెనీ తన ప్రాజెక్టుల్లోని అవసరాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయని కంపెనీ వెల్లడించింది. ఎంపిక చేయబడే అభ్యర్థులు కంపెనీకి 6,9 లేదా 12 నెలల పాటు కన్సల్టెంట్‌లుగా పనిచేయాల్సి ఉంటుంది. అయితే వారిని పర్మనెంట్ ఉద్యోగిగా కంపెనీలో తీసుకోవడానికి అప్పటి వరకు వారి పనితీరు, కంపెనీలో ఉద్యోగాల లభ్యతపై ఆధారపడి ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. మారుతున్న ఆధునిక యుగంలో ఉద్యోగులు తమ కెరీర్‌ను చాలా భిన్నంగా ఉండాలని కోరుకోవడాన్ని కంపెనీ గుర్తించిందని మారికో లిమిటెడ్ సిహెచ్‌ఆర్ఓ అమిత్ ప్రకాష్ తెలిపారు. కొంత మందికి తమ జీవితంలోని వివిధ దశల్లో అవసరాల కారణంగా కెరీర్




# యువత వలసలు దేశానికి చేటు

## జెరోధా కో ఓనర్ నితిన్ కామత్


**ముంబై, డిసెంబరు 4:** భారతీయ యువత దేశంలో ఉండాలని జెరోధా సహా వ్యవస్థాపకుడు నితిన్ కామత్ సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థుల వలసలు దేశానికి పెద్ద సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రెయిన్ డ్రెయిన్ నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభావంతులైన భారతీయ యువతకు భవిష్యత్తులో అత్యుత్తమ అవకాశాలు లభించే అవకాశం ఉందని నితిన్ కామత్ తెలిపారు. 25యేళ్ల లోపు ప్రతి ఐదుగురిలో ఒకరు భారతదేశానికి చెందినవారన్నారు. భారతీయ యువతకు ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని అన్నారు. మెరుగైన అవకాశాల కోసం యువత అభివృద్ధి చెందిన నగరాలకు, దేశాలకు వలస వెళ్లాలని కాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత యువతకు రానున్న కాలం స్వర్ణయుగమని, అత్యుత్తమ అవకాశాలు లభిస్తాయని ఒక ఛార్ట్‌ను పొందుపరిచారు. తనను విద్యార్థులు సలహా అడిగితే వారిని దేశంలోనే ఉండమని చెబుతానని, మేధావుల వలసను మనం నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిని దేశం పట్ల బాధ్యతగా భావించాలని కామత్ అభిప్రాయపడ్డారు. మెర్సిడెస్ బెంజ్ ప్రతినిధి



భారతీయుల పొదుపు సూత్రాలపై కామెంట్ చేయటాన్ని తప్పుబట్టారు. భారతీయుల పొదుపుతత్వం ప్రతికూల పరిస్థితుల్లో దేశానికి అండగా నిలుస్తుందని కామత్ అన్నారు. సిప్ పెట్టుబడులపై లగ్జరీ కార్ల తయారీదారు చేసిన కామెంట్ల కథనానికి సంబంధించిన పోస్టర్‌పై కామత్ కామెంట్ చేశారు. భారీగా అప్పుల ఊబిలో చాలా దేశాలు కూరుకుపోతున్న తరుణంలో భారతీయుల పొదుపుతత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వడ్డీరేట్లు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇది చాలా కీలకమన్నారు. నెమ్మదిగా, స్థిరంగా వృద్ధి చెందడం ఆర్థికానికి మంచిదని కామత్ అభిప్రాయపడ్డారు. విలువ క్షీణిస్తున్న ఆస్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలు అప్పులు చేయడం, ఇలా అప్పులతో ఆర్థికాన్ని వృద్ధి చేసేందుకు ఊతంగా వినియోగించడం పెద్ద పేలుడుకు దారితీస్తుందన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కోసం 'కెనరా జీవంధర్'!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ఖాతాదారులను ఆకర్షించే క్రమంలో బ్యాంకులు పలు రకల ఆఫర్లను ప్రకటిస్తుంటాయి. అయితే కేవలం ప్రైవేటు రంగ బ్యాంకులే ఎక్కువగా ఇలాంటి ఆఫర్లు ప్రకటిస్తుంటాయని తెలిసిందే. అయితే తాజాగా ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా కస్టమర్లకు పలు ప్రత్యేక వెసులు బాటును కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్రముఖ ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తోంది. అయితే ఇది కేవలం సీనియర్ సిటిజన్స్‌కు మాత్రమే. 'జీవంధర్' పేరుతో ఈ బ్యాంకు సేవింగ్స్ ఖాతాను అందిస్తోంది. జీరో బ్యాలెన్స్‌తో ఈ ఖాతాను తెరుచుకోవచ్చు. భారతదేశంలో నివసిస్తున్న సీనియర్ సిటిజన్లు మాత్రమే ఈ ఖాతా తెరవడానికి అర్హులు. ఖాతా తెరిచే వ్యక్తి వయసు 60లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. ఈ బ్యాంకు అకౌంట్‌లో వార్షికంగా సగటున రూ.1700 బ్యాలెన్స్‌ను మెయింటెన్ చేయాల్సి ఉంటుంది. ఖాతాలో ఉన్న మొత్తం సొమ్ముకు ప్రతీ యేడాది 2.9 శాతం వడ్డీ లభిస్తుంది. ఖాతాదారుడికి ఉచితంగా డెబిట్ కార్డును అందిస్తారు. ఈ ఖాతా ఉన్న వారికి కెనరా పెన్షన్ ప్రోడక్ట్ కింద నెలవారీ పెన్షన్‌కు 10 రెట్లు వరకు లేదా గరిష్టంగా రూ.2 లక్షల రుణం తీసుకోవచ్చు. ఇక పెన్షన్ ఖాతా కిందికి ఉపయోగిస్తే రూ.2 లక్షల ప్రమాదబీమా లభిస్తుంది. చెక్‌బుక్‌తో పాటు, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలను ఉచితంగా పొందవచ్చు. లాకర్ రెంటల్స్‌పై 25శాతం డిస్కౌంట్లను అందిస్తారు. ఈ ఖాతాను ఓపెన్ చేయడానికి పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు గుర్తింపు కోసం ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఉండాలి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.